
తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం








శుక్రవారం నవంబర్ 14 2025 | సంపుటి :03 | సంచిక :134 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,


# పరారీలో కశ్మీర్ వైద్యుడు..

## ఇంటర్‌పోల్‌ను ఆశ్రయించిన పోలీసులు

**దిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుడు ఘటనతో ముడిపడి ఉన్న ఫరీదాబాద్ ఉగ్ర నెట్‌వర్క్ కేసులో పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు.**




- ఈ టెర్రర్ మాడ్యూల్‌తో సంబంధం ఉన్న జమ్మూకశ్మీర్‌లోని కాజీగుండ్‌కు చెందిన డా. ముజఫ్ఫర్‌పై రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేయాలని ఇంటర్‌పోల్ ను ఆశ్రయించారు.
- ఈ కేసులో ఇప్పటికే ముగ్గురు వైద్యులు సహా ఎనిమిది మందిని అరెస్టు చేశారు.
- రెడ్ కార్నర్ నోటీసులకు కోరిన డా. ముజఫ్ఫర్, అరెస్టయిన డా. ఆదిల్ సోదరుడు.
- 2021లో డా. ముజమ్మిల్, డా. ఉమర్ నబీ తదితరులతో కూడిన వైద్యుల బృందంలో ముజఫ్ఫర్ కూడా ఉన్నాడు. వీరు తుర్కియేలో 21 రోజులు ఉన్నారు.



2లో

# దిల్లీ పేలుడు..

## కారులో లభించిన డీఎన్ఏ డాక్టర్ ఉమర్ నబీదే..!



దిల్లీ ఎర్రకోట వద్ద పేలుడు కు సంబంధించి మరో కీలక విషయం బయటపడింది. ఈ పేలుడుకు కారణమైన కారులో లభించిన నమూనాలతో డాక్టర్ ఉమర్ నబీ డీఎన్ఏ మ్యాచ్ అయినట్లు తెలుస్తోంది. ఫోరెన్సిక్ ల్యాబ్ ఈ విషయాన్ని ధ్రువీకరించినట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఎర్రకోట వద్ద పేలుడుకు ముందు ఉమర్ కారు నడుపుతున్న సీసీటీవీ దృశ్యాలను అధికారులు గుర్తించిన సంగతి తెలిసిందే. దీంతో ఘటన సమయంలో కారులో ఉన్న ఉమర్ కూడా ప్రాణాలు కోల్పోయి ఉంటాడని అధికారులు అనుమానించారు. ఈ క్రమంలోనే పుల్వామాలోని అతడి కుటుంబసభ్యుల నుంచి డీఎన్ఏ నమూనాలు తీసుకొని పరీక్షించారు. పేజి 2లో

# స్త్రీ శక్తి పథకానికి నిధులు మంజూరు చేసిన ఏపీ ప్రభుత్వం




విజయవాడ: ఏపీ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన స్త్రీ శక్తి పథకానికి నిధులు మంజూరయ్యాయి. రూ.400 కోట్ల అదనపు నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించేలా ఏపీ ప్రభుత్వం స్త్రీ శక్తి పథకాన్ని తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఆగస్టు 15 నుంచి ఈ పథకం అందుబాటులోకి వచ్చింది. అప్పటి నుంచి అక్టోబర్ వరకు పథకానికి అయ్యే ఖర్చును ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించింది. ఈ మేరకు రవాణాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేశారు. నిధుల విడుదలపై ఆర్టీసీ ఉద్యోగ సంఘాలు, కార్మిక పరిషత్ నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఆర్టీసీ ఎన్ఎంయూ నేతలు సీఎంకు ధన్యవాదాలు తెలిపారు.

# విజయవాడలో నడి రోడ్డుపై మహిళ దారుణ హత్య



2లో



# పెట్టుబడులకు గమ్యస్థానంగా హైదరాబాద్




## ఇక్కడ పెట్టుబడులకు భద్రతకు ప్రభుత్వం హామీ




హైదరాబాద్ ప్రపంచవ్యాప్త పెట్టుబడిదారులకు ఉత్తమ గమ్యస్థానమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులు, పరిశ్రమలకు అనువైన వాతావరణం, భద్రతకు ఎటువంటి ఢోకా లేకుండా భౌగోళికంగా కేంద్ర స్థానంలో హైదరాబాద్ ఉందన్నారు. భారతదేశంలో పెట్టుబడులకు హైదరాబాద్ ముఖ ద్వారమని సీఎం తెలిపారు. జీసీసీలకు గ్యమస్థానంగా ఉన్న హైదరాబాద్‌లో పెట్టుబడులకు ముందుకు రావాలని సీఎం పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. దేశంలోనే పెద్ద సంఖ్యలో యువత, వేగవంతమైన వృద్ధి రేటుతో ఉన్న రాష్ట్రం తెలంగాణ అని ముఖ్యమంత్రి అన్నారు. ఢిల్లిలో గురువారం జరిగిన అమెరికా సంయుక్త రాష్ట్రాలు-భారతదేశం వ్యూహాత్మక భాగస్వామ్య సదస్సులో ముఖ్యమంత్రి ప్రసంగించారు. పేజి 2లో

- వేగవంతమైన వృద్ధి రేటుతో ఉన్న రాష్ట్రం తెలంగాణ
- అధికారంలో ఎవరున్నా వన్నె తగ్గని హైదరాబాద్ బ్రాండ్
- అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీ నిర్మాణం
- ఆఫ్‌షోర్ క్యాంపస్‌లు ఏర్పాటుకు హైదరాబాద్ అనుకూలం
- హైదరాబాద్‌లో రోడ్లకు ప్రముఖ కంపెనీల పేర్లు
- ఢిల్లీ అమెరికన్- ఇండియా సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి

# జూబ్లీహిల్స్ ఓట్ల లెక్కింపు..

## 10 రౌండ్లలో కౌంటింగ్: ఆర్వీ కర్ణన్

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని ఆర్వో కర్ణన్ తెలిపారు.



2లో

# మంత్రి కొండా సురేఖపై కేసు ఉపసంహరించుకున్న నాగార్జున

- మంత్రి కొండా సురేఖ పై వేసిన క్రిమినల్ దావాను ప్రముఖ నటుడు నాగార్జున ఉపసంహరించుకున్నారు.



2లో

# ఆర్టీసీ రెవెన్యూ పెంచేందుకు మార్గాలు అన్వేషించాలి:



హైదరాబాద్: ఆర్టీసీ రెవెన్యూ పెంచేందుకు మార్గాలు అన్వేషించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. ఆర్టీసీ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.

2లో

# వైకాపా నేత పెద్దిరెడ్డి అటవీ భూముల ఆక్రమణ..

## వీడియో విడుదల చేసిన పవన్





అమరావతి: చిత్తూరు జిల్లాలో వైకాపా ఎమ్మెల్యే, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి , కుటుంబసభ్యుల అటవీ భూముల ఆక్రమణలపై డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ వీడియో విడుదల చేశారు. ఇటీవల చిత్తూరు జిల్లాలో ఏరియల్ సర్వే నిర్వహించిన సమయంలో పవన్ వీడియోలు తీశారు. మంగళంపేట అటవీ భూముల్లో 76.74 ఎకరాలు ఆక్రమణకు గురైనట్లు ఆయన పేర్కొన్నారు. రెవెన్యూ రికార్డులను కూడా తారుమారు చేశారన్నారు. విజిలెన్స్ నివేదిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను పవన్ ఆదేశించారు.

# విశాఖలో ఐటీ సహా పలు కంపెనీలకు మంత్రి లోకేశ్ భూమి పూజ



విశాఖపట్నం: విశాఖ ఐటీ హిల్స్‌లో ఐటీ సహా పలు కంపెనీలకు మంత్రి లోకేశ్ భూమి పూజ చేశారు. సెయిల్స్ సాఫ్ట్‌వేర్, ఐస్పేస్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, టెక్ తమ్మిన సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, ఫినోమ్ పీపుల్స్ లిమిటెడ్, రహేజా ఐటీ స్పేస్, రెసిడెన్షియల్ ప్రాజెక్ట్, వరల్డ్ ట్రేడ్ సెంటర్‌కు శంకుస్థాపన చేశారు. పేజి 2లో

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శుక్రవారం నవంబర్ 14 2025

# సంపాదకీయం

## విస్తృత సమ్మిళిత కులగణన ఎలా

కుల గణనను నిర్వహించాలని నిర్ణయించినట్టు గత ఏప్రిల్ 30న మోదీ ప్రభుత్వం ప్రకటించినప్పుడు ప్రతి ఒక్కరూ ఆశ్చర్యపోయారు. సామాజిక న్యాయసాధనకు పోరాడుతున్నవారు తమకొక విజయం లభించినట్టు ఆనందభరితులు అయ్యారు. ఆ నిర్ణయం తీసుకోవడంలో మోదీ సర్కార్ రాజకీయ అంచనాలు ఏమైనప్పటికీ అసంఖ్యాకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న, అయితే చాలా కాలంగా వాయిదా పడుతూ వస్తోన్న కులగణన ఎట్టకేలకు సంభవించనున్నది. కుల అసమానతలను రూపుమాపడంలో స్వతంత్ర భారతదేశం తడబడుతూ వ్యవహరిస్తోంది. ఇప్పుడు ఆ అస్థిర పురోగతికి స్వస్తి చెప్పేందుకు దోహదం చేసే ఒక బృహత్తర ముందడుగును కులగణనతో వేయనున్నామనడం సత్య దూరం కాదు.ప్రతిపాదిత కుల గణన విషయంలో జాగ్రత్తగా ఉండవల్సిన అవసరాన్ని రెండు కొత్త పుస్తకాలు మనకు నొక్కి చెప్పుతున్నాయి. వాటిలో ఒకటి సామాజిక శాస్త్రవేత్త త్రిన విథయథిల్ పరిశోధనా గ్రంథం ‘%జశీబత్‌అఅస్త్ర ఝుర్వ%’ కాగా మరొకటి ప్రముఖ ప్రజా మేధావి ఆనంద్ తెల్తుంబ్డే రాసిన ‘%ఉష్ట్రవ ఝుర్వ జశీఅ జవఅంబం%’. విథయథిల్, తెల్తుంబ్డే ఇరువురూ సామాజిక న్యాయసాధనకు, కుల నిర్మూలన లక్ష్యాలకు నిబద్ధమైనవారు. కుల గణనపై ఇరువురివీ పూర్తిగా భిన్నమైన దృక్కోణాలు. అయితే విశేషంగా ఆకట్టుకునేవి, లోతుగా ఆలోచింపచేసేవి. ప్రతిపాదిత కుల గణనపై ప్రయోజనకరమైన చర్చను పురిగొల్పే గ్రంథాలవి. సామాజిక న్యాయ సంబంధిత అంశాలపై సంభాషణలను మరింత ప్రగాఢం చేసేవి కూడా అనడంలో సందేహం లేదు.ఆనంద్ తెల్తుంబ్డే దేశవ్యాప్తంగా ప్రఖ్యాతుడు అయిన ప్రజా మేధావి. అంబేడ్కర్ వాది. కుల నిర్మూలనపై అంబేడ్కర్ దృక్పథాన్ని ఎటువంటి మినహాయింపులేకుండా ఆమోదించేవారి అభిప్రాయాలతో విభేదించేందుకు, వారి ఆలోచనలకు విరుద్ధంగా ఉన్న తన ఆలోచనలను వ్యక్తం చేసేందుకు భయపడని నవ భావ సాహసి. చారిత్రకంగా వివక్షకు గురవుతోన్న అణగారిన వర్గాల అభ్యున్నతికి ఉద్దేశించిన సానుకూల చర్య (%ూటటఅతీఎఞఅజవ ఖ౧ఱశీఅ%) విధానాన్ని ఆయన పూర్తిగా సమర్థిస్తారు. అయితే రిజర్వేషన్లు అనే సానుకూల చర్యను పటిష్ఠం చేసేందుకు సార్వత్రిక విద్య, ఆరోగ్య భద్రతా విధానాలను కూడా సంపూర్ణంగా అమలుపరచాలని ఆయన నొక్కి చెప్పారు. సానుకూల చర్యను మౌలిక సమానత్వాన్ని లక్ష్యిస్తున్న పరివర్తన సాధక విధానాలు, కార్యక్రమాలకు సంధానం చేయాలని ఆయన వాదించారు.

కుల గణనపై చర్చ సాధారణంగా ముందే చెప్పదగిన లేదా సూచించదగిన విధంగా సాగడం కద్దు. సామాజిక న్యాయాన్ని డిమాండ్ చేసేవారు కుల గణనను ఆమోదిస్తారు. కులగణన వ్యతిరేకులు కులవ్యవస్థ సమకూరుస్తున్న ప్రత్యేక హక్కులు, సదుపాయాలను బహిరంగంగా లేదా రహస్యంగా సమర్థించేవారై ఉంటారు. ఆనంద్ తెల్తుంబ్డే ఈ కోవకు చెందిన ఆలోచనాపరుడు కాదు. ఆ ఆలోచనారీతులకు భిన్నంగా వివేచించే విలక్షణ మేధావి. వచ్చే ఏడాది నుంచి నిర్వహించనున్న జనాభా గణనలో భాగంగా కుల గణన కూడా జరపాలని మోదీ ప్రభుత్వం నిర్ణయించడం తమ రాజకీయ ప్రయోజనాలు సాధించుకునేందుకు ఉద్దేశించిన ఒక వ్యూహాత్మక నిర్ణయం మాత్రమేనని ఆయన నిష్కర్షగా చెప్పారు. కుల గణన ఒక వంచన మాత్రమే అన్న ఏకాభిప్రాయం ఉదారవాదుల్లో వ్యక్తమవుతోంది. కుల గణన కులపరమైన గుర్తింపులను మరింతగా బలపరుస్తుందనేది ఆ ఉదారవాదుల ఆక్షేపణ. రిజర్వేషన్ల కోటాలో ఉప కోటాలకు డిమాండ్లు పెరుగుతాయని, ఫలితంగా అసమాన సామాజిక వ్యవస్థకు బాధితులుగా ఉన్న అట్టడుగు కులాలవారు సంఘటితం కావడాన్ని నిరోధిస్తుంది. కుల నిర్మూలన స్పృహతో కూడిన సానుకూల చర్యను బలహీనపరుస్తుంది.

కుల గణన సామాజిక న్యాయానికి దోహదం చేసేదికాదని, కుల వ్యవస్థను శాశ్వతం చేయడానికి మాత్రమే అధి సాధనమవుతుందని తెల్తుంబ్డే సైతం తన పుస్తకంలో గట్టిగా వాదించారు. ఆయన కొత్త ఆలోచనలను ప్రేరేపించారు గాని వాటి సహేతుకత గురించి నచ్చచెప్పలేకపోయారు. కేవలం ఏ కులంలో ఎంతమంది ఉన్నారని లెక్కించడం సామాజిక అసమానతలకు పరిష్కారం కాదు, కాబోదని స్పష్టం చేసిన తెల్తుంబ్డే, సంఖ్యా గణన నుంచి సామాజిక అసమానతల సంక్లిష్ట స్వభావంపై లోతైన అవగాహనకు దోహదం చేసే మరింత సూక్ష్మమైన కుల గణన విధానాన్ని ఆయన పరిగణనలోకి తీసుకోలేదు.

కుల గణన అనేది అణగారిన కులాల జనాభా లెక్కింపు మాత్రమే కాదని, అగ్రకులాల వారికి కుల వ్యవస్థ సమకూరుస్తున్న ప్రత్యేక హక్కులు, సదుపాయాలను బహిర్గతం చేస్తుందని సామాజిక శాస్త్రవేత్త సతీశ్ దేశ్ పాండే అభిప్రాయపడ్డారు. ప్రతి కుల సమూహ సభ్యుల విద్యార్హతలు, వృత్తిగత ఆచరణలు, ఆర్థిక హోదా మొదలైన వివరాలను కూడా వెల్లడిస్తుందని ఆయన అన్నారు. కుల గణన దానికదే సామాజిక న్యాయసాధనకు దోహదం చేయదు. అయితే అసమానతలను నిర్మూలించేందుకు అవసరమైన విధానాల రూపకల్పనకు, ఆ అమానుష వ్యవస్థను కూల్చివేసే రాజకీయాల ఆవిర్భావానికి అదొక తప్పనిసరి ముందడుగు అవుతుంది.

కల గణన ఎలా నిర్వహించాలన్నదే అసలు ప్రశ్న. అది ఒక ప్రతీకాత్మక చర్యగా ఉండకూడదు. కులం కల్పించే ప్రత్యేక హక్కులను శాశ్వతం చేసేందుకు అది ఏ విధంగాను ఒక సాధనం కాకూడదు. కులగణనతో అందుబాటులోకి వచ్చే సమాచార స్వభావాన్ని, దాన్ని విశ్లేషించే పద్ధతులు విధానపరమైన నిర్ణయాలను అమలుపరిచే వ్యవస్థలు, మరీ ముఖ్యంగా కుల గణనకు పాలకులను పురిగొల్పిన రాజకీయ అజెండాకు సంబంధించిన పలు ప్రశ్నల వియంలో తెల్తుంబ్డే పుస్తకం మనలను జాగరూకులను చేస్తుంది.

ఇప్పుడు యువ పరిశోధకురాలు త్రిన విథయథిల్ తన ప్రథమ పుస్తకం ‘%జశీబత్‌అఅస్త్ర ఝుర్వ%’లో వ్యక్తం చేసిన అభిప్రాయాలు ఏమిటో చూద్దాం. జనాభా గణనలో కులగణనపై ఆమె పుస్తకమొక సాధికార పరిశోధన. 1871లో బ్రిటిష్ వలస పాలకులు జనాభా గణనను ప్రారంభించిన నాటి నుంచీ స్వతంత్ర భారతదేశంలో కుల గణన నిర్వహించేందుకు జరిగిన విఫల ప్రయత్నాల దాకా ఆమె కుల గణన చరిత్రను విపులంగా వివరించారు. ఆమె తన పరిశోధనకు 2011 జనాభా లెక్కలను ఉపయోగించుకున్నారు. ఆ జనాభా గణన ఆధారంగా కుల నిర్దిష్ట సమాచారాన్ని సేకరించే ప్రయత్నాలను పాలకులు ఎలా అడ్డుకున్నారో ఆమె ప్రతిభావంతంగా విశ్లేషించారు. కుల గణనకు అనుకూలంగా పార్లమెంటులోని అన్ని పార్టీల మధ్య ఏకాభిప్రాయం కుదిరింది. అయితే దానిని సామాజిక, ఆర్థిక, కులగణన (ఎస్ఈసీసీ)గా పక్కదోవ పట్టించారు. అధికారులు ఉద్దేశపూర్వకంగా నమ్మదగని డేటా సృష్టించారని ఆమె విమర్శించారు. కుల గణన విషయంలో ఎన్డీఏ ప్రభుత్వం సైతం యూపీఏ ప్రభుత్వం కంటే మెరుగ్గా వ్యవహరించలేదని ఆమె నిగ్గు తేల్చారు. అప్రధానంగా కన్పిస్తున్న విషయాల ఆధారంతో కఠోరమైన వాస్తవాలను వెల్లడించడం విథయథిల్ పరిశోధనా ప్రతిభకు తార్కాణం. ఈ దృష్ట్యా మనం మోదీ సర్కార్ ప్రతిపాదిత కుల గణన విషయంలో అప్రమత్తంగా ఉండితీరాలి. రెండు దశలుగా జరిగే 2027 జనాభా గణనలో కేవలం ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల వివరాలే కాకుండా ‘జనరల్’ కేటగిరీలోని కులాల లెక్కలు కూడా సేకరించాలి. కేవలం హిందువుల విషయంలోనే కాకుండా అన్ని మతాలవారికీ కుల గణనను వర్తింపచేయాలి. ఈ విషయమై 2011 నాటి ఎస్ఈసీసీ ఉపేక్ష వహించింది. దాని నియమావళి ముస్లింలు, క్రైస్తవులలో కులాలవారీ వివరాలు నమోదుచేయడాన్ని నిరుత్సాహపరిచింది. సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన సమూహాలను గుర్తించేందుకు రూపొందించిన ముందస్తుగా నిర్ణయించిన కుల జాబితాల విషయమై తొలుతనే ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలి. ప్రతి ఒక్కరినీ తమ కులం పేరు చెప్పాలని అడగడమనేది గందరగోళానికి దారితీసే అవకాశమున్నది. కుల గణన అసలు లక్ష్యాన్ని పక్కదోవ పట్టించడానికి మాత్రమే అది ఉపయోగపడుతుంది. 2011 నాటి ఎస్ఈసీసీకి పట్టిన గతిని మనం విస్మరించకూడదు. కుల గణన ద్వారా సేకరించిన సమాచారాన్ని కులాలు, ఉపకులాల వారీగా అందరికీ అందుబాటులో ఉంచాలి.కుల గణనపై చర్చ కులాల వివరాల సేకరణలో విస్తృతంగా వివిధ అంశాలను విధిగా అంతర్భాగం చేసుకోవాల్సిన అవసరాన్ని సూచిస్తుంది. మనం capital C census (ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే దేశ జనాభా గణన) నుంచి capital C census (ఒక నిర్దిష్ట సామాజిక సమూహంలోని ప్రతి ఒక్క సభ్యుడి వివరాలను సేకరించే క్రమబద్ధమైన సర్వే)కు వెళ్లాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది. ఇటువంటి నిర్దిష్ట సామాజిక సమూహాల గణనలు మనకు చాలా ఉన్నాయి.

## జూబ్లీహిల్స్ ఓట్ల లెక్కింపు..
## 10 రౌండ్లలో కౌంటింగ్: ఆర్వీ కర్ణన్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని ఆర్వో కర్ణన్ తెలిపారు. యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలోని డీఆర్సీ సెంటర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.
“శుక్రవారం ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్‌తో ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. 407 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఓట్లు లెక్కిస్తాం. మొత్తం 58 మంది అభ్యర్థులు ఉన్నందున ప్రత్యేక అనుమతి తీసుకుని లెక్కింపునకు 42 టేబుళ్లు ఏర్పాటు చేశాం. 10 రౌండ్లలో కౌంటింగ్ పూర్తిచేస్తాం. కౌంటింగ్‌కు మొత్తం 186 మంది సిబ్బందిని కేటాయించాం. ఫలితాలను ఎప్పటికప్పుడు ఈసీ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తాం. మీడియాకు ప్రత్యేకంగా ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేసి ఫలితాలను వెల్లడిస్తాం”అని చెప్పారు.
ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద 250 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామని నగర జాయింట్ సీపీ తఫ్సీర్ ఇక్బాల్ తెలిపారు. 15 ప్లాటూన్ల సిబ్బందిని రప్పిస్తున్నామన్నారు. 144 సెక్షన్ అమల్లో ఉంటుందని.. అనుమతి ఉన్నవారు మాత్రమే లెక్కింపు కేంద్రం వద్దకు రావాలని సూచించారు. శాంతిభద్రతలకు భంగం వాటిల్లితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## విజయవాడలో నడి రోడ్డుపై మహిళ దారుణ హత్య

మొదటి పేజీ తరువాయి

సూర్యారావుపేట: విజయవాడలో దారుణం చోటు చేసుకుంది. కట్టుకున్న భార్యను.. భర్తే నడిరోడ్డుపై గొంతుకోసి హత్య చేశాడు. మృతురాలిని విజయవాడలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో నర్సుగా పని చేస్తున్న సరస్వతిగా గుర్తించారు. ప్రాథమిక వివరాల ప్రకారం.. కుటుంబ కలహాలతో భార్యాభర్తలు గత కొన్నాళ్లుగా విడివిడిగా ఉంటున్నారు. ఈ క్రమంలో ఆమెపై కోపం పెంచుకున్న భర్త.. నడిరోడ్డుపై ఆమెను హత్య చేశాడు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

## ఆర్టీసీ రెవెన్యూ పెంచేందుకు మార్గాలు అన్వేషించాలి:

మొదటి పేజీ తరువాయి


కొత్త కాలనీలకు బస్సు రూట్‌లు పెంచేలా అధ్యయనం చేయాలన్నారు. కారుణ్య నియామకాల కింద ఎంపికైన కండక్టర్ల ప్రొవిజన్ పీరియడ్ రెండేళ్లకు తగ్గించాలని చెప్పారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీ డిపోలు లాభాల్లోకి వచ్చేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఆరంఘర్‌లో బస్సు టెర్మినల్ కోసం పోలీసు శాఖ భూములపై చర్చించాలన్నారు. హైదరాబాద్‌లో కొత్త డిపోలకు స్థల పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. బస్సు ప్రమాదాలను తగ్గించడానికి డ్రైవర్ మానిటరింగ్ సిస్టం అమలు చేస్తామని వివరించారు. త్వరలో ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లతో జూమ్ మీటింగ్ నిర్వహిస్తామని తెలిపారు.

## మంత్రి కొండా సురేఖపై కేసు ఉపసంహరించుకున్న నాగార్జున

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: మంత్రి కొండా సురేఖ పై వేసిన క్రిమినల్ దావాను ప్రముఖ నటుడు నాగార్జున ఉపసంహరించుకున్నారు. నాగార్జున కుటుంబంపై తాను గతంలో చేసిన వ్యాఖ్యలపై చింతిస్తున్నానని మంత్రి కొండా సురేఖ నిన్న ఎక్స్‌లో పోస్టు చేశారు. “నాగార్జున, ఆయన కుటుంబాన్ని బాధ పెట్టాలనే ఉద్దేశంతో నేను ఆ వ్యాఖ్యలు చేయలేదు. వారిని ఇబ్బందిపెట్టాలని కాని, వారి పరువు-ప్రతిష్టలకు భంగం కలిగించాలన్నది కాని నా ఉద్దేశం కాదు. నాగార్జున కుటుంబంపై నేను చేసిన వ్యాఖ్యల్లో ఏదైనా పొరపాటు ఉంటే అందుకు చింతిస్తున్నా. నా వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నా” అని పేర్కొన్నారు. ఈ క్రమంలో మంత్రిపై దాఖలు చేసిన పరువునష్టం కేసును ఉప సంహరించుకుంటున్నట్టు నాగార్జున తెలిపారు.

## ఉగ్ర కుట్రలో కొత్త విషయాలు.. ఎవరీ అఫీరా బీబీ?




దిల్లీ ఎర్రకోట సమీపంలో చోటుచేసుకున్న ఉగ్రదాడి ఘటనలో కొత్త విషయాలు వెలుగు చూస్తున్నాయి. ఫరీదాబాద్ టెర్రర్ మాడ్యూల్‌లో కీలకంగా ఉన్న షాహీన్ సయీద్‌కు జైషే మహమ్మద్ చీఫ్ మసూద్ అజార్ కుటుంబీకులతో సంబంధాలున్నట్లు తేలింది. జైషే కమాండర్, పుల్వామా దాడి మాస్టర్‌మైండ్ ఉమర్ ఫరూక్ భార్య అఫీరా బీబీతో షాహీన్ టచ్‌లో ఉన్నట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి.

**ఎవరీ అఫీరా బీబీ?**

జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ మేనల్లుడు ఉమర్ ఫరూక్. 2019లో 40 మంది సీఆర్‌పీఎఫ్ సిబ్బందిని పొట్టనపెట్టుకున్న పుల్వామా దాడికి సూత్రధారి. జైషే కమాండర్‌గా ఉన్న ఇతడిని పుల్వామా దాడి తర్వాత భద్రతా దళాలు మట్టుబెట్టాయి. ఇతడి భార్య అఫీరా బీబీ. జైషే కొత్తగా ప్రారంభించిన మహిళా విభాగం జమాత్-ఉల్-మొమినాత్‌లో కీలక వ్యక్తి. ఎర్రకోట వద్ద దాడికి కొన్ని వారాల క్రితమే ఈ విభాగంలోని అడ్వైజరీ కౌన్సిల్‌లో ఆమె చేరినట్లు తెలిసింది. మసూద్ అజార్ సోదరి సాదియా అజార్‌తో కలిసి పనిచేస్తున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. కాందహార్ (1999) హైజాక్ మాస్టర్‌మైండ్ యూసఫ్ అజార్ భార్యే ఈ సాదియా.

**మహిళా బ్రిగేడ్‌లో కీలకం..**

భారత్ ఇటీవల చేపట్టిన ఆపరేషన్ సిందూర్ (%ూజూవతీఞఱశీఅ ాఱఅసశీశీతీ%)లో జైషే మహ్మద్ ప్రధాన కేంద్రం ధ్వంసమైన విషయం తెలిసిందే. ఆ సంస్థ చీఫ్ మసూద్ కుటుంబం కూడా ఛిన్నాభిన్నమైంది. ఈ క్రమంలో జైషే మహిళా బ్రిగేడ్‌ల ఏర్పాటుకు ఆన్‌లైన్ కోర్సులు ప్రారంభించినట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. ఇందులో జమాత్ ఉల్ మొమినాత్ విభాగానికి మసూద్ సోదరి సాదియా అజార్ నేతృత్వం వహిస్తోంది. ఇందులో షాహీన్‌కు కీలక బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తోంది. భారత్‌లో మహిళా విభాగాలు స్థాపించి, వారి నియామకాలు చేపట్టడం వంటి కార్యకలాపాలను ఈమె నిర్వహిస్తున్నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి.

## పరారీలో కశ్మీర్ వైద్యుడు..

మొదటి పేజీ తరువాయి

దిల్లీలోని ఎర్రకోట సమీపంలో పేలుడు ఘటన (%ణవశ్రీష్ట్రఱ దీశ్రీఖర్%)తో ముడిపడి ఉన్న ఫరీదాబాద్ ఉగ్ర నెట్‌వర్క్ కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ క్రమంలోనే టెర్రర్ మాడ్యూల్‌తో సంబంధం ఉన్న, జమ్మూకశ్మీర్‌లోని కాజీగుండ్‌కు చెందిన డా.ముజఫ్ఫర్‌పై రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేయాలని ఇంటర్‌పోల్ (%×చీఱజు=ూూ%)ను ఆశ్రయించారు. ఈ కేసులో ఇప్పటికే ముగ్గురు వైద్యులు సహా ఎనిమిది మంది అరెస్టయ్యారు. వారిలో డా.ఆదిల్ ఒకడు. అతడి సోదరుడే డా.ముజఫ్ఫర్.
నిందితులను విచారిస్తున్న క్రమంలో ముజఫ్ఫర్ పేరు బయటకు వచ్చింది. 2021లో తుర్కియేను సందర్శించిన డా.ముజమ్మిల్, డా.ఉమర్ నబీ తదితర వైద్యుల బృందంలో ఇతడు కూడా ఉన్నట్లు నిందితులు తెలిపారు. ఈ బృందం తుర్కియేలో 21 రోజుల పాటు ఉంది. ఎర్రకోట వద్ద పేలుడుకు కారణమైన కారును డా.ఉమర్ నబీనే నడుపుతున్నట్లు సీసీటీవీ దృశ్యాలను అధికారులు గుర్తించిన విషయం తెలిసిందే. డీఎన్‌ఏ నమూనాలూ మ్యాచ్ అయినట్లు జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి.
ముజఫ్ఫర్ పేరు బయటకు రాగానే అతడి ఆచూకీ కోసం పోలీసులు యత్నించారు. కానీ, ఆగస్టులోనే దుబాయికి పారిపోయినట్లు గుర్తించారు. ప్రస్తుతం అఫ్గానిస్థాన్‌లో తలదాచుకున్నట్లు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అతడిపై రెడ్ కార్నర్ నోటీసు జారీ చేయాలని ‘ఇంటర్‌పోల్’ను కోరారు. ఇదిలా ఉండగా.. ఈ కేసులో తుర్కియే పేరు బయటకు రావడాన్ని ఆ దేశం ఖండించింది. భారత్‌ను లేదా మరే ఇతర దేశాన్ని లక్ష్యంగా చేసుకుని తమ దేశం ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతోందనే వాదనలను తప్పుడు, నిరాధార ఆరోపణలుగా పేర్కొంది.

## దిల్లీ పేలుడు..

### కారులో లభించిన డీఎన్‌ఏ డాక్టర్ ఉమర్ నబీదే..!

మొదటి పేజీ తరువాయి

తాజాగా కారు నుంచి లభ్యమైన డీఎన్‌ఏ ఉమర్ నబీదేనని తేలినట్లు తెలుస్తోంది. దీంతో పేలుడు జరిగే సమయానికి అతడు వాహనంలోనే ఉన్నాడని అధికారులు నిర్ధరించినట్లు సమాచారం.

**అసలు గురి ఎర్రకోట!**

ఈ విషయాన్ని దిల్లీ పోలీసులు కూడా ధ్రువీకరించారు. ఈ పేలుడు జరిపిన వ్యక్తి డాక్టర్ ఉమర్ ఉన్ నబీ అని డీఎన్‌ఏ పరీక్షలో నిర్ధరణ అయ్యిందన్నారు. అతడి తల్లి నుంచి తీసుకున్న నమూనాలతో ఈ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పేలుడు తర్వాత అతడి కాలు స్టీరింగ్ వీలు, యాక్సిలేటర్ మధ్య ఇరుక్కుపోయినట్లు వెల్లడించారు.
సోమవారం దిల్లీలోని ఎర్రకోట వద్ద ఈ పేలుడు ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనలో 12 మంది మరణించగా.. ఇంకా అనేకమంది గాయపడ్డారు. హ్యుందాయ్ ఐ20 కారులో ఈ పేలుడు సంభవించినట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఈ కారు నడిపింది డాక్టర్ ఉమర్ అని సీసీటీవీ దృశ్యాల ఆధారంగా ధ్రువీకరించారు. ఇతడికి ఇటీవల వెలుగులోకి వచ్చిన ఫరీదాబాద్ మాడ్యూల్‌తో సంబంధాలు ఉన్నట్లు నిఘా వర్గాలు గుర్తించారు. ఈ మాడ్యూల్‌కు సంబంధించిన కీలక విషయాలను కూడా అధికారులు రాబట్టారు. దీనిపై దర్యాప్తు ఇంకా కొనసాగుతోంది.

**పేలుడుకు కొన్ని గంటల ముందు మసీదుకు..**

ఇదిలాఉండగా.. పేలుడుకు కొన్ని గంటల ముందు రాజధానిలో ఓ మసీదుకు ఉమర్ వెళ్లినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన సీసీటీవీ దృశ్యాలు తాజాగా వెలుగులోకి వచ్చాయి. సోమవారం మధ్యాహ్నం 2:30 గంటలకు ఎర్రకోట వైపునకు వెళ్లే ముందు రాంలీలా మైదాన్ సమీపంలో ఫైజ్-ఎ-ఇలాహి మసీదుకు వెళ్లినట్లు గుర్తించారు. ఉమర్ 10 నిమిషాలకు పైగా అక్కడే ఉన్నట్లు తెలుస్తోంది.

## విశాఖలో ఐటీ సహా పలు కంపెనీలకు మంత్రి లోకేశ్ భూమి పూజ

మొదటి పేజీ తరువాయి

ఈ పరిశ్రమల ద్వారా రూ.వేల కోట్లు పెట్టుబడులు, వేలాది మందికి ఉద్యోగాలు లభించనున్నాయి.మంత్రితో పాటు సెయిల్స్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సీఈవో, ఎండీ కిరణ్, ఫినోమ్ పీపుల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కో ఫౌండర్ హరి బైర్రెడ్డి, ఐ స్పేస్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సీఈవో రమేష్‌లు కార్యక్రమంలో పాల్గొన్నారు. రూ.21 కోట్లతో సెయిల్ సంస్థ ఏర్పాటు చేసే ఏఐ ఎక్సలెన్స్ సెంటర్ ద్వారా 430మందికి ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు ఎండీ కిరణ్ వెల్లడించారు. డిజిటల్ ఆంధ్రప్రదేశ్, ఇండియా ఏఐ మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా ఏఐ, క్లౌడ్ టెక్నాలజీలను ఉపయోగించి అత్యాధునిక ఎంటర్ ప్రైజ్ సొల్యూషన్స్‌పై సెయిల్స్ సాఫ్ట్ వేర్ సంస్థ దృష్టిసారించనుంది. విశాఖ ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, ప్రభుత్వ ఉన్నతాధికారులు కార్యక్రమానికి హాజరయ్యారు.విశాఖ యూనిట్‌పై రెండుదశల్లో రూ.207.5 కోట్లు పెట్టుబడి పెట్టి.. 2,500 మందికి ఉద్యోగాలు కల్పించనున్నట్లు హరి బైర్రెడ్డి వెల్లడించారు. అడ్వాన్స్ ప్రొడక్ట్ డెవలప్‌మె, ఏఐ రీసెర్చి, కస్టమర్ డెలివరీ ఎక్సలెన్స్‌పై ఫినోమ్ దృష్టి సారించనుంది. 3 దశల్లో రూ.119.18 కోట్లు పెట్టుబడి పెట్టి, 2వేలమందికి ఉద్యోగాలు కల్పించనున్నట్లు ఐ స్పేస్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సీఈవో రమేష్ తెలిపారు. రాష్ట్రంలో ప్రొడక్ట్ డెవలప్‌మెంట్, మెయింటెనెన్స్ సర్వీసెస్, ఐటీ సొల్యూషన్స్, ఐటీఓ సేవల డెలివరీ కార్యకలాపాలను ఐ స్పేస్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సంస్థ చేపట్టనుంది.

## పెట్టుబడులకు గమ్యస్థానంగా హైదరాబాద్

మొదటి పేజీ తరువాయి

తెలంగాణలో గత 35 ఏళ్లుగా కాంగ్రెస్‌తో పాటు అనేక పార్టీలు ప్రభుత్వాలకు సారథ్యం వహించినా పెట్టుబడులకు, పెట్టుబడిదారులకు అందరూ మద్దతుగా నిలిచారని ముఖ్యమంత్రి వివరించారు. మహిళా సాధికారిత, నాణ్యమైన విద్య, యువతకు నైపుణ్య శిక్షణ, పట్టణాభివృద్ధితో పాటు మెరుగైన వసతులు, అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన ప్రథమ ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.గత 23 నెలల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి వివరించారు. అద్భుతమైన మౌలిక వసతులతో 30 వేల ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో భారత్ ఫ్యూచర్ సిటీ భారత దేశంలోనే నూతన నగరంగా మారుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మూసీ నదీ పునరుజ్జీవనం పూర్తయితే లండన్, టోక్యో, దుబాయి, సియోల్ రివర్‌ఫ్రంట్‌ల మాదిరే హైదరాబాద్ నైట్ ఎకానమీ కొత్త దశలోకి ప్రవేశిస్తుందని సీఎం అన్నారు. డ్రై పోర్ట్, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్లు, ట్రిపుల్ ఆర్ మధ్య మాన్యుఫ్యాక్చరింగ్ జోన్ వంటి కీలక ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల పురోగతిని వివరించిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చైనా 1 మోడల్‌కు గ్లోబల్ సమాధానం తెలంగాణ అవుతుందని అన్నారు. హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్ వంటి ఐవీ లీగ్ విశ్వవిద్యాలయాలు హైదరాబాద్‌లో ఆఫ్‌షోర్ క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తే తక్కువ ఖర్చు, సులభమైన వీసా విధానాలతో దక్షిణాది దేశాల విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రపంచ స్థాయి విద్యా సంస్థలను ఆహ్వానించారు. భారతదేశంలో రోడ్లకు ఎక్కువగా నేతల పేర్లు ఉంటాయని హైదరాబాదులో ఆ ట్రెండ్ ను మార్చాలని తాము అనుకుంటున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ముఖ్యమైన రోడ్లకు గూగుల్, మెటా, టీసీఎస్, ఇన్ఫోసిస్ వంటి కంపెనీ పేర్లను పెడతామని సీఎం అన్నారు. హైదరాబాద్‌లో రోడ్లకు నేతల పేర్లు పెట్టే ట్రెండ్ మార్చి.. ప్రముఖ కంపెనీల పేర్లు పెట్టాలని భావిస్తున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్ వంటి విశ్వవిద్యాలయాలు తెలంగాణలో క్యాంపస్‌లు ఏర్పాటు చేయాలని సీఎం ఆహ్వానించారు. అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన మొదటి ప్రాధాన్యత అని వివరించారు. భారత్ ఫ్యూచర్ సిటీ దేశంలోనే నూతన నగరంగా మారనుందన్నారు. మూసీ నదీ పునరుజ్జీవనం పూర్తయితే హైదరాబాద్ నైట్ ఎకానమీ కొత్త దశలోకి ప్రవేశిస్తుందని పేర్కొన్నారు. మహిళా సాధికారిత, నాణ్యమైన విద్య, యువతకు నైపుణ్య శిక్షణ, పట్టణాభివృద్ధితో పాటు మెరుగైన వసతులు, అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన ప్రథమ ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గత 23 నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సీఎం వివరించారు. అద్భుతమైన మౌలిక వసతులతో 30 వేల ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో భారత్ ఫ్యూచర్ సిటీ దేశంలోనే నూతన

తెలుగు-వెలుగు


శుక్రవారం నవంబర్ 14 2025

# ఆదివాసీలకు,రగ్గుల పంపిణీ



**తెలుగు వెలుగు అశ్వరావుపేట రూరల్, నవంబర్ 13:**
ఆదివాసి కుటుంబాలకు సత్తుపల్లి పట్టణానికి చెందిన సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్,అనువంశిక ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ కొనకళ్ళ సుధారాణి అండగా నిలిచారు. గురువారం మండలంలోని గాండ్ల గూడెం దగ్గరలో ఉన్న అటవీ ప్రాంతంలో ఉన్న రేగడ, జిల్లేడు పాక గ్రామాలలో నివాసం ఉంటున్న 52 ఆదివాసి కుటుంబాలకు ఆమె రగ్గులు.. పిల్లలకు పోషకాహారంతో కూడిన ఆహారాన్ని అందించారు. వాస్తవానికి అడవి మధ్యలో వీరు నివసిస్తున్న ప్రాంతానికి సరైన దారి ఉండదు. కాలినడకన వెళ్లాల్సి ఉంటుంది. చలికాలంలో పేదరికంతో ఆదివాసీలు చలికి ఇబ్బంది పడుతూ రగ్గులు కొనలేని స్థితిని తెలుసుకుని సుధారాణి గురువారం తెల్లవారుజామున అనేక ప్రయాసకు ఓర్చి అక్కడికి వెళ్లారు. గడ్డకట్టించే చలిని ఆమె లెక్కచేయకుండా అక్కడికి వెళ్లి.. రగ్గులు పంపిణీ చేశారు. చంటి బిడ్డలకు పెట్టవలసిన ఉన్నంతలోనే పోషకాలతో నిండిన ఆహారాన్ని గురించి, మొక్కల యొక్క ప్రాముఖ్యతను సంరక్షించుకోవలసిన ఆవశ్యకతను వివరించారు

## ఎన్ కె ఎన్ ఆర్ గార్డెన్స్ లో వధూవరులను ఆశీర్వదించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేటకు చెందిన తూము వివాహ వేడుకలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి పాల్గొన్నారు. మిత్రులు శ్రీనివాస్ పటేల్ ఆహ్వానం మేరకు కుకట్ పల్లి లోని ఎన్.కె.ఎన్.ఆర్ గార్డెన్స్ లో జరిగిన వారి కుమార్తె డాక్టర్ సిరి ప్రియ, అల్లుడు తరుణ్ కుమార్ ల వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను అభినందించి నిండు నూరేళ్ల సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలని ఆశీర్వదించారు.

## ఆల్విన్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని అల్విన్ కాలనీ ఫేస్ 1 లో సాయి కల్యాణ మండపం వెనుకవైపు సుమారు ఇరవైఐదు లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జి.ఎచ్.ఎమ్.సి అధికారులు, కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అల్విన్ కాలనీ ఫేస్ 1 లో కొంతమేర పెండింగ్ ఉన్న సీసీ రోడ్డు నిర్మాణానికి పనులు ప్రారంభించడం జరిగిందని అన్నారు. సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తెలియచేసారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్, బి.వెంకటేష్ గౌడ్, రఘు, నరసింగరావు, కృష్ణయ్య, ఖాదీర్, ఇజాక్, గోపీచంద్, నాగేశ్వరరావు, కాలనీ వాసులు ఎ.ఇ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## జెట్టి కుసుమకుమార్ను మర్యాదపూర్వకంగా కలిసిన మందలపు సాయిబాబా చౌదరి...




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
ఏఐసీసీ సెక్రెటరీగా బాధ్యతలు తీసుకుని తెలంగాణ రాష్ట్రానికి విచ్చేసిన జెట్టి కుసుమ కుమార్ ను గాంధీభవన్లో కెపిహెచ్బి కాలనీ సీనియర్ నాయకులు మందలపు సాయిబాబా చౌదరి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేషారు. సాయిబాబు చౌదరి తో పాటుగా చిట్టినేని రామకృష్ణ, కనిగంటి ప్రభాకర్, మన్నే సుబ్రహ్మణ్యం తదితరులు జెట్టిని కలిసిన వారిలో ఉన్నారు.

## సప్పిడి వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట్ శ్రీ సీతారామ కళ్యాణ మండపంలో జరిగిన సప్పిడి వారి వివాహ వేడుకలో మిత్రులు సప్పిడి శ్రీనివాసరావు ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి పాల్గొని నూతన వధూవరులైన కవిత, సంతోష్ లను అభినందించి ఆశీర్వదించారు.

# అభివృద్ధి పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందడుగు... టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
అభివృద్ధి పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళుతుందని టి పి సి సి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. బేగంపేట డివిజన్లో బాలాజీ ప్రశాంత్ మనోహర్ లా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని గురువారం బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ఎగుర వేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తుందన్నారు. సిటీ అభివృద్ధి కోసం సీఎం రేవంత్ విశేషంగా కృషి చేస్తున్నారని అన్నారు. గత టిఆర్ఎస్ పాలనలో పేద ప్రజలకు ఒక్కరేషన్ కార్డు ఇచ్చిన పాపానపోలేదన్నారు. ప్రభుత్వం చేపట్టి ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలపై ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద మొత్తంలో వారసత్వంగా వచ్చినా అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఎలాంటి వెనుకంజ లేనేలేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ లక్ష్మయ్య ,జైపాల్, నర్సింగ్ రావు, విశాల్, జ్ఞానేశ్వర్ ,దయానంద్, పర్వేజ్ ,అలీ ,అరుణ్, బాలకృష్ణ, అడ్డు, నసీర్, అత్తర్, శివ చౌదరి, రమాదేవి, ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

## అశ్వరావుపేట మండలానికి చెందిన లబ్దిదారులకు - 5.21.500 విలువైన CMRF చెక్కులకు చెక్కులను పంపిణీ చేసిన MLA జారే...





ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గారు మాట్లాడుతూ నిరుపేదలు ఏ హాస్పిటల్ లో వైద్యం చేపించుకున్న ముఖ్యమంత్రి సహాయనిధుల రూపంలో ఆదుకుంటుందని చెప్పారు.

అదేవిధంగా నియోజవర్గంలో హెడ్ కోటర్ అశ్వరావుపేట లో సెంట్రల్ లైటింగ్ పనుల నిమిత్తంలో ఈ అశ్వరావుపేట ని అద్భుతంగా చేసే కోణంలో భాగంగా గతంలో వచ్చినటువంటి ఫండ్స్ మరియు గతంలో ఉన్నటువంటి రూపకల్పన కాకుండా కొత్తగా అధునాతనంగా వేరే కోణంలో మంచిగా చేయాలని ఆలోచనతో చేసే విధానంలో కొద్దిగా జాప్యం జరుగుతా ఉంది అని మరియు గతంలో కోటి రూపాయలతో ఉన్నటువంటి సెంట్రల్ లైటింగ్ షిఫ్టింగ్ ను ఆ డబ్బుతో చేస్తే మళ్లీ పాడవుతుందని 9 కోట్లు సాంక్షన్ పెట్టామని అవి రావడానికి ఆలస్యం అయిందని, రద్దీగా ఉన్నటువంటి ఈ ప్రాంతని మరి కొద్దిరోజుల్లో ప్రాణాలిక బద్ధంగా పూర్తి చేస్తామని,అలాగే తాటి సుబ్బన్న గూడెం, మొద్దులగూడెం, రోడ్లు మీ ప్రభుత్వంలో సాంక్షన్ పెట్టారు, గాని పోయించలేకపోయారు. ఆ రోడ్లు మా ప్రభుత్వంలో మేము పోసం అని ప్రతి చోట అనుసంధానం చేస్తూ, రోడ్లు డివేటర్, ఇబ్బంది లేకుండా చేస్తూ ఉన్నాం.మరియు ప్రతిపక్షంగా ప్రశ్నించాలి, సమస్యలు అడగాలి, మేము చేస్తూనే ఉండాలి.మరియు మారుమూల గ్రామంలోకి వెళ్లండి, బోర్ లైన్లో,కరెంటు ఫోర్స్ ,రోడ్లు, విద్య,వైద్యం, ప్రతి స్కూల్లో, అంగన్వాడి కేంద్రాలలో ఎంత చక్కగా మా ప్రభుత్వం రూపు కల్పన చేస్తుందో,కరెంట్ లేని ప్రాంతంలో కరెంటు ఇచ్చాం, ప్రతి గ్రామంలో చూడండి, నిరుపేదలకు ఇందిరమ్మ ఇచ్చాం, ఆనాడు పది సంవత్సరాలు రేషన్ కార్డులు లేక నా పేద ప్రజలు ఎంత ఇబ్బంది పడ్డారో చూసాం. ఇప్పుడు మా ప్రభుత్వం వచ్చాక రేషన్ కార్డులు అందించాం, ఇంకా ఎన్నో గొప్ప పనులు పూర్తి చేశాం, ఒకటిన్నర సంవత్సరంలో చేశా%శీ%. ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు మా ప్రభుత్వం చేస్తుందని చాలా ప్రణాళిక తోముందుకు వెళ్తా ఉన్నాం అని మరియు ఈరోజు ముఖ్యమంత్రి సహాయనిధులు తీసుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో MRO రామకృష్ణ గారు, అశ్వారావుపేట నియోజకవర్గ నాయకులు జూపల్లి రమేష్ గారు, అశ్వారావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మ రాంబాబు గారు, ఆత్మ కమిటీ చైర్మన్ సుకవల్లి వీరభద్రరావు గారు,మండల నాయకులు ప్రమోద్ గారు, మిండ హరిబాబు గారు, అప్పలరాజు గారు, తగరం మూతయ్య గారు, మణికంఠ, మొదలైన తదితరులు పాల్గొన్నారు....

## తెలంగాణ రాజ్యాధి పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షునిగా బండారి రమేష్ యాదవ్ నియామకం...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన బండారి రమేష్ యాదవ్ తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టి ఆర్ పి)కి చేస్తున్న నిరంతర సేవలు, కృషి, కట్టుబాటు పట్ల గౌరవంగా పార్టీ అధిష్ఠానం ఆయనను రంగారెడ్డి జిల్లా అధ్యక్షునిగా నియమించింది.ఈ సందర్భంగా రమేష్ యాదవ్ మాట్లాడుతూ తనపై పూర్తిస్థాయి నమ్మకంతో పార్టీ ఇచ్చిన బాధ్యతను పూర్తి స్థాయిలో నిర్వర్తిస్తానని, టిఆర్పి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుదని హరి శంకర్ గౌడ్, రాష్ట్ర కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రంగారెడ్డి జిల్లా అధ్యక్షునిగా బండారి రమేష్ యాదవ్ నియామకంపై శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని టిఆర్పి నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు రమేష్ యాదవ్కు ఘనంగా సన్మానం చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కృష్ణ పటేల్, ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్, పల్లపు యాదయ్య, జె.శ్రీను, కొండాపూర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, వాసుకి, పద్మ, తదితరులు పాల్గొన్నారు. ఈ సన్మాన కార్యక్రమాన్ని శేరిలింగంపల్లి టిఆర్పి ప్రధాన కార్యదర్శి పటేల్ కృష్ణ, ఉపాధ్యక్షుడు నర్సింగ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

# ఐకెపి.సెంటర్లో గుండెపోటుతో మరణించిన అమాలి



**తెలుగు వెలుగు జనగాం జిల్లా**
రఘునాథపల్లి మండల కేంద్రంలోని ఐకెపి సెంటర్లో లారీ లోడ్ చేసుకుంటూ గుండెపోటుతో మరణించిన మచ్చుపాడు గ్రామని కి చెందిన మామిడాల ఆగులు మృతదేహానికి మచ్చుపాడు గ్రామంలో సిఐటియూ జెండా కప్పి పూలమాల వేసి నివాళు లర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు జనగామ జిల్లా ఉపాధ్యక్షులు పొదల నాగరాజు పాల్గొని మాట్లాడుతూ హమాలి పని మీదనే ఆధారపడి బతుకుతున్న ఆగులు కుటుంబ సభ్యుల ను అధికారులు చొరవ చేసుకొని తగిన పారితోషికం వెంటనే కుటుంబానికి అందిచాలాని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కడారి ఆంజనేయులు షాడ వెంకటయ్య దేవర రమేష్ యాదగిరి నరసయ్య అంజయ్య కాజా అబ్బాస్ వీరస్వామి ఉప్పలయ్య శ్రీను బిక్షపతి గట్టయ్య తదితరులు పాల్గొన్నారు

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒక్కరికి 3 రోజుల జైలు శిక్ష

### - రాయపోల్ ఎస్సై కే మానస



**రాయపోల్ నవంబర్ 13, తెలుగు వెలుగు**
సిద్దిపేట జిల్లా రాయపోల్ ఎస్సై మానస సిబ్బందితో కలిసి తిమ్మకపల్లి బ్రిడ్జి వద్ద వాహనాలు తనిఖీ చేయగా ఒక వ్యక్తి మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా గురువారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ స్వాతి గౌడ్, ముందు హాజరుపరచగా విచారణ చేసి ఒక వ్యక్తికి 3 రోజుల జైలు శిక్ష విధించారు జైలు శిక్ష పడిన వారి వివరాలు తెలియపరుస్తూ చిన్న మాసంపల్లి గ్రామని చెందిన సోక్కం ప్రశాంత్ ( 28) ఈ సందర్భంగా ఎస్సై కే మానస మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు

## తీగుల్ గ్రామంలో బెల్ట్ షాపులపై దాడులు ..




**జగదేవపూర్ నవంబర్13,తెలుగు వెలుగు**
సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామంలో గురువారం గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బెల్ట్ షాపులపై ఆకస్మిక దాడులు చేసిన జగదేవ్పూర్ పోలీసులు మొత్తం 25 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకొని నలుగురిపై నాలుగు కేసులు నమోదు చేసిన జగదేవపూర్ ఎస్సై కృష్ణారెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహించి మద్యం విక్రయిస్తే చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు

## సిసి రోడ్ పనులు ప్రారంభించిన బిజెపి నాయకుడు రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్, నవంబర్ 13 తెలుగు వెలుగు**
గాజులరామారం డివిజన్ పరిధిలోని చంద్రగిరి నగర్ వాసుల చిరకాల అభిలాష నెరవేరింది. స్థానికుల డిమాండ్ మేరకు ప్రాంతంలో సిసి రోడ్ పనులను బిజెపి నాయకులు, గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ు "ప్రజల సౌకర్యాలే మాకు ప్రాధాన్యం అన్నారు. వర్షాకాలంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఈ ప్రాంత ప్రజలకు శాశ్వత పరిష్కారం కల్పించడమే ఈ పనుల లక్ష్యం" అని తెలిపారు. డివిజన్లో ప్రతి కాలనీకి తగిన మౌలిక వసతులు అందించే దిశగా కృషి కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నవాబ్ భాయి, సుంకారి చందు, ఉపేందర్ రెడ్డి, గూడం నరసింహ, చిన్న గౌడ్, చంద్ర గౌడ్, సతీష్, గౌస్, గణేష్ తదితర నాయకులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు కార్పొరేటర్ రావుల శేషగిరి కి కృతజ్ఞతలు తెలుపుతూ, అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగాలని ఆకాంక్షించారు.

## ఏఐసిసి కార్యదర్శిగా నియమితులైన జెట్టి.కుసుమకుమార్ గారిని సన్మానించిన తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి



**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్:13**
ఏఐసీసీ కార్యదర్శిగా ఒడిశా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జిగా నియమితులైన జెట్టి.కుసమకుమార్ వారి నివాసంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి.వారితో పాటు స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి పాల్గొన్నారు.

# బాల్య వివాహాల రహిత జిల్లాగా నిలవాలి

- బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి
- బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలి
- గుడ్ టచ్.. బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించాలి
- రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు ఎం చందన
- హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



**తెలుగు వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**
బాల్య వివాహాల రహిత జిల్లాగా రాజన్న సిరిసిల్ల నిలవాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు ఎం చందన పేర్కొన్నారు. మిషన్ వాత్సల్యలో భాగంగా బాలల హక్కుల పరిరక్షణ, అమలవుతున్న పథకాలు, బాల్య వివాహాల నిర్మూలన తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ శాఖల అధికారులతో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. మిషన్ వాత్సల్యలో భాగంగా బాల్య వివాహాలు, బాల కార్మికుల కేసులు, వారి హక్కుల పరిరక్షణ తీసుకుంటున్న చర్యలు, వివిధ అంశాలపై ఆయా శాఖల అధికారులతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు ఎం చందన మాట్లాడుతూ బాల్య వివాహాల రహిత జిల్లాగా తీర్చిదిదేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. బాల కార్మికుల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వారిని సమీప విద్యాలయాల్లో చేర్పించాలని, అనాథ పిల్లలు, ఆర్థికంగా వెనుకబడిన వారి పిల్లలను రెసిడెన్షియల్ స్కూళ్లలో జాయిన్ చేయాలని సూచించారు. విద్యాలయాలు, హాస్టల్ లో గుడ్ టచ్.. బ్యాడ్ టచ్, సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల వినియోగంతో కలిగే దుష్ప్రభావాలపై, 1098 హెల్ప్ లైన్ పై అవగాహన కల్పించాలని ఆదేశించారు. విద్యార్థులను విద్యా ద్వారా సామాజికంగా, ఆర్థికంగా రాణించేలా తీర్చిదిద్దాలని సూచించారు. అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు పోషకాహారం అందించాలని, సేవలపై విస్తృత ప్రచారం చేయాలని ఆదేశించారు. అనంతరం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ బాల్య వివాహాల రహిత జిల్లాగా తీర్చిదిద్దుతామని, చిల్డ్రన్ హోమ్ పనులు పూర్తి చేయిస్తామని, పిల్లల సంరక్షణ, వారి హక్కుల పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సీడబ్ల్యూసీ చైర్మన్ అంజయ్య, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, డీవీహెచ్ఓ రవీందర్ రెడ్డి, డీఈఓ వినోద్ కుమార్, డీఎస్పీ చంద్ర శేఖర్ రెడ్డి, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, జీసీడీఓ పద్మజ ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బూడిద దందా..

- కుందనపల్లిలో ఆవేదన జ్వాలలు..
- కాంట్రాక్టర్లకు లాభాలు, ప్రజలకు రోగాలు



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 13:**
రామగుండం పరిధిలోని కుందనపల్లి గ్రామం బూడిదతో ఊపిరాడక తడబడుతోంది. ఒక్కో ఇంట్లో వ్యాధులు, ఒక్కో మనసులో ఆవేదన, ఒక్కో ఊపిరిలో విషం కలిసిపోయింది. ఎన్టీపీసీ ఉత్పత్తి కేంద్రాల నుంచి వెలువడుతున్న బూడిద చెరువుల వల్ల తినే అన్నం, తాగే నీరు, పీల్చే గాలి అన్నీ కలుషితమై గ్రామ ప్రజలు తీవ్ర ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు.

**కుందనపల్లి ప్రజల ప్రాణాల మీద వ్యాపారం..!**
"బూడిదతో కుందనపల్లి మాకు నరకం అయింది. మాకు లాభం ఏమీ లేదు, రోగాలే వచ్చాయి" అంటూ గ్రామ మహిళలు కేకలు వేస్తున్నారు. ప్రజల జీవనోపాధి కాపాడాల్సిన నాయకులు కొంతమంది కాంట్రాక్టర్ల చేతిలో కీలుబొమ్మలుగా మారారని వారు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. ప్రజల హక్కుల కోసం ఎన్టీపీసీ కార్యాలయం ముందు ధర్నా చేయాల్సిన నాయకులు, బూడిద కాంట్రాక్టర్ల ప్రయోజనాల కోసం సింగరేణి కార్యాలయం వద్ద నిరసనలు నిర్వహించడం గ్రామ ప్రజలలో ఆగ్రహం రేపింది. "ఎన్టీపీసీ బూడిదతో మేము చస్తున్నాం, సింగరేణి వద్ద మీరు పోరాటం ఎందుకు చేస్తున్నారు? ఊరి కోసం పోరాడుతున్నారా? లేక కాంట్రాక్టర్ల కోసం?" అని మహిళలు ప్రశ్నించారు. కూలీలకు కూలీ ఇచ్చి ప్రెస్మీట్లు నిర్వహిస్తూ రాజకీయ ఆధిపత్యం చూపించుకోవాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయని వారు ఆరోపించారు. "ఆ నలుగురే ఊరంతా కాదు, మేము కూడా కుందనపల్లివాళ్లమే" అంటూ మహిళలు తీవ్రంగా మండిపడ్డారు.

**బూడిద సమస్యపై గళమెత్తిన మహిళలు..**
బూడిద సమస్యపై గళమెత్తిన మహిళలు ఇప్పుడు పోలీసుల వేధింపులకు గురవుతున్నారని మరికొందరు ఆరోపించారు. "మా అమ్మ ఊరి కోసం పోరాటం చేస్తుందని మా పిల్లలను పోలీస్ స్టేషన్కు పిలిచి బెదిరిస్తున్నారు" అని ఒక మహిళ కన్నీటి గాథ చెప్పింది. ఈ పరిస్థితుల్లో గ్రామ ప్రజలు "బూడిద చెరువును తరలించండి లేదా మా ఊరిని తరలించండి" అంటూ ఆఖరి హెచ్చరిక జారీ చేశారు. "మా ఊరి మహిళలకు బూడిదతోడే మిషన్లు ఇచ్చి శుభ్రపరిచే పనులు మాకు ఇవ్వండి. మేమే మా ఊరిని కాపాడుకుంటాం" అని వారు గట్టిగా డిమాండ్ చేశారు.

**"బూడిద మాకు ముప్పు, మీకు సంపాదన!"**
"బూడిద మాకు ముప్పు, మీకు సంపాదన!" ప్రజలు న్యాయం కోసం పోరాడుతుంటే, నాయకులు రాజకీయాధిపత్యం కోసం ఆడుతున్న ఈ ఆటను నిలువరించకపోతే, రాబోయే రోజుల్లో బూడిద కాదు, కోపమే కుందనపల్లిని కప్పేస్తుందని మహిళలు హెచ్చరించారు.

# న్యాయవాదిపై దాడికి నిరసనగా కోర్టు విధుల బహిష్కరణ



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
ఈ నెల 12న నిర్మల్ కోర్టులో విధులు నిర్వర్తిస్తున్న న్యాయవాది పి.అనిల్ కుమార్ పై అక్కడి సీఐ కృష్ణ, ఎస్సైలు సంజీవ్ , అశోక్ లు వారి సిబ్బంది న్యాయవాది విధులను అడ్డుకోవడమే కాకుండా ఆయన వాహనాన్ని ధ్వంసం చేయడాన్ని ఖండిస్తూ, పోలీసుల దుశ్చర్యకు నిరసనగా గురువారం వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు ప్రధాన ద్వారం నిరసన తెలిపి కోర్టు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ న్యాయవాదిపై దాడికి పాల్పడిన పోలీసులను ప్రభుత్వం సస్పెండ్ చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణరెడ్డి, నాగుల సత్యనారాయణ నేరెళ్ల తిరుమల గౌడ్, రేగుల దేవేందర్,పొత్తూరు అనిల్ కుమార్,విద్యాసాగర్ రావు పురుషోత్తం, పిట్టల మనోహర్, కటకం జనార్ధన్, గోపికృష్ణ, వెంట రాజు, పర్లపెల్లి అంజయ్య, బొజ్జ మహేందర్, మహిళ న్యాయవాదులు తదితరులున్నారు.


# జిల్లా ఫాస్ట్ ట్రాక్, ఫోక్సో కోర్టు న్యాయమూర్తిని కలిసిన బార్ కార్యవర్గం



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఫాస్ట్ ట్రాక్, ఫోక్సో కోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొంది బాధ్యతలు చేపట్టిన రాధిక జైస్వాల్ ను గురువారం వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో కార్యవర్గం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, రాజన్న లడ్డు ప్రసాదాన్ని అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, కటకం జనార్ధన్, నాగుల సంపత్ కుమార్, బొజ్జ మహేందర్, గుజ్జే మనోహర్, రాజశేఖర్, గుడిపల్లి మహేష్ కుమార్, మహిళా న్యాయవాదులు జక్కుల పద్మ, అన్నపూర్ణ ఉన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి నాయకులు

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 13**



భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఈటల రాజేందర్ ముఖ్య అనుచరులు వీణవంక మాజీ సింగల్ విండో చైర్మన్ పెద్ది మల్లారెడ్డి కూతురు డా,,సుప్రియ - డా,,ఆదిత్య కిషోర్ వివాహం బుధవారం కరీంనగర్ లోని కొండ సత్యలక్ష్మి గార్డెన్ లో జరిగింది. జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ బీజేపీ నాయకుడు పెరవేన రమేష్ కుమారుడు అఖిల్ - దివ్య వివాహం జమ్మికుంట లోని యంపిఆర్ గార్డెన్ లో జరిగింది. ఈ నూతన వధూవరులను బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు,హుజురాబాద్ నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి,జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్,ఇల్లందకుంట మండల మాజీ బీజేపీ అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, ఈటల రాజేందర్ పిఎ ఎదులాపురం నరేందర్,,బీజేపీ నాయకులు కొమ్ము అశోక్,బొంతల అమరేందర్ తదితరులు ఆశీర్వదించారు.

# పిల్లలకు చదువుతో పాటు ఆటలు ఎంతో అవసరం

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- శ్రీ చైతన్య స్కూల్లో స్పోర్ట్స్ మేట్ వేడుకలు
- ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్





**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
పిల్లలకు చదువుతో పాటు ఆటలు ఎంతో అవసరమని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం వేములవాడ పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్లో డాక్టర్ బి.ఎస్ రావు జ్ఞాపకార్థం పిల్లలకి స్పోర్ట్స్ మేట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు శ్రీనివాస్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి స్పోర్ట్స్ మేట్ ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వల్ల పిల్లల్లో మానసిక,శారీరక దృఢత్వం ఏర్పడుతుందని, పిల్లలు ఆహారం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకునే విధంగా తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, కరీంనగర్ శ్రీ చైతన్య ఏజీఎం ముద్రకోల రాజు, అకాడమిక్ కోఆర్డినేటర్స్ ప్రవీణ్, మమతా రెడ్డి, మిర్యాల మమత, ప్రిన్సిపాల్ సుదేష్ కుమారి, లీలావతి, ఇన్చార్జులు అంజయ్య, అరుణ్, రజిత, ప్రవళిక, యశస్విని, హరీష, పిఈటిలు సుధాకర్, తిరుపతి, మారుతి, కవిత , అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆకునూరి సుధీర్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అందెశ్రీకి ఘనంగా నివాళులు అర్పించిన కళా సంఘాల సమాఖ్య

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 13:**




సహజ కవి, ప్రజావాగ్గేయ కళాకారులు, తెలంగాణ ఉద్యమ కళాకారులు, కవి, రచయిత, గాయకులు, డాక్టర్ అందెశ్రీ సంతాప సభను గురువారం గోదావరిఖని కళా సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో సింగరేణి ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం స్ఫూర్తి భవన్ లో నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించారు. కళా సంఘాల అధ్యక్షులు కనకం రమణయ్య మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి ఎంతో అద్భుతమైన గీతాలను రచించి ప్రజలలో చైతన్యాన్ని రగిలించిన ఉద్యమ కళాకారులు అందెశ్రీ.. ఇవే కాకుండ ఎన్నో సామాజిక చైతన్య గీతాలను, జానపద గీతాలను, కవిత రచనలను రచించారని, వారి మరణం కళారంగానికి తెలంగాణ కళాకారులకు తీరనిలోటని వారు విషాదన్ని వెలిబుచ్చారు. సంతాప సభలో ఆయన యొక్క గీతాలను ఆలపించి గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గోదావరి కళా సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి మాదరి వాసు, సలహాదారులు కాసి పాక రాజమౌళి, సీనియర్ కళాకారులు రేణిగుంట రాజమౌళి, లేల్లెల వెంకటేశ్వరరావు, అట్ల జగ్గయ్య, దుర్గం రాజేశ్వరరావు, నాగుల శ్రీనివాస్, నూకల మొండి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం నియోజకవర్గం అభివృద్ధి చేయడమే నాధ్యేయం

- జనగామ త్వరలో మూడు కోట్లతో పనులు
- ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజ్ ఠాకూర్



ఎవరు ఎన్ని కుట్రలు చేసినా రామగుండం నియోజకవర్గం అభివృద్ధి చేయడమే నాధ్యేయం అని ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ జనగామలో రూ.45 లక్షల వ్యయంతో బీటీ రోడ్ పనులను ప్రారంభించారు. అలాగే జనగామ ప్రాంత అభివృద్ధి దిశగా సుమారు రూ.3 కోట్లతో రోడ్ వెడల్పు పనులను కూడా త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు జనగామ శివ, జనగామ నారాయణ, నడిపెల్లి కృపాకర్ రావు, జువ్వాడి విజయ రావు, తూడి మంగ, కంది మురళి, ఆరేళ్ల వెంకట్, ముత్యాల రమేష్, బొడ్డు చంద్రయ్య, మల్లెపెల్లి రాజ్యం, ఆడబత్తుల మల్లేష్, బొడ్డు వెంకట, బద్రి, ప్రశాంత్, గుండెబోయిన నరసయ్య, గుండెబోయిన మల్లయ్య, నీలం రామన్న, నీలం సంజీవ్, అధికారులు, గ్రామస్తులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థుల కళాశాల సమయంలో బస్స సౌకర్యంగా కల్పించాలి..

- ఆల్ ఇండియా స్టూడెంట్ బ్లాక్ జిల్లా కార్యదర్శి ఈర్ల రాంచెందర్ డిమాండ్



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 13:**
పెద్దపల్లి జిల్లా కేంద్రం నుంచి వెన్నంపల్లి మీదుగా కాల్వ శ్రీరాంపూర్ మండలం వరకు విద్యార్థులకు కళాశాల సమయంలో బస్స సౌకర్యంగా కల్పించాలని ఆల్ ఇండియా స్టూడెంట్ బ్లాక్ జిల్లా కార్యదర్శి ఈర్ల రాంచెందర్ గోదావరిఖని డిపో మేనేజర్ నీ వినతిపత్రం ద్వారా కోరారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని బస్సు సౌకర్యం కల్పించాలని, పనులకు వేళ్ళే వారు ఇదే సమయంలో ప్రయాణం చేయడం వల్ల బస్ ఓవర్ లోడ్ తో ప్రయాణం చేయడం జరుగుతుందని, .ఏదైనా ప్రమాదం సంభవిస్తే ఎవరు బాధ్యులు అని వారికి తెలిపారు. అదనంగా ఒక బస్సు ను కేటాయించి నడిపించాలని వారిని కోరారు. డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించి సమస్యను త్వరలో పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు.

తెలుగు-వెలుగు

శుక్రవారం నవంబర్ 14 2025

# విద్యుత్ ఉత్పత్తి, సామాజిక సేవ, ఉద్యోగుల సంక్షేమం

**- 48వ వసంతంలోకి రామగుండం ఎన్టిపిసి**

**తెలుగు వెలుగు ప్రతినిధి, జ్యోతినగర్(రామగుండం), నవంబర్ 13:** భారతావనికి వెలుగులు పంచుతున్న రామగుండంలోని ఎన్టీపీసీ ప్రాజెక్ట్ శుక్రవారంతో 48వ వసంతంలోకి అడుగిడుతోంది. రామగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్లో 2,600, తెలంగాణ స్టేజీ-1లో 1,600, ఫ్లోటింగ్ సోలార్ యూనిట్లో 100, గ్రౌండ్ మౌంటెడ్ సోలార్ ప్రాజెక్టులో 10.. ఇలా మొత్తంగా 4,310 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తోంది. ఐఎస్వో-14001 సర్టిఫికెట్ పొంది 'సూపర్ థర్మల్ పవర్ స్టేషన్'గా రూపాంతరం చెందింది. అప్పటి ప్రధాని మొరార్జీ దేశాయ్ 14 నవంబర్ 1978న రామగుండం ఎన్టీపీసీ ప్రాజెక్టుకు పునాది రాయి వేశారు.





**పర్యావరణ పరిరక్షణకు..**

విద్యుత్ ఉత్పత్తితోపాటు పర్యావరణ పరిరక్షణ లోనూ ఎన్టీపీసీ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. 2019-20లో జిల్లాలో 90,000కు పైగా మొక్కలు నాటించింది. 53 రకాల మొక్కలతో మియావాకి విధానం ద్వారా నాలుగు స్టేజీల్లో 30,262 మొక్కలు నాటించి జిల్లాకే ఆదర్శంగా నిలిచింది.

**బూడిద వినియోగంలోనూ..**

విద్యుత్ తయారీ సందర్భంగా విడుదలయ్యే వ్యర్థ బూడిదను ఎన్టీపీసీ సెనోస్ఫియర్ సేకరణ, విక్రయాలు చేయడం ప్రారంభించింది. ఇటీవల నిర్మిం చిన సిమెంట్ ఫ్రీ ఫ్లైయాష్ బేస్డ్ జియో పాలిమర్ రోడ్డును అతితక్కువ కర్బన ఉద్గారం, తక్కువ నీటి వినియోగంతో చేపట్టింది. ఈ ప్రాజెక్టు బూడిద వినియోగం వైపు కొత్త కోణాన్ని ఆవిష్కరించింది.

**నీటి సంరక్షణలోనూ అగ్రగామి..**

ప్రవహించే నీటిని రీసైకిల్ చేయడంతోపాటు యాష్ హ్యాండ్లింగ్ కోసం వినియోగించే నీటిని రీసైకిల్ చేస్తూ హార్టికల్చర్ ప్రయోజనం కోసం ఉపయోగిస్తున్నారు. ఇటీవల జీరో లిక్విడ్ డిశ్చార్జ్ ప్రాజెక్టు ఏర్పాటు కాగా.. రిమోట్ ఉపయోగించి వైర్ లెస్ వాటర్ వినియోగ డేటా పర్యవేక్షిస్తూ విద్యుత్ వెలుగుల్లో రామగుండంలోని ఎన్టీపీసీ ప్రాజెక్టు మొదటి ప్లాంట్ రికార్డు కెక్కింది. అంతేకాదు.. ఉద్యోగుల ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక దృష్టి సారించింది. సామాజిక సేవా బాధ్యతగా సీఎస్సార్ ని ధులతో ఎన్టీపీసీ ప్రభావిత, సమీప ప్రాంతాల అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి పాటుపడుతోంది. యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చుతోంది.

**సోలార్ పవర్ ఉత్పత్తిలోకి..**

రామగుండం ఎన్టీపీసీ 13 డిసెంబర్ 2013న గ్రౌండ్ మౌంటెడ్ పద్ధతిన పది మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ పీవీ ప్లాంట్ ప్రారంభించింది. మనదేశంలోనే 100 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ పీవీ ప్రాజెక్ట్ (మన దేశంలోనే అతి పెద్దది)ను తన రిజర్వాయర్లో ఏర్పాటు చేసి రికార్డుకెక్కింది.

**పర్యావరణ అనుమతి..**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన సందర్భంగా తెలంగాణలో 4 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. ఈమేరకు తొలుత స్టేజీ-1లో ఒక్కోటి 800 మెగావాట్ల సామర్థ్యం గల రెండు యూనిట్లు నిర్మించింది. ఇందులోంచి 85 శాతం విద్యుత్తును తెలంగాణకు అందస్తోంది. స్టేజీ-2లో ఒక్కోటి 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన మూడు యూనిట్ల ప్రాజెక్టు నిర్మాణానికి ఇటీవల పర్యావరణ అనుమతులు లభించాయి. వీటికితోడు విద్యుత్ ఉత్పత్తిలో ఐదు ప్రతిష్టాత్మక టస్కర్ జాతీయ అవార్డులు అందుకుంది. హిందీ భాషను ప్రోత్సహించడంలో 2023-24(రాజ్ భాషా వర్గం) స్వర్ణ శక్తి అవార్డు లభించింది. సీఐఐ ఎక్సలెంట్ ఎనర్జీ ఎఫిషియెన్సీ ప్లాంట్ అవార్డు -2025 అందుకుని ముందుకు సాగుతోంది.

## శాతవాహన యూనివర్సిటీ డిగ్రీ విద్యార్థుల మొదటి సెమిస్టర్ ఇంగ్లీష్ నోట్స్ ఆవిష్కరణ:

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 13**

జిల్లా కేంద్రంలోని వివేకానంద డిగ్రీ , పీజీ కళాశాలలో సీనియర్ ఆంగ్ల అధ్యాపకుడిగా , ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిగా పనిచేస్తున్న ధనపురి సాగర్ తయారుచేసిన డిగ్రీ 1వ సెమిస్టర్ 2025- 2026 నోట్స్ ను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. శ్రీనివాస్ ఆవిష్కరించినట్లు సాగర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ శాతవాహన యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ కళాశాలలో 1వ సెమిస్టర్ చదువుతున్న విద్యార్థులకు ఈ నోట్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని, సులభంగా అర్థం చేసుకొని పరీక్షలలో ఉత్తమ మార్కులు పొందుటకు దోహదం చేస్తుందని తెలిపారు. ఆంగ్ల అధ్యాపకుడు ధనపురి సాగర్ మాట్లాడుతూ తను తయారు చేసిన ఈ నోట్స్ సామాన్య విద్యార్థలకు సైతం అర్థమయ్యే విధంగా రూపొందించడం జరిగింది. అలాగే దూర ప్రాంత విద్యార్థులు ఈ నోట్స్ ను ఉచితంగా పొందాలంటే 8885549467 నెంబర్ కు వాట్సాప్ ద్వారా కోరితే వారికి పిడిఎఫ్ రూపం లో పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా సాగర్ ను కళాశాల కరస్పాండెంట్ వి ఆగం రావు ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్, ఏ సి ఓ బి సంపత్ కుమార్ ,ఏవో బి శ్రవణ్ కుమార్, కళాశాల వివిధ విభాగ అధిపతులు డాక్టర్ ఎండి సలీం , నాంపల్లి శ్రీనివాస్ , అధ్యాపకులు అభినందించారు.



## ఓసీపీ 3 సిహెచ్పిలో బొగ్గు క్వాలిటీ వారోత్సవాల నిర్వహణ

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 13:**



రామగుండం ఓసీపీ త్రీ సిహెచ్పిలో నాణ్యత వారోత్సవాల సందర్భంగా సిహెచ్పి ఎస్ఈ ఏవి శ్రీనివాస్. క్వాలిటీ మేనేజర్ సుభాష్ జెండా ఆవిష్కరణ చేసి ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. నాణ్యమైన బొగ్గును వినియోదారులకు సరఫరా చేయాలని కింది స్థాయి ఉద్యోగి నుంచి పై స్థాయి వరకు ప్రతి ఒక్కరూ క్వాలిటీ బొగ్గుని వినియోగదారులకు సరఫరా చేయాలని కోరారు. బొగ్గులో షెల్ బండ ఐరన్ తదితర వస్తువులను తొలగించాలని కోల్ బెంచిలను శుభ్రం చేసే క్రమంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఎస్పి అధికారులు ప్రదీప్, చరణ్, ఫిట్ సెక్రటరీ సేగ్గం శంకర్, క్వాలిటీ కెమిస్ట్ లు రమణాచారి, వెంకటేశ్వర్లు, చెల్పూరి సతీష్, అల్లి రమేష్, ప్రణయ్, భాస్కర్, ఎస్.వెంకన్న, జె.శ్రీనివాస్, ఏ.కోటీశ్వరులు, ఎస్.రాజ్ కుమార్, ఆర్.తిరుపతి, జి.రాజశేఖర్ వెంకటస్వామి, రాజేశ్వరరావు, విజయ్, అధిక సంఖ్యలో సీఎస్పీ ఉద్యోగులు కార్మికులు పాల్గొన్నారు.

## దస్తగిరి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 13:** ఇటీవల మరణించిన గోదావరిఖని ప్రెస్ క్లబ్ ఇంచార్జి దస్తగిరి కుటుంబ సభ్యులను వారి నివాసంలో రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పరామర్శించారు. దస్తగిరి మరణం పట్ల ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులను ఆత్మీయంగా ఆదరిస్తూ ధైర్యం చెప్పారు. ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రెస్ క్లబ్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మేము గుళ్ళు గోపురాల వైభవాలకు వ్యతిరేకం కాము..

**- అధికారి చేసిన తప్పిదానికి బాధ్యత వహించి పునర్నిర్మాణం చేస్తున్నాం**
**- సంబంధిత అధికారులను కూడా మందలించా**
**- ఖని పట్టణాన్ని ఆధ్యాత్మిక నగర్ గా తీర్చిదిద్దుతా..**
**- పట్టణాన్ని అద్భుతమైన నగరంగా టెంపుల్ టౌన్ గా ఆధ్యాత్మిక భక్తికి నిలియంగా తీర్చిదిద్దుతా**
**- విలేకరులతో రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎంఎస్ రాజ్ ఠాకూర్...**

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 13:**




మేము గుళ్ళు గోపురాల వైభవాలకు వ్యతిరేకం కామని రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎంఎస్ రాజ్ ఠాకూర్ స్పష్టం చేశారు. గోదావరిఖనిలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రామగుండం కార్పొరేషన్ గోదావరిఖని పట్టణాన్ని రాబోయే రోజుల్లో ఆధ్యాత్మిక భక్తి కేంద్ర నగరంగా టెంపుల్ టౌన్ గా అద్భుతమైన నగరంగా తీర్చి దిద్దుతానని ఎవరు ఎన్ని విమర్శలు చేసినా వెనుకాడే సమస్య లేదని స్పష్టం చేశారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలో 46 పోచమ్మ, మైసమ్మ, వేల్పులమ్మ గుళ్లను కూలగొట్టించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి భక్తి విశ్వాసాలను పూర్తిగా తుంగలో తొక్కి ఎమ్మెల్యే తన అనుచరులు ఈ పాపాలను చేశారని విమర్శిస్తున్న ప్రజలకు నేను ఒకటే చెబుతున్నా .... రోడ్డు వెడల్పు కార్యక్రమాల్లో డివైడర్ల దగ్గర ఉన్న చిన్న గుళ్లను మాత్రమే తొలగించి మళ్లీ నిర్మాణం చేయాలని ఆదేశాలు ఉన్నప్పటికీ.. కొందరు అధికారులు మితిమీరిన స్వేచ్ఛతో ఈ పనులు చేయించారు.. ఇది అధికారుల తప్పినమే గాని శాసనసభ్యుడిగా నా తప్పు కాదని, నా పార్టీ తప్పు కాదని చెప్పారు. నేను గుడులు, గోపురాలకు వాటి నిర్మాణాలకు వ్యతిరేకిని అయితే... ఎందుకు రామగుండం నియోజకవర్గ పరిధిలో రెండు మండలాలలో కార్పొరేషన్ పరిధిలో కోట్ల రూపాయల వ్యయంతో గుళ్ళు గోపురాలను ఎందుకు నిర్మిస్తానని ఆయన ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. హిందూ ధర్మాన్ని అన్ని మతాల ధర్మాన్ని కాపాడుతూ ఆధ్యాత్మిక భావాలకు అనుగుణంగా అన్ని గ్రామాలలో పట్టణాలలో దేవాలయాలు నిర్మాణం చేయుటకు ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించి నిర్మాణ పనులు చేపట్టామని ఇది ఒకసారి ప్రతిపక్షాలు తెలుసుకోవాలని సూచించారు. రామగుండం కార్పొరేషన్ చుట్టూ ఒకవైపు జనగామ ఒకవైపు సుందిళ్ల మరోవైపు రాముని గుండాలు, అలాగే 350 ఫీట్లతో భారీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన, అలాగే పాలకుర్తి అంతర్గా మండలాలలోని గ్రామాలలో వేమునూరు, గుడిపల్లి, పాలకుర్తి, పెద్దంపేట, ఎల్లంపల్లి, లాంటి అనేక గ్రామాల్లో హిందూ దేవాలయాలకు, క్రైస్తవ చర్చిలకు, ముస్లిం మసీదుల నిర్మాణాల కోసం కోట్ల రూపాయలు మంజూరు చేయించిన ఘనత ఎమ్మెల్యేగా నాకే దక్కిందని అన్నారు. అలాగే కోదండ రామాలయంలో గోపురం నిర్మాణాని మసీద్ గోడ నిర్మాణాన్ని కోటి రూపాయలు, క్రిస్టియన్ చర్చిలకు స్థలాన్ని, అలాగే స్మశాన వాటిక పూర్తిస్థాయిలో తీర్చిదిద్దడానికి ప్రణాళికలు పంపామని, త్వరలో వాటి పనులు కూడా ప్రారంభమవుతాయని కూడా తెలిపారు. ప్రధానంగా జనవరి 2026న గోదావరి నది ఒడ్డున జరిగే మినీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాటుకు ఐదున్నర కోట్ల వ్యయంతో శాశ్వత ప్రాతిపదికన సమ్మక్క సారలక్క తల్లి, పైడిత రాజు, గోవిందరాజు గద్దెలను శాశ్వత ప్రాతిపదిక నిర్మాణం చేస్తున్నామని, మేడారంను తలపించే విధంగా ఇక్కడ ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. అలాగే ఎంత ప్రళయం వచ్చినా.. ఎన్ని వరదలు వచ్చినా.. ఎంత బ్యాంకు వాటర్ నిండిన.. ఎలాంటి ఇబ్బందులు భక్తులకు కలగకుండా ఉండేందుకు పూర్తిస్థాయి బృహత్తర కార్యక్రమాలని చేపడుతున్నామని, ఇందుకు సింగరేణి సంస్థ మూడున్నర కోట్ల రూపాయలు ఇచ్చిందని, ఎన్టిపిసి యాజమాన్యం వారికి అప్పగించిన పనులు చేస్తున్నాయని, ఒక ఆర్ఎఫ్సిఎల్ మాత్రం ఎలాంటి స్పందన చూపడం లేదంటూ తెలిపారు. దేవాలయాలు, మసీదులు, చర్చిలు, చిన్న చిన్న గుళ్లను నిర్మాణం చేసుకోవడం కొరకు వచ్చిన వారికి పూర్తిగా ఆర్థిక సహాయం.. నా సహాయం అందిస్తూ ఉంటే రోడ్ల మీద ఉన్న గుడులను అన్నిటిని కూలగొట్టించి పట్టించుకోకుండా ఎలాంటి ప్రకటనలు చేయకుండా ప్రజలను అవమానపరుస్తున్నారని అనేటువంటి ప్రతిపక్షాలకు, వ్యతిరేకులకు ఇది సవాలుగా విసురుతున్నానని.. ఇది ఈ ప్రాంతాన్ని టెంపుల్ టౌన్ గా ఆధ్యాత్మిక భక్తి చూడగానే ప్రజల్లో వచ్చేలా నిర్మాణం చేసి చూపిస్తానని ఆయన ప్రతిపక్షాలకు మిడిమిడి జ్ఞానంతో మాట్లాడుతున్న వారందరికీ సవాల్ విసిరారు. త్వరలో చేసి చూపిస్తా.. పట్టణాన్ని తీర్చిదిద్దుతా.. ప్రజలందరితో మన్ననలు పొందుతా.. ఇది ఎమ్మెల్యేగా నా బాధ్యత అంటూ.. దీనిపైన ఎవరు ఎలాంటి ఆపోహాలు పడవద్దని.. ఎవరు ఏం చెప్పినా వినవద్దని.. మీకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో రాష్ట్రంలోనే నేను మొట్టమొదటి వ్యక్తిగా మీకు హామీ ఇస్తున్నానని ఎమ్మెల్యే ఈ ప్రాంత ప్రజలకు తెలిపారు.

## ఓయూ నుంచి డాక్టరేట్ పొందిన చుక్కలతను సన్మానించిన బిజెపి రాష్ట్ర నేతలు పుల్లెల పవన్, సొల్లు అజయ్ వర్మ.

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 13**



కరీంనగర్ పట్టణం ఉస్మాన్ పుర కు చెందిన చుక్క నరసయ్య పోచమ్మ , దంపతుల కూతురు చుక్కలత ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పొందిన సందర్భంగా తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ ,డాక్టర్ పుల్లెల పవన్ లు గురువారం రోజున ఆమెను ఘనంగా సన్మానించారు. ఉస్మానియా యూనివర్సిటీ సోషియాలజీ విభాగం నుంచి ప్రొఫెసర్ సునంద పాండే పర్యవేక్షణలో రీసెర్చ్ స్కాలర్స్ ఆస్పిరేషన్స్, జాబ్ అపోర్చునిటీస్ అండ్ ఎడ్యుకేషనల్ వేస్టేజీ- ఏ కంపరేటివ్ స్టడీ ఆఫ్ సెలెక్టెడ్ యూనివర్సిటీస్ ఇన్ ఇండియా అనే అంశంపై పరిశోధన పూర్తి చేసినందుకు గాను చుక్క లతకు ఓయూ పరీక్షల విభాగం డాక్టరేటును ప్రకటించింది. కరీంనగర్ ఉస్మాన్ పుర కు చెందిన చుక్క లత తండ్రి బాల్యంలోనే మృతి చెందారు. తల్లి పోచమ్మ స్వీపర్ గా పనిచేస్తూ లత ను పోషిస్తూ చదివించింది. తన తల్లి ఆశయం తో పాటు తన ఆకాంక్షల మేరకు చుక్క లత చిన్ననాటి నుంచి ఇష్టంతో కష్టపడి చదువుతూ నాలుగు పీజీ కోర్సులతోపాటు ఒక బిఈడి కోర్సును పూర్తి చేసి ఓయూ సోషియాలజీ విభాగం నుంచి పీహెచ్డీ కోర్సును కూడా పూర్తిచేసి డాక్టరేట్ ను సాధించింది. పీహెచ్డీ కోర్స్ చేస్తున్న క్రమంలోనే తన తల్లి క్యాన్సర్ బారిన పడి మరణించింది. అయినప్పటికీ అధైర్య పడకుండా మొక్కవోని దీక్షతో పరిశోధన పూర్తిచేసి చుక్క లత డాక్టరేట్ ను పొందింది. తన పరిశోధనకు సహకరించిన ఓయూ సోషియాలజీ విభాగం అధ్యాపకులు, ఇతర మిత్రులకు చుక్కలత కృతజ్ఞతలు తెలిపారు. తన డాక్టరేట్ ను తల్లిదండ్రులైన చుక్క నరసయ్య పోచమ్మలకు అంకితం ఇస్తున్నట్లు డాక్టర్ లత తెలిపారు.

## జూదంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి - నలుగురు అరెస్ట్

**- జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్**

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి నవంబర్ 13**



జిల్లా ఎస్పీ డి.వి. నవంబర్ 13(శ్రీనివాసరావు, ఐపీఎస్ ఆదేశాల మేరకు, గురువారం నాడు టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ శ్రీ రాజశేఖర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి నమ్మదగిన సమాచారం ఆధారంగా కుల్చారం మండలం యెనగండ్ల గ్రామ పరిధిలోని అమ్మొరు ఆలయం వెనుక జూదం ఆడుతున్న వ్యక్తులపై దాడినిర్వహించారు. ఈ దాడిలో నలుగురు వ్యక్తులను పట్టుకొని, వారివద్ద నుండి రూ. 16,712/- నగదు, 4 మొబైల్ ఫోన్లు మరియు 52 ఆట ముక్కలు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన వస్తువులు పట్టుబడిన నలుగురు జూదగాళ్లను కుల్చారం పోలీస్ స్టేషన్కు అప్పగించి, తదుపరి చట్టపరమైన చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ మాట్లాడుతూ - జిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పేకాట, బెట్టింగ్ వంటి కార్యకలాపాల వలన ఎన్నో కుటుంబాలు నష్టపోతున్నాయని, ముఖ్యంగా యువత తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆలోచనలతో చెడు మార్గాలను ఎంచుకుంటున్నారని పేర్కొన్నారు. కష్టపడానీదే ఏదీ ఊరికే రాదని, ప్రజలు కూడా ఇలాంటి సమాచారాన్ని వెంటనే పోలీసులకు అందించి సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు

# ఫెడరేషన్ ద్రోహి బసవపున్నయ్య...

- సంఘం నుంచి శాశ్వత బహిష్కరణ
- 15న రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం



**తెలుగు వెలుగు హైదరాబాద్, నవంబర్ 13:** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ లో అనేక అక్రమాలకు అప్రజాస్వామిక చర్యలకు పాల్పడుతున్న ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య సంఘ ద్రోహి అని, అతనిని ఫెడరేషన్ యూనియన్ నుంచి శాశ్వతంగా బహిష్కరిస్తున్నట్లు పలువురు ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు, వ్యవస్థాపక సభ్యులు ప్రకటించారు. గురువారం హైదరాబాద్ లో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన జరిగిన అత్యవసర సమావేశంలో ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయకుమార్, వల్లాల జగన్, రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు,కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడితాడి బాపురావు,సీనియర్ జర్నలిస్టులు, వ్యవస్థాపక సభ్యులు ఎం.యాదగిరి, కే. సారంగపాణి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అశోక్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడినైన మామిడి సోమయ్యతో పాటు మరో నలుగురు సీనియర్ నాయకులు, వ్యవస్థాపక సభ్యులను సంఘం నుంచి బహిష్కరించినట్లు బసవపున్నయ్య ప్రకటించడాన్ని సమావేశం తీవ్రంగా ఖండించింది. రాష్ట్ర కార్యవర్గం జరగకుండానే జరిగినట్లు అబద్ధపు వార్తలు సృష్టించి ప్రకటన చేయటం హాస్యాస్పదమని, బైలా ప్రకారం సంఘం అధ్యక్షుడిని, ఇతర ఆఫీస్ బేరర్లను బహిష్కరించేందుకు కార్యవర్గానికి గానీ, సంఘ ప్రధాన కార్యదర్శికి గానీ ఎటువంటి హక్కు లేదని సమావేశంలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు. సంఘం రాష్ట్ర కమిటీ కాలపరిమితి ముగిసిందని,కొత్త కమిటీని ఎన్నుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయకుండా, విస్తృత సమావేశం ఏర్పాటు చేయాలన్న అధ్యక్షుడి విజ్ఞప్తిని పట్టించుకోకుండా తన పదవిని కాపాడుకునేందుకు బసవ పున్నయ్య అడ్డదారులు తొక్కుతున్నారని ధ్వజమెత్తారు.

దీనిపై ఇప్పటికే ఆయనకు లీగల్ నోటీస్ కూడా జారీ చేయటంతో పాటు లీగల్ నోటీసు సంబంధించి పబ్లిక్ నోటీస్ కూడా వార్తాపత్రికల్లో ప్రచురించడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో బెంబేలెత్తి పోయిన బసపున్నయ్య హడావిడిగా ఈ ప్రకటన జారీ చేశారని అన్నారు. ఇది చెల్లదని, ఒకవేళ సంఘంలో జరుగుతున్న పరిణామాలకు ఆయన సమాధానం చెప్పదలుచుకుంటే లీగల్ నోటిస్ కు సమాధానమిచ్చి లేబర్ కమిషనర్ కు తెలియజేసి, తన వాదనను వినిపించాలని అన్నారు. సంఘం ఎవరిదో... దాంట్లో ఎవరికి ఏమేమి హక్కులున్నాయో...వాటిని సాధించుకోవచ్చని, అది చేయకుండా మతిభ్రమించి... సంఘం కోసం, జర్నలిస్టుల హక్కుల కోసం కృషి చేస్తున్న నాయకులను,బహిష్కరిస్తున్నామని ప్రకటించడం దుర్మార్గమని అన్నారు. మహాసభ నిర్వహించే గడువు దాటిపోయి సంవత్సరం అవుతున్నా, తర్వాత కూడా మహాసభ నిర్వహించకుండా కాలయాపన చేస్తూ, అతనే సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డాడని ఆరోపించారు. సంఘ వ్యతిరేక కార్యక్రమాలకు పునాదులు వేసి, సమావేశాలు నిర్వహించకుండా, బాధ్యత రహితంగా ప్రవర్తిస్తూ, అధ్యక్షునితో ఏ విధమైన సంబంధాలు లేకుండా, మాట్లాడకుండా, శత్రువుగా తయారై... ఈ అక్రమ చర్యలకు పాల్పడుతున్నాడని అన్నారు. సంఘం ఆర్థిక లావాదేవీల విషయంలో పదేళ్లుగా బసవపున్నయ్య అనేక అక్రమాలకు పాల్పడి సభ్యులకు లెక్కలు చెప్పకుండా నిధుల దుర్వినియోగానికి పాల్పడిందే కాకుండా ప్రత్యారోపణలు చేస్తూ మొండిగా, మూర?ంగా వ్యవహరిస్తున్నాడని మండిపడ్డారు. అంతేకాకుండా సంఘాన్ని బలోపేతం చేయకుడా, కార్యక్రమాలు నిర్వహించకుండా సంఘాన్ని కుంటుపరిచాడని అన్నారు. సంఘం విచ్ఛిన్నం కావడానికి బాధ్యుడు బసవపున్నయ్యనే అని, ఆయనపై చర్యలు తీసుకునేందుకు, సంఘం బాధ్యతల నుండి తప్పించేందుకు సభ్యులంతా ఆలోచిస్తున్న తరుణంలో ఈ చర్యలకు పాల్పడి సంఘాన్ని ఆబాసు పాలు చేయడానికి పూనుకున్నాడని అన్నారు. రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం నిర్వహించాలని అధ్యక్షుడు చేసిన విజ్ఞప్తిని, లిఖిత పూర్వకంగా పంపిన నోటీసులను ఖాతరు చేయకుండా, ఎటువంటి సమాధానం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించాడని అన్నారు. ఇది చాలా పెద్ద తప్పిదమని, ఫెడరేషన్ లో 18 ఏళ్ళు ప్రజాశక్తి, నవతెలంగాణ పత్రిక ప్రతినిధిగా బసవపున్నయ్యకు పెద్ద పీట వేసామని గుర్తుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అధ్యక్షులుగా, తెలంగాణలో ప్రధాన కార్యదర్శి గా, రాష్ట్ర అక్రిడిటేషన్ కమిటీ సభ్యులుగా అతనికి అవకాశం ఇచ్చామని అన్నారు. 18 ఏళు ్ళ సభ్యులను మోసం చేశాడని, సంఘంలో ఏ ఒక్క జర్నలిస్టుకు న్యాయం చేయలేదని అన్నారు. గత రాష్ట్ర మహాసభలో ప్రజాస్వామ్య బద్ధంగా ఫెడరేషన్ కు ఎన్నికలు జరగాలని కోరినా వినకుండా దుర్మార్గంగా వ్యవహరించాడని అన్నారు.18 ఏళ్ళ పదవీ కాలంలో "తొండ ముదిరి ఊసరవెల్లి" అయినట్లు అధికార దాహం పట్టుకుని, ఫెడరేషన్ ను నిర్మాణం చేసిన వారి మీద గర్జించడం ప్రారంభించడని అన్నారు. చివరికి రాష్ట్ర కమిటీని తనే రాసుకునే స్థాయికి ఎదిగాడని మండిపడ్డారు. రెండు సంవత్సరాలకు ఒకసారి జరగాల్సిన రాష్ట్ర మహాసభలను గడిచిన పదకొండేళ్ళలో కేవలం ఒక సారి మాత్రమే మహాసభను నిర్వహించాడని చెప్పారు.

అప్రాజస్వామికంగా వ్యవహరిస్తున్న పున్నయ్య... టిడబ్ల్యూజేఎఫ్ కు సేవకుడుగా కాకుండా, పెత్తనం చేసే వ్యక్తిగా వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. ఆయన వ్యవహారం, పనితీరుపై పలుమార్లు ఆయన పనిచేస్తున్న సంస్థ అధిపతులకు, పెద్దలకు కూడా వివరిస్తూ లిఖితపూర్వకంగా తెలియజేసినప్పటికీ ఏ విధమైన మార్పు రాలేదని అన్నారు. ఈ గందరగోళ పరిస్థితుల పట్ల సంఘం సభ్యులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని, దీనిపై ఇప్పటికే చర్చించేందుకు విస్తృతస్థాయి సమావేశం ఈనెల 15వ తేదీన హైదరాబాద్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అన్ని విషయాలపై చర్చించి తగిన నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని అన్నారు. సంఘం కార్యకలాపాలను ముందుకు తీసుకుపోయేందుకు మహాసభలు జరగని జిల్లాల్లో మహాసభలు జరపడం జరుగుతుందన్నారు. అదే విధంగా సంఘాన్ని విచ్ఛినం చేస్తూ, తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, వల్లాల జగన్, రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, రాష్ట్ర వ్యవస్థాపక సభ్యులు యాదగిరి, సీనియర్ జర్నలిస్టు సారంగపాణి, కరీంనగర్ జిల్లా కార్యదర్శి బాపురావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేసిన పి.ఎస్.కె ఫౌండేషన్.....

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 13**

- జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో నిరుపేద విద్యార్థులకు పి.ఎస్.కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్యాగులు పంపిణీ..
-ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జమ్మికుంట టౌన్ ఎస్ఐ.
- పి ఎస్ కే ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశం నిరుపేద కుటుంబాల ఆదుకోవడమే..
- ఇప్పటివరకు 10000 కు పైగా కటిక నిరుపేద కుటుంబాల కడుపు నింపిన పి.ఎస్.కే ఫౌండేషన్.
- పి ఎస్ కే ఫౌండేషన్ చైర్మన్ పొనగంటి సాత్విక్ పటేల్ ...







కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం లో పి.ఏ.సి.ఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ పేరుపై పిఎస్కే ఫౌండేషన్ నిర్మించి ఎంతోమంది నిరుపేద కుటుంబాల ఆకలిని తీరుస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలను జమ్మికుంట పట్టణంలో చేస్తుంది. పి.ఎస్.కె ఫౌండేషన్ చైర్మన్ పొనగంటి సాత్విక్ పటేల్ మీడియాతో మాట్లాడుతూ మా నాన్న పేరు పై ఫౌండేషన్ ఏర్పాటు చేయడం ఆ ఫౌండేషన్ మా నాన్న జన్మదినం సందర్భంగా ఎంతోమంది కటిక నిరుపేద కుటుంబాలకు బాసటగా నిలుస్తూ ఎంతోమంది ఆకలికి అలమటిస్తున్న పేద ప్రజల కడుపు నింపుతూ సామాన్య నిరుపేద కుటుంబాల విద్యార్థులకు అవసరమైన బ్యాగులు బుక్స్ అందిస్తూ సేవలు చేయడం చాలా ఆనందంగా ఉందని ఈరోజు జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేసే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జమ్మికుంట టౌన్ ఎస్ఐ ఆధ్వర్యంలో జరగడం చాలా సంతోషమని ఇకముందు ఎన్నో సేవా కార్యక్రమాలు మా పిఎస్కే ఫౌండేషన్ ద్వారా చేస్తామని కటిక నిరుపేద కుటుంబాల విద్యార్థులకు ఎలాంటి అవసరాలు ఉన్న మమ్ములను సంప్రదించాలని తెలిపారు. దాదాపు పిఎస్కే ఫౌండేషన్ స్థాపించినప్పటి నుంచి ఇప్పటివరకు పదివేల నిరుపేద కుటుంబాల ఆకలి తీర్చడం జరిగిందని ఇంకా ముందు ముందు పిఎస్ కే ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తామని హుజురాబాద్ నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న నాయకులు వ్యాపారవేత్తలు ఉద్యోగస్తులు మా పిఎస్కే ఫౌండేషన్ లో పాలు పంచుకోవాలని మీడియా ముఖంగా కోరారు.ఈ కార్యక్రమంలో పిఎస్కే ఫౌండేషన్ టీం సభ్యులు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు...

## మతిస్థిమితం లేని వ్యక్తి రైలు కింద పడి మృతి




**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట నవంబర్ 13**

మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పట్టణ పరిధిలోని వెంకటాపూర్ గ్రామనికి చెందిన అంగడి శంకర్ (50) రైలు కింద పడి హత్మహత్య బుధవారం నాడు సోదరి మనమరాలు ని భావనంపై కిందకి తోసేసి, భార్య పై కత్తి తో దాడి చేసిన శంకర్ మాతిస్థిమితం కోల్పోయి ఇలా ప్రవర్తిస్తున్నాడని కుటుంబ సభ్యులు తెలియజేశారు

## రిజిస్ట్రేషన్ లేని ప్రైవేట్ క్లినిక్ ను మూసివేయాలి డిప్యూటీ డిఎంహెచ్

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 13**





జమ్మికుంట పట్టణంలో సెరా లైఫ్ అనే పేరుతో నడుస్తున్న క్లినిక్ ను డాక్టర్ చందు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ హుజురాబాద్ ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది తనిఖీ లో భాగంగా ఎటువంటి రిజిస్ట్రేషన్ లేకుండా క్లినిక్ నడుపుతున్నారని చట్టపరంగా రిజిస్ట్రేషన్ చేసుకొని క్లినిక్ ను నడుపుకోవాలని రిజిస్ట్రేషన్ వచ్చే వరకు క్లినిక్ ను మూసివేయాలని క్లినిక్ ను నడుపుతున్న వ్యక్తికి సూచించారు,ప్రజలు ఎవరైనా అర్హత గల వైద్యులచే వైద్యం చేయించుకోవాలని అర్హత లేని వైద్యులచే వైద్యం చేసుకోవద్దని ప్రజలందరూ ప్రభుత్వ వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాజేందర్ రాజు సబ్ యూనిట్ ఆఫీసర్, సిబ్బంది నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యువతకు పోటీ పరీక్షల ఉచిత కోచింగ్ క్యాంపు -

- మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్



**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి నవంబర్ 13**

జిల్లా పోలీస్ కార్యాలయంలో ఒక ప్రకటనలో మాట్లాడుతూ, మెదక్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుపేద గ్రామీణ యువతకు వివిధ పోటీ పరీక్షల నిమిత్తం ప్రత్యేక ఉచిత కోచింగ్ క్యాంపు ఏర్పాటు చేయబడుతున్నట్లు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు.ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తున్న అభ్యర్థులకుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరైన మార్గదర్శకత్వం, శిక్షణ మానసిక ప్రేరణ అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టబడినదని ఎస్పీ పేర్కొన్నారు.ఈ కోచింగ్ క్యాంపులో అభ్యర్థులకు పోలీస్, ఆర్మీ, రైల్వే, బీఎస్ఎఫ్, సిఐఎస్ఎఫ్, ఎస్ఐ, కానిస్టేబుల్ ఇతర ప్రభుత్వ రంగ పోటీ పరీక్షలకు అవసరమైన పాఠ్యబోధన, ఫిజికల్ ట్రైనింగ్, మాక్ టెస్టులు, కౌన్సెలింగ్ ప్రేరణాత్మక సదస్సులు నిర్వహించబడతాయి. అనుభవజ్ఞులైన పోలీసు అధికారులు, ట్రైనర్లు అతిథి లెక్చరర్లు ఈ కోచింగ్‌లో భాగంగా పాల్గొంటారని తెలిపారు.జిల్లాలోని గ్రామీణ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ తెలిపారు. దరఖాస్తులు రేపటి నుండి ఈ నెల 19వ తేదీ వరకు స్వీకరించబడతాయని, ఎంపికైన అభ్యర్థుల కోసం శిక్షణ కార్యక్రమం ఈ నెల 20వ తేదీ నుండి ప్రారంభమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం ఒక ఇన్స్పెక్టర్ నిరంతర పర్యవేక్షణలో కొనసాగనుందని, అభ్యర్థులు క్రమశిక్షణ, కృషి పట్టుదలతో పాల్గొని తమ ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఎస్పీ సూచించారు. జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ యువత అభివృద్ధికి సామాజిక సేవకు అంకితభావంతో పనిచేస్తుందని తెలిపారు.

పోటీ పరీక్షల ద్వారా గ్రామీణ యువత ఎదుగుదలకు, ప్రభుత్వ సేవల్లో స్థానం సంపాదించడానికి ఈ కోచింగ్ క్యాంపు కీలక పాత్ర పోషిస్తుందని తెలియజేశారు వివరాల కోసం 8712529742"'7893924601ఈనెంబర్లకుసంపా దించవలసిందిగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ తెలిపారు తెలిపారు

## విజయవాడ నడిబొడ్డున దారుణం

### సూర్యారావు పేటలో భార్యను హత్య చేసిన భర్త

### హంతకుడు విజయ్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**తెలుగు వెలుగు విజయవాడ,నవంబర్13:** విజయవాడలో దారుణ ఘటన చోటుచేసుకుంది. భార్యను కత్తితో నరికి హత్య చేసిన భర్త స్థానికులను భయాందోళనలకు గురి చేశాడు. ఈ సంఘటన గురువారం ఉదయం

సూర్యారావు పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. అందిన సమాచారం ప్రకారం.. హత్యకు గురైన మహిళ సరస్వతీగా గుర్తించారు. ఆమె భర్త విజయ్ తో గత కొంతకాలంగా దాంపత్య జీవితం సజావుగా సాగడం లేదు. తరచూ చిన్నచిన్న విషయాలపై ఇద్దరి మధ్య వాగ్వాదాలు జరుగుతున్నాయని, ఇటీవల వీరిద్దరూ విడివిడిగా నివసిస్తున్నారని పోలీసులు తెలిపారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం విజయ్ కోపంతో భార్య ఉన్న చోటుకు వెళ్లి, కత్తితో ఆమెపై దాడి చేశాడు. ఈ ఘటనలో సరస్వతీ అక్కడికక్కడే మృతిచెందింది. హత్య అనంతరం కూడా విజయ్ కత్తితో వీరంగం సృష్టించాడని, స్థానికులు భయంతో దగ్గరికి రాలేకపోయారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఎవరైనా దగ్గరికి వస్తే చంపేస్తా అంటూ విజయ్ కేకలు వేయడంతో ప్రాంతం మొత్తం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తరువాత సమాచారంతో సంఘటనా స్థలానికి చేరుకున్న సూర్యారావు పేట పోలీసులు నిందితుడు విజయ్‌ను అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భార్యాభర్తల మధ్య కొనసాగుతున్న వ్యక్తిగత విభేదాలే ఈ హత్యకు కారణమని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## రైతు చెమటతో పండించిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయడం ప్రభుత్వ బాధ్యత

### - సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్





**తెలుగు వెలుగు, సంగారెడ్డి ప్రతినిధి:** ప్రతి రైతు చెమటతో పండించిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయడం ప్రభుత్వ బాధ్యత అని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. సంగారెడ్డి జిల్లా సదశివాపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేసి, చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని సూచించారు. అలాగే అకాల వర్షాలతో ఇబ్బంది పడుతున్న రైతులు, ఇంకా ఇబ్బంది పడకుండా కొనుగోలు కేంద్రాల్లో తగినంత గనులు, బరువులు, గోడౌన్ సౌకర్యాలు, తూకం పరికరాలు సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.ధాన్యం కొలత, రవాణా, నిల్వ, చెల్లింపుల ప్రక్రియలో పారదర్శకత తప్పనిసరిగా పాటించాలని, రైతులను ఎక్కడా ఇబ్బంది పెట్టకూడదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ధాన్యం చెల్లింపులు ఆలస్యం కాకుండా బ్యాంకులతో సమన్వయం చేయాలన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ దలారి వ్యవస్థ లేకుండా చేసి, ధాన్యం ఉత్పత్తులో దేశానికి ఆదర్శనంగా తెలంగాణ రాష్టాన్ని నిలిచిందన్నారు.ఆలస్యం కాకుండా వెంటనే రైతుల ఖాతాలోజమ చెసిన వ్యక్తి కెసిఆర్ అని గుర్తు చేశారు.

# సోయాబీన్, మొక్కజొన్న పత్తి కొనుగోళ్లలో ఏర్పడుతున్న సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి

**హైదరాబాద్ నవంబర్ 13 తెలుగు వెలుగు,**

సోయాబీన్, మొక్కజొన్న మరియు పత్తి కొనుగోళ్లలో ఏర్పడుతున్న సమస్యలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖల ద్వార కేంద్ర ప్రభుత్వం దృష్టికి మరోమారు తీసుకెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...రాష్ట్రంలో మొంథ తుఫాను, అకాల వర్షాలు మరియు అనిశ్చిత వాతావరణం కారణంగా సోయాబీన్, మొక్కజొన్న, పత్తి పంటలు తీవ్రంగా దెబ్బతిన్న నేపథ్యంలో, తెలంగాణ రైతులు పంటల కొనుగోలుకు సంబంధించి, కేంద్ర ప్రభుత్వం సేకరించే సోయాబీన్, పత్తి పంటల విషయంలో కొన్ని ప్రత్యేక సడలింపులు ఇవ్వాలని మంత్రి తుమ్మల కేంద్ర మంత్రులు శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ మరియు శ్రీ గిరిరాజ సింగ్ గారిని విజ్ఞప్తి చేశారు.తెలంగాణలో 3,66,697 ఎకరాల్లో సోయాబీన్ సాగు జరిగినట్లు, సగటున దిగుబడి ఎకరాకు 7.62 క్వింటాళ్లుగా అంచనా వేశామన్నారు. కోత సమయంలో కురిసిన అకాల వర్షాల వల్ల పంటకు తీవ్రమైన నష్టం వాటిల్లిందని మంత్రి గారు పేర్కొన్నారు. వర్షాల ప్రభావంతో గింజల్లో రంగు మారడం, ముడతలు పడటం వంటి సమస్యల వల్ల పంట %FAQ నిబంధనలకు అనుగుణంగా పంట రావడం లేదన్నారు. ఈ నేపథ్యంలో సోయాబీన్‌పై FAQ ప్రమాణాలను, ప్రత్యేక సందర్భంగా పరిగనించి సడలించాలని కేంద్రాన్ని కోరారు. ఆ ప్రకారం NAFED, NCCF సంస్థలు సడలించిన నాణ్యత ప్రమాణాలకనుగుణంగా సోయాబీన్ కొనుగోలు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని అభ్యర్థించారు.

మొక్కజొన్న సాగు ప్రస్తుతం 6.74 లక్షల ఎకరాల్లో జరుగుతుండగా, 25 క్వింటాళ్ల సగటు దిగుబడితో సుమారు 16.85 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా వేశామన్నారు. అయితే మార్కెట్‌లో ధర క్వింటాళ్లకు రూ.1959కు పడిపోయి, కేంద్రం ప్రకటించిన MSP ధర రూ.2400 రాకపోవడంతో రైతుల్లో ఆందోళన పెరగడంతో, రాష్ట్ర ప్రభుత్వమే స్వయంగా రంగములోకిదిగి మొక్కజొన్న కొనుగోలు ఆరంభించిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు 48,757 MTలను కొనుగోలు చేసి 14,519 మంది రైతులకు ప్రయోజనం కల్పించినట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో MSP కింద మొత్తం 16.85 లక్షల మెట్రిక్ టన్నుల మక్కజొన్న కొనుగోలుకు NAFED మరియు NCCF సంస్థలకు అనుమతి ఇవ్వాలని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖను కోరారు.పత్తి కొనుగోలు విషయంలో సీసీఐ ప్రతిపాదించిన ఎకరాకు 7 క్వింటాళ్ల పరిమితి నిర్ణయం రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తుందని అన్నారు. L1, L2 మరియు స్పాట్ బుకింగ్ విధానములో సమస్యలు ఎదుర్కొంటున్న రైతులకు ఇది మరో రకంగా ఇబ్బంది పెట్టె చర్యగా పేర్కొన్నారు. ఇప్పటికే మొంథా తుఫాను ప్రభావంతో పత్తి పంట దెబ్బతిన్న పరిస్థితుల్లో ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా తేమ శాతాన్ని సడలించాలని అదేవిధంగా ఎకరాకు 11.74 క్వింటాళ్ల దిగుబడి ఆధారంగా కొనుగోలు కొనసాగించాలని, మంత్రి తుమ్మల గారు కేంద్ర టెక్స్టైల్స్ మంత్రి గారు మరోసారి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. రైతులకు కొనుగోలులో ఏర్పడుతున్న ఇబ్బందులు అధిగమించేందుకు, దిగుబడి నష్టాల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న లక్షలాది చిన్న రైతులకు రక్షణ కల్పించేందుకు కేంద్రం వెంటనే నిర్ణయాలు తీసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా నేడు డిల్లీకి వెళ్ళిన గౌరవ ముఖ్యమంత్రి గారు డిల్లీలో ఈ విషయంపై కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకురావాల్సిందిగా కోరడం జరిగిందని తెలిపారు.

# బులెటిన్ ద్వారా నిషేధాజ్ఞలు

**ప్రెస్ మీట్ ఏ తెలంగాణ భవన్**

**....ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్**

**హైదరాబాద్ నవంబర్ 13 తెలుగు వెలుగు,**

లెజిస్లేటివ్ ట్రిబ్యునల్ లో స్పీకర్ సమక్షం లో ఫిరాయింపుల పై విచారణ జరుగుతోంద ని చెప్పారు ...విచారణ నేపథ్యం లో నిన్న స్పీకర్ కార్యాలయం నుంచి ఓ బులెటిన్ విడుదల అయింది ...సందర్శకులకు ,మీడియా పై ఆ బులెటిన్ ద్వారా అసెంబ్లీ లోకి ప్రవేశాన్ని నిషేధించార ని ...మాజీ ఎమ్మెల్యేలు ,మాజీ ఎంపీ లు మాజీ ఎమ్మెల్సీలకు ప్రవేశాన్ని నిషేధించార ని ..ఎమ్మెల్యేలు ,ఎమ్మెల్సీల కు వారి పార్టీల సభాపక్ష కార్యాయాల వరకే అనుమతి ఉంటుందని బులెటిన్ లో పేర్కొన్నారు ...ఈ కేసులో వాదిస్తున్న అడ్వకేట్లను సెల్ ఫోన్ లు తీసుకు రావద్దని బులిటిన్ హుకుం జారీ చేసిందని తెలిపారు ...ఈ బులెటిన్ రాజ్యాంగ విరుద్ధం ...ఏం గూడుపుఠాణీ నడపాలని ఈ బులెటిన్ ద్వారా నిషేధాజ్ఞలు విధించారు ?..సుప్రీం కోర్టు ఫుల్ బెంచ్ వాదనలు జరిగినపుడు కూడా సెల్ ఫోన్లు అనుమతిస్తారు ...ఇది స్పీకర్ సొంత వ్యవహారం కాదు ,రేవంత్ రెడ్డి సొంత వ్యవహారం కాద ని ..ఇది నిజాం రాజ్యమా ?నియంత రాజ్యమా ?...దొంగలు దొంగలు



ఊర్లు పంచు కున్నట్టు ఉంది వ్యవహారం ..తక్షణమే బులెటిన్ ఎత్తి వేయాలని స్పీకర్ కు లేఖ రాశాను ...ఈ విచారణను లైవ్ స్ట్రీమింగ్ ద్వారా ప్రజలు ప్రత్యక్ష్యంగా వీక్షించే అవకాశమివ్వాల ని ...తమ ఫిరాయింపు ఎమ్మెల్యేల వాదనల గురించి నియోజకవర్గ ప్రజలకు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది ...రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ని అధోగతి పాలు చేశారు ...రాష్ట్ర బడ్జెట్ ను 2 లక్షల 30 వేల కోట్లు గా ప్రతిపాదించారు ...సెప్టెంబర్ నాటికి 76 వేల కోట్ల రూపాయలు మాత్రమే రియలైజ్ అయ్యాయి .లక్ష్యం లో 33 శాతం మాత్రమే చేరుకున్నార ని చెప్పారు ...రెవెన్యూ వసూళ్ల లో 40 శాతం మాత్రమే సాధించారు ..gst వసూళ్లలో 42 శాతం లక్ష్యాన్ని మాత్రమే చేరుకున్నారు ...రియల్ ఎస్టేట్ ను సర్వనాశనం చేశార ని ...స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ ద్వారా 19 వేల కోట్ల ఆదాయాన్ని లక్ష్యంగా పెట్టుకోగా 7 వేల కోట్లు మాత్రమే వసూలు అయ్యింది .అంటే 32 శాతం మేరకే స్టాంప్ రిజిస్ట్రేషన్ ఆదాయం వచ్చింది ..ఎక్సయిజ్ ఆదాయం కూడా 35 శాతం లోపే వచ్చింది ...అప్పులు మాత్రం 83 శాతానికి చేరుకున్నాయ ని ...రెండేళ్లలో 3 .48 వేల కోట్ల అప్పు చేశారు ..ఇవి కాకుండా మరో లక్ష కోట్లు బడ్జెట్ కు సంబంధం లేని అప్పులు తెచ్చార ని ...ఇన్ని కోట్ల అప్పు తెచ్చి పీకింది ఏమీ లేదు ...అప్పులు భారీగా తెచ్చి రేవంత్ ఆర్థిక అత్యాచారానికి పాల్పడ్డారు ...కాగ్ డాటా రేవంత్ బట్టలు విప్పేసింద ని ...అనుభవం లేని సీఎం ఉంటే ఇంతకంటే ఎం జరుగుతుంది ...హైడ్రా పేరిట ఆర్ ఆర్ టాక్స్ పేరిట దోపిడీ చేశార ని మండిపడ్డారు ...ఏ మొహం పెట్టుకుని సీఎం ఓట్లు అడిగారు ?...జూబ్లి హిల్స్ ఉపఎన్నికలో బోగస్ ఓటింగ్ జరిగింది ...మేము ప్రత్యక్షంగా చూశాము ...పోలీసులు బోగస్ ఓటింగ్ కు సహకరించార ని అన్నారు ..ఎం ఐ ఎం కూడా అక్రమాలకు పాల్పడి కాంగ్రెస్ సహకరించింది ...ఎన్ని అక్రమాలు చేసినా ధర్మమే గెలుస్తుంది అని నమ్ముతున్నా
ఈ ప్రెస్ మీట్ లో బీ ఆర్ ఎస్ నేతలు సతీష్ రెడ్డి ,హరి రమా దేవి ,కల్వకుర్తి శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు

# భగవాన్ బిర్సా ముండా జయంతి - జనజాతీయ గౌరవ దివస్

**భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు మీడియా తో మాట్లాడి నారు**

**హైదరాబాద్ నవంబర్ 13 తెలుగు వెలుగు,**

భగవాన్ బిర్సా ముండా జయంతి %-% జనజాతీయ గౌరవ దివస్ సందర్భం.మాట్లాడారు
చాలా రాజకీయ పార్టీలకు ఎన్నికలు అంటే కేవలం తమ ఉనికిని కాపాడుకోవడానికి ఒక సాధనం మాత్రమే. కానీ భారతీయ జనతా పార్టీకి (బీజేపీ) ఎన్నికలతో పాటు దేశ గౌరవం కోసం, భారతదేశ స్వాతంత్ర్యం కోసం, దేశ సంస్కృతి మరియు ధర్మాన్ని కాపాడేందుకు పోరాడిన మహనీయులను గౌరవించే సంప్రదాయం ఉంద ని అన్నారు మొఘలులపై, బ్రిటిష్‌లపై, భారత నాగరిక విలువల కోసం పోరాడిన యోధుల జన్మదినాలను బీజేపీ ఎల్లప్పుడూ స్మరించుకుంటూ వస్తోంది.
ఇటీవలి కాలంలో సర్దార్ వల్లభాయి పటేల్ గారి 150వ జయంతిని "రన్ ఫర్ యూనిటీ", "మార్చ్ ఫర్ యూనిటీ" వంటి కార్యక్రమాల ద్వారా ఘనంగా జరుపుకున్నాం. కొద్ది రోజుల క్రితం వందే మాతరం 150 సంవత్సరాల సందర్భంగా కూడా అనేక కార్యక్రమాలు నిర్వహించాం.
మరో ప్రత్యేక సందర్భం ు మహానాయకుడు భగవాన్ బిర్సా ముండా గారి జయంతి. 1875లో నేటి ఝార?ండ్ ప్రాంతంలో జన్మించిన బిర్సా ముండా 1875 నుండి 1900 వరకు బ్రిటిష్‌లకు వ్యతిరేకంగా పోరాడారు. కేవలం 25 ఏళ్ల వయసులో ఆయన జైలులో మరణించారు. ప్రతి భారతీయుడూ ఆయన జీవిత గాథ తెలుసుకోవాలి. ఆయన స్మారకార్థం భారత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని "జనజాతీయ గౌరవ దివస్"గా ప్రకటించింద ని వివరించారు
రాంజీ గోండ్, కొమరం భీమ్, అల్లూరి సీతారామ రాజు వంటి గిరిజన స్వాతంత్ర్య సమరయోధులందరూ అడవుల్లో నుంచే బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడి భారత స్వాతంత్ర్య సంగ్రామంలో తమ వంతు కృషి చేశార ని
మనం తరచుగా 1857 తిరుగుబాటును "భారత తొలి స్వాతంత్ర్య సమరం"గా గుర్తిస్తాం. కానీ ఆ తర్వాత కూడా ఎన్నో వర్గాలు, సమూహాలు తమ పోరాటాన్ని కొనసాగించాయి. అందులో గిరిజన సమాజాల పాత్ర అత్యంత కీలకం. ముఖ్యంగా బిర్సా ముండా గారు బ్రిటిష్‌లతో పాటు మిషనరీల అన్యాయాలకు వ్యతిరేకంగా గిరిజన హక్కుల కోసం పోరాడారు. ఆయన భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ఆశ, ప్రేరణ, ధైర్యాన్ని ఇచ్చారని తెలిపారు
ఆయన 150వ జయంతి సందర్భంగా భారతీయ జనతా



పార్టీ మరియు భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తోంద ని
ఈ సందర్భంలో మా గిరిజన మోర్చా చేస్తున్న పనుల గురించి కొంత వివరించాలనుకుంటున్నాన ని
నరేంద్ర మోదీ ప్రధాని అయిన తర్వాత గిరిజన సంక్షేమ రంగంలో చారిత్రాత్మక మార్పులు చోటుచేసుకున్నాయి. ఆయన నాయకత్వంలో:
6,700 గ్రామాల్లో 90,000 ఇళ్లకు పైప్‌లైన్ ద్వారా తాగునీటి సదుపాయం కల్పించబడింద ని
గిరిజన ప్రాంతాలకు విద్యుత్ చేరింది.
1,000 కొత్త అంగన్‌వాడీ కేంద్రాలు స్థాపించబడ్డాయ ని
531 గిరిజన తెగలను "వన్ ధన్ వికాస్ కేంద్రాలు" కింద సమీకరించి ఆర్థిక స్వావలంబన దిశగా చర్యలు చేపట్టబడ్డాయి.
బిర్సా ముండా స్వాతంత్ర్యం, స్వదేశీ భావన, ఆత్మనిర్భరత కోసం పోరాడారు. ఆయన స్ఫూర్తితో ప్రభుత్వం ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలను స్థాపించింద ని అన్నారు
2023లో మాత్రమే 17 గిరిజన ఆధిక్య ప్రాంతాల్లో 6.7 కోట్లు (67 మిలియన్) మందికి ఆరోగ్య పరీక్షలు, మొబైల్ హాస్పిటల్ సేవలు, రవాణా సదుపాయాలు లభించాయి. 11 గిరిజన స్వాతంత్ర్య యోధుల మ్యూజియాలు ఏర్పాటు చేయబడ్డాయ ని
73వ మరియు 74వ రాజ్యాంగ సవరణల ద్వారా బీజేపీ ప్రభుత్వం పంచాయతీ రాజ్ వ్యవస్థలో గిరిజన నాయకత్వాన్ని బలోపేతం చేసింద ని
ఈ ఏడాది గిరిజన సంక్షేమం కోసం రూ. 42,000 కోట్లు కేటాయించబడటం మోదీ ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం అని
మన రాష్ట్ర విషయానికి వస్తే ు కాంగ్రెస్ పాలనలో గిరిజన సంక్షేమం ఎప్పుడూ ప్రాధాన్యం పొందలేదు. గిరిజన సమాజం కోసం నిజంగా కృషి చేసింది బీజేపీ ప్రభుత్వం మాత్రమే. గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ, ఎస్.టీ. కమిషన్ మొదటగా అటల్ బిహారీ వాజపేయి గారి ప్రభుత్వంలోనే ఏర్పడ్డాయి. పలు నోడల్ ఏజెన్సీల ద్వారా గిరిజన అభివృద్ధికి మేము కట్టుబడి ఉన్నాము.
ఈ జనజాతీయ గౌరవ దివస్ సందర్భంగా తెలంగాణ ప్రజలందరినీ మా గిరిజన వీరులను స్మరించేందుకు, వేడుకల్లో పాల్గొనాలని కోరుతున్నాను.
ఇక కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ గిరిజనులను నిర్లక్ష్యం చేసింది. తెలంగాణలో కూడా పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అందించే కాంట్రాక్టర్లకు ఇప్పటికీ బకాయిలు చెల్లించలేదు. ముఖ్యమంత్రి ఇటీవల కొంత బకాయిలు క్లియర్ చేస్తామని చెప్పారు ు కానీ పూర్తిగా కాద ని అన్నారు
గురుకుల పాఠశాలలు, బీసీ హాస్టళ్లలో, గిరిజన హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాంట్రాక్టర్లకు చెల్లింపులు లేకపోతే మధ్యాహ్న భోజన పథకం స్తంభించే ప్రమాదం ఉందని
అనేక బీసీ హాస్టళ్లలో ఆహార నాణ్యత తీవ్రంగా తగ్గింది. విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారు. నిన్న అచ్చంపేటలో బీసీ హాస్టల్‌లో 50%-%60 మంది విద్యార్థులు అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరారు. వికారాబాద్‌లో కూడా హాస్టల్ భోజనం తిన్న తర్వాత అనేక మంది విద్యార్థులు వాంతులు చేసుకున్నార ని
రాష్ట్రవ్యాప్తంగా నాసిరకం బియ్యం అందిస్తున్నారు. మీరు "ఫైన్ రైస్" ఇస్తున్నామని చెబుతున్నారు ు కానీ మన పిల్లలకు ఇస్తున్నది ఏ రకం బియ్యం? ఒకవైపు కాంట్రాక్టర్లకు డబ్బు చెల్లించకుండా, మరోవైపు మన పిల్లల ఆరోగ్యాన్ని, భవిష్యత్తును ప్రమాదంలో పెడుతున్నార ని అన్నారు
తెలంగాణ ప్రభుత్వం వెంటనే మధ్యాహ్న భోజన పథకం బకాయిలు చెల్లించి, హాస్టల్ విద్యార్థులందరికీ మంచి, పోషకాహార భోజనం అందించాలి. గురుకులాలు, హాస్టళ్లు మూతపడకుండా చూడాలి. గిరిజన మరియు బీసీ హాస్టళ్లలోని ఈ విద్యార్థులే దేశ భవిష్యత్తు ు వారి సంక్షేమం ప్రభుత్వ బాధ్యత ని
అందువల్ల తెలంగాణ ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని నేను కోరుతున్నాను. మధ్యాహ్న భోజన పథకాన్ని నిలిపివేయకండి. బకాయిలు చెల్లించండి. విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడండి. వారికి సమయానికి, నాణ్యమైన భోజనం అందించండి.
ఈ మాటలతో నా ప్రసంగాన్ని ముగుస్తూ ు ఈ రోజు జనజాతీయ గౌరవ దివస్ సందర్భంగా భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా భగవాన్ బిర్సా ముండా గారిని స్మరించుకుంటూ కార్యక్రమాలు నిర్వహిస్తోంద ని చెప్పారు

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కౌంటింగ్‌కు సర్వం సిద్ధం

**సీఈఓ సుదర్శన్ రెడ్డి**

**హైదరాబాద్, నవంబర్ 13: తెలుగు వెలుగు,**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నిక ఓట్ల లెక్కింపుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సీ. సుదర్శన్ రెడ్డి ప్రకటించారు. నవంబర్ 14 ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్‌ల పరిశీలనతో కౌంటింగ్ ప్రారంభమవుతుందని తెలిపారు.ఈ ఉపఎన్నికలో 59 మంది అభ్యర్థులు (నోటాతో కలిపి) పోటీలో ఉన్నందున, 42 కౌంటింగ్ టేబుళ్ల ఏర్పాటు కోసం ఈసీఐ ప్రత్యేక అనుమతి ఇచ్చిందని సీఈఓ వివరించారు. మొత్తం ప్రక్రియ గరిష్టంగా 10 రౌండ్లలో పూర్తయ్యే అవకాశం ఉందన్నారు.లెక్కింపు పనులను ఈసీఐ సాధారణ పరిశీలకులు పర్యవేక్షించనున్నారని, మొత్తం 186 మంది సిబ్బందిని సూపర్వైజర్లు, అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లునియమించామని చెప్పారు.?? అప్‌డేట్స్‌ను ఎల్‌ఈడీ స్క్రీన్లు మరియు ఈసీ యాప్ ద్వారా అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు.కౌంటింగ్ సెంటర్‌లోకి అభ్యర్థులు, వారి ఎన్నికల ప్రతినిధులు, అనుమతిచ్చిన కౌంటింగ్ ఏజెంట్లకు మాత్రమే ప్రవేశం ఉంటుందని స్పష్టం చేశారు. ఇతరులెవరికీ అనుమతి ఉండదని చెప్పారు.కౌంటింగ్ రోజున భద్రతకు పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాటు చేసినట్టు, కౌంటింగ్ సెంటర్ పరిసరాల్లో సెక్షన్ 144 అమల్లో ఉంటుందని, ఉల్లంఘనలపై చర్యలు తప్పవని సీఈఓ హెచ్చరించారు.

## మిస్సింగ్ కేసు నమోదు చేసిన పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 13**



కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణ పోలీస్ స్టేషన్లో తేదీ 13 11 2025 రోజున ఫిర్యాది కాల్వ అభిలాష్ వయసు 22 సంవత్సరాలు గ్రామం జమ్మికుంట అను అతడు పోలీస్ స్టేషన్ కి వచ్చి తమ తండ్రి కాల్వ శ్రీధర్ ఆరు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో చనిపోగా తమ తల్లి కాల్వ సుమలత జమ్మికుంట లో కిరాణం షాపు నడుపుకుంటూ జీవిస్తూ ఉంది అని గత ఆరు నెలలుగా కుటుంబ సమస్యలతో బాధపడుతూ ఉండి అదే విషయం మనసులో పెట్టుకొని తేదీ 13 11 2025 రోజున ఉదయం 4:30 గంటలకి ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వెళ్ళిపోయిందని ఎంత వెతికిన తన ఆచూకీ దొరకడం లేదని తెలుపగా పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ కేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు

## ఈ నెల 14 నుండి 20 వరకు గ్రంథాలయ వరోత్సహాలు

**తెలుగు వెలుగు, సంగారెడ్డి ప్రతినిధి:**



58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా వారం రోజుల పాటు సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 14 నుండి 20 వరకు గ్రంథాలయ వరోత్సహాలను నిర్వహిస్తామని సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షా, కార్యదర్శులు తెలిపారు. సంగారెడ్డి జిల్లా కేంద్ర గ్రంథాలయం వేదికగా ఈ వారోత్సవాలు జరుగుతాయన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమం ముఖ్య అతిదుల చేతుల మీదుగా జరుపబడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరు.

## హుజురాబాద్ మునిసిపల్ నిర్లక్ష్యం.?

- మున్సిపల్ సిబ్బందికి కనీస రోడ్డు నియమ నిబంధనలు తెలియడం లేదా.?
- హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కు ప్రాంత ప్రజలు విజ్ఞప్తి.



**తెలుగు వెలుగు ప్రతినిధి, హుజురాబాద్ నవంబర్ 13,**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలో మున్సిపల్ సిబ్బంది కనీస రోడ్డు నియమ నిబంధనలు పాటించకుండా రోడ్డుపైనే ట్రాక్టర్లను నిలిపి చెట్లకు నీళ్లు పోయడం గాని డివైడర్ మధ్యలో చెట్లకు మట్టి వేయడం గాని చేస్తున్నారు. గత కొద్ది రోజుల క్రితం అక్షయ సాయి అనే డిగ్రీ విద్యార్థి మున్సిపల్ నిర్లక్ష్యంతో టాక్టర్ రోడ్డు మధ్యలో నిలిపి విధులు నిర్వహిస్తుండగా తన బైకు అదుపుతప్పి రోడ్డు మధ్యలో మున్సిపల్ ట్రాక్టర్ నిలిపి ఉండడం వల్ల దానికి ఢీకొని మరణించడం జరిగింది. అయినా కూడా మున్సిపల్ సిబ్బందికి కనీస రోడ్డు నియమ నిబంధనలు తెలియడం లేదా.? ఒక నిండు ప్రాణం పోయినా కూడా కనీసం బాధ్యత లేకుండా మళ్లీ అలాగే రోడ్డు మధ్యలో ట్రాక్టర్ను ఆపి పనిచేస్తున్నందుకు ప్రజలు తీవ్రంగా మండిపడుతున్నారు. కనీసం మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య అయినా తన సిబ్బందికి నియమనిబంధనలు సూచించి విధులు సక్రమంగా జరపాలని హుజురాబాద్ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. అలాగే ఇలాంటి సంఘటనలు మళ్లీ రిపీట్ కాకుండా చూసుకో వాలని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కు విజ్ఞప్తి.

## ఎవరెస్ట్ గిరిపుత్రిక మలావత్ పూర్ణకు కేటీఆర్ పరామర్శ

**హైదరాబాద్ నవంబర్ 13 తెలుగు వెలుగు,**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) ఈరోజు ఎవరెస్ట్ అధిరోహకురాలు మలావత్ పూర్ణకు ఫోన్ చేసి మాట్లాడారు. అతి చిన్న వయసులో ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించి గిరిపుత్రికగా పేరు తెచ్చుకున్న మలావత్ పూర్ణ తండ్రి దేవీదాస్ కన్నుమూయడంతో, కేటీఆర్ ఆమెను ఓదార్చారు.
కేటీఆర్ ప్రస్తుతం జూబ్లీహిల్స్ ఎన్నికల బిజీలో ఉన్నప్పటికీ, ఈ విషాద వార్త తెలుసుకుని వెంటనే నిజామాబాద్ జిల్లా, సిరికొండ మండలం, పాకాల గ్రామంలో ఉన్న పూర్ణకు కాల్ చేశారు. పూర్ణ తండ్రి మరణం పట్ల ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పూర్ణకు ధైర్యం చెప్పిన కేటీఆర్, త్వరలోనే స్వయంగా వచ్చి ఆమె కుటుంబాన్ని కలవనున్నట్లు హామీ ఇచ్చారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శుక్రవారం నవంబర్ 14 2025

# సింగరేణి సంస్థకు స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 5.0లో జాతీయస్థాయి ఉత్తమ అవార్డు

## కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి నుండి అవార్డును స్వీకరించిన సీఎండీ ఎన్. బలరామ్

**హైదరాబాద్ నవంబర్ 13, తెలుగు వెలుగు**

కేంద్ర బొగ్గు, గనుల శాఖ ఆధ్వర్యంలో కోల్ ఇండియా కంపెనీలు, సింగరేణి మరియు ఇతర గనుల సంస్థలలో నిర్వహించిన స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 5.0 కార్యక్రమంలో సింగరేణి సంస్థ జాతీయ స్థాయిలో అత్యుత్తమ కంపెనీగా ఎంపికైంది. గురువారం సాయంత్రం కొత్త ఢిల్లీలో జరిగిన బహుమతి ప్రదానోత్సవం వేడుకలలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి సింగరేణి సంస్థకు లభించిన అత్యుత్తమ స్వచ్ఛత కంపెనీ అవార్డును సింగరేణి ఛైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్. బలరామ్ కు అందజేశారు. దీనిపై సంస్థ సీఎండీ ఎన్. బలరామ్ తన హర్షం ప్రకటిస్తూ సింగరేణి సంస్థలో స్పెషల్ క్యాంపెయిన్



5.0 ను విజయవంతం చేసిన ఉద్యోగులను, అధికారులను అభినందించారు సింగరేణి సంస్థ బొగ్గు, విద్యుత్ గ్రీన్ ఎనర్జీ వంటి ఉత్పత్తిలోనే కాదు పచ్చదనం, పరిశుభ్రతలో కూడా మంచి పేరు తీసుకురావడం సంతోషకరమన్నారు.

గత నెల గాంధీ జయంతి నుండి 30 రోజులు పాటు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గు గనుల ప్రాంతాలలో స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 5.0 ను నిర్వహించారు. ఈ క్యాంపెయిన్ లో భాగంగా సింగరేణి సంస్థ అన్ని ఏరియాల్లో కార్యాలయాలను, ప్రాంగణాలను పరిశుభ్రపరచడం మరియు అవసరం లేని ఫైళ్లను గుర్తించి వాటిని తొలగించడం వంటి పనులు చేపట్టింది. సింగరేణి వ్యాప్తంగా మొత్తం 355 ప్రదేశాలలో 765583 చదరపు అడుగుల విస్తీర్ణంలో శుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. అలాగే వివిధ శాఖల్లో సంవత్సరాల తరబడి నిరుపయోగంగా పడి ఉన్న ఫైళ్లను కూడా తొలగించారు. 1,70,000 ఫైళ్లను తనిఖీ చేసి వీటినుంచి పూర్తిగా నిరుపయోగమని భావించిన 56,200 ఫైళ్లను సంబంధిత కార్యాలయాలు గనుల నుంచి తొలగించారు. దేశవ్యాప్తంగా కోల్ ఇండియా కంపెనీలతోపాటు ఇతర కంపెనీలు కలిసి 14 సంస్థలలో ఈ కార్యక్రమం చేపట్టగా సింగరేణి సంస్థ అన్నింటినీ మించి అగ్రస్థానంలో నిలిచింది. ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్, బొగ్గు మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# గంజాయి, డ్రగ్స్, నగదు స్వాధీనం..



**హైదరాబాద్ నవంబర్ 13 తెలుగు వెలుగు**

తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్ సమీపంలోని కెబీఆర్ పార్క్ బంజారా హీల్స్‌లో గంజాయి డ్రగ్స్ అమ్మకాలు జరుగు తున్నాయనే సమాచారం మేరకు హైదరాబాద్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ సీఐ చంద్రశేఖర్ గౌడ్ సిబ్బంది కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడిలో 2.50 కేజీల గంజాయి, రెండు గ్రాముల ఎండిఎంఎ డ్రగ్స్, రూ. 5500 నగదును స్వాధీనం చేసుకున్నారు. రెండు సెల్ ఫోన్లు, రెండు బైక్‌లను కూడ సీజ్ చేశారు. ఈ కేసులో పి. వేమేష్, కె. దేవి చరణ్, వై. హేమంత్‌లను అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు. ఈ దాడిలోసీఐతోపాటు కానిసేబుళ్లు కిరణ్, శ్రీకాంత్, సాయి కుమార్, ప్రసాద్‌లు పాల్గన్నారు. గంజాయి, డ్రగ్స్‌తోపాటు ముగ్గురు నిందితులను అమీర్‌పేట్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు.

# భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం సిపిఐ


## సిపిఐ రాష్ట్ర జాతను జయప్రదం చేయండి సిపిఐ 100 సంవత్సరాల ఉత్సవాలు సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి





ఎల్కతుర్తి మండలం కేంద్రంలో శనిగరపు రాజకుమార్ అధ్యక్షతన.. ఎల్కతుర్తి, భీమదేవరపల్లి,కమలాపూర్, హసన్పర్తి సిపిఐ మండలాల ముఖ్య సమావేశం జరిగినది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి హాజరై మాట్లాడుతూ భారతదేశ గడ్డపై 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించి దేశానికి సంపూర్ణ స్వతంత్రం కావాలని తొలిత గర్జించిన పార్టీ సిపిఐ అని ఆంగ్లేయులకు వ్యతిరేకంగా స్వతంత్ర పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించిన సిపిఐ పార్టీని నిషేధించింది కాన్పూర్ మీరట్ పెషవర్ లాహోర్ తదితర కుట్ర కేసులను బనాయించి నాయకులను కార్యకర్తలను జైలలో పెట్టి నిర్బంధించి కూడా స్వాతంత్రం వచ్చే వరకు అనేక త్యాగాలు చేసిన పార్టీ సిపిఐ అని నాటి నుండి నేటి వరకు వ్యభిచారికి బానిసత్వానికి భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా, పెట్టుబడుదారి కార్పొరేట్ వ్యవస్థకు వ్యతిరేకంగా కార్మికులకు కర్షకులకు పేదలకు అండగా నిలిచి విద్య వైద్యం కూడు నీడ అందాలని నినదించిన పార్టీ సిపిఐ ఎన్నో విజయాలు సాధించిన ఆదరించాలని చరిత్రను ప్రజలకు అందించాలని కులాలకు, మతాలకు అతీతంగా మతోన్మాదులకు వ్యతిరేకంగా భారతదేశంలో అందరూ సమానంగా బతకాలని కోరిన పార్టీ సిపిఐ అని తెలంగాణలో భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం దొరల గడిలను పడగొట్టి 10 లక్షల ఎకరాలను పేదలకు పంచింది 3000 గ్రామాలను విముక్తి చేసి 4500 మంది కమ్యూనిస్టు కార్యకర్తలను రక్త తర్పరం చేసిన చరిత్ర ప్రపంచ చరిత్ర కలిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఈ ప్రాంతంలో మరువలేనిది 18 సంవత్సరాల నిండిన యువతకు ఓటు హక్కు కోసం ఉద్యమం నడిపినది సిపిఐ పార్టీ బ్యాంకులను జాతీయం చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని నిరంతర ఉద్యమాలు చేస్తున్నారు. 2014 ప్రతి కుటుంబానికి 15 లక్షల రూపాయలు అందిస్తామని సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని 100 రోజులలో నిత్యవసర ధరలు తగ్గిస్తామని రైతులను రెట్టింపుఆదాయాన్ని అందిస్తామని చెప్పి తుంగలో తొక్కిందని ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటుకు పెట్టుబడిద కార్పోరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ ఎన్డీఏ ప్రభుత్వం ముందుకు సాగుతుందని రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తూ రాజ్యాంగంను కాపాడు కోసం భోజనం చేతలను చూస్తూ కార్యకర్తలు కృషి చేయాలని, కోరారు. సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ ఈనెల 18,19 జిల్లాలో కొనసాగే సిపిఐ రాష్ట్ర బస్సు జాతకు,సిపిఐ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు కలవేని శంకర్ నాయకులు మార్పాక అనిల్ కుమార్,మణికంఠ రెడ్డి తదితరులుఈ జాతకు నాయకత్వం వేస్తున్నారు కావున అధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు ఎక్కువ సంఖ్యలో హాజరై విజయవంతం చేయగలరు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉట్కూరి రాములు,కరే లక్ష్మణ్,శంకరప్ప రాజ్ కుమార్,నేదునూరి రాజమౌళి, జక్కు రాజు గౌడ్,మంచాల రమాదేవి,నకిర్త ఓదెలు,నెట్టెం నారాయణ,మెట్టు శ్యామ్ సుందర్ రెడ్డి,మోతే లింగారెడ్డి,ఆదరి రమేష్, నిమ్మల మనోహర్,మద్రి విజయ్,గడ్డం రాజనర్సు, చంద్రమౌళి, ముండయ్య, గడ్డం లలిత,బొంత మల్లన్న, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 13 తెలుగు వెలుగు**

రాజేంద్రనగర్ తాసిల్దార్ కార్యాలయంలో లిఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను గురువారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

మొత్తం లబ్ధిదారులు: 631 మందికి

మొత్తం విలువ: రూ. 6 కోట్ల 31 లక్షల 73 వేల 196.

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భారం కాకుండా ఉండేందుకు తెలంగాణ ప్రభుత్వం ఈ సంక్షేమ పథకాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల తహసిల్దార్ సిబ్బంది కార్పొరేటర్లు స్థానిక నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు

# డివిజన్-9 పరిధిలో పర్యటించిన ఈడీ



**హైదరాబాద్ నవంబర్ 13 తెలుగు వెలుగు**

జలమండలి ఓ అండ్ ఎం డివిజన్-9 పరిధిలోని కేపీహెచ్ బీ, సర్దార్ నగర్, ప్రగతి నగర్, మూసాపేట్ లతో పాటు పలు ప్రాంతాలలో గురువారం ఈడీ మయాంక్ మిట్టల్ సందర్శించారు.

మొదటగా కేపీహెచ్ బీ అదిత్య హోమ్స్ వద్ద జరుగుతున్న సీవరేజ్ ట్రంక్ మెయిన్ పనులను పరిశీలించి పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే సాఫ్దార్ నగర్ లో ప్రతిపాదిత ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్ స్థలాన్ని పరిశీలించి అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. ప్రగతినగర్, మూసాపేట్ తదితర ప్రాంతాల్లో నీటి సరఫరా తీరును పరిశీలించారు.

అనంతరం ఎంసీసీఫిర్యాదులను సకాలంలోనే పరిష్కరించాలని సూచించారు. అలాగే ట్యాంకర్ మేనేజ్మెంట్, ఏఎంఎస్ ఏజెన్సీల పనితీరు వంటి అంశాలపై డివిజన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జీఎం హరి శంకర్, డీజీఎం, మేనేజర్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు త్వరితగతిన పూర్తి చేయాలి - మంత్రి అడ్లూరి లక్ష్మణ్






జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు సమకూర్చాలని రాష్ట్ర సంక్షేమ, వికలాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంత్రి మాట్లాడుతూ ప్రతి కొనుగోలు కేంద్రంలో టార్పాలిన్‌లు,తూకం యంత్రాలు, శుద్ధి యంత్రాలు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలి. జిల్లాకు అవసరమైన ఆధునిక శుద్ధి యంత్రాల ఏర్పాటు చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు. క్లస్టర్ అధికారులందరూ తాము కేటాయించుకున్న కొనుగోలు కేంద్రాలను ప్రతిరోజూ సందర్శించి, ఏవైనా సమస్యలు తలెత్తిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ధాన్యం కొనుగోళ్లు జరగాలని, నిర్వాహకులు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ కొనుగోళ్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. హమాలీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని, కొనుగోలు చేసిన వెంటనే ధాన్యాన్ని మిల్లులకు రవాణా చేయాలని మంత్రి సూచించారు. మిల్లర్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోళ్లు చేయాలని, తేమ శాతం లేదా రంగు మారిందని రైతులను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పెండింగ్ బిల్లులు మంజూరయ్యేలా కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ధాన్యం రవాణాలో ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లు తగు జాగ్రత్తలు వహించాలని, నిబంధనలకు లోబడి రవాణా జరగాలని సూచించారు. సొసైటీ చైర్మన్‌ల పదవీకాలం ప్రభుత్వం పొడిగించినందున బాధ్యతతో వ్యవహరించి కొనుగోళ్లలో పూర్తి సహకారం అందించాలన్నారు. జిల్లా మంత్రిగా అందరికీ అందుబాటులో ఉంటాను. అధికారులు, మిల్లర్లు, నిర్వాహకులు, రవాణా కాంట్రాక్టర్లు సమన్వయంతో ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోళ్లు విజయవంతం చేయాలి అని మంత్రి పేర్కొన్నారు. మరిన్ని 15 రోజుల్లో మరోసారి సమీక్షా సమావేశం నిర్వహిస్తామని, అంతలోపు ఎదురైన సమస్యలను పరిష్కరించాలని సూచించారు. మార్క్‌ఫెడ్ అధికారులతో చర్చించి మొక్కజొన్న రైతుల సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న స్తానిక ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్,కోరుట్ల ఎమ్మెల్యే డా. సంజయ్,జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్,అదనపు కలెక్టర్ బీఎస్ లత,అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ రాజాగౌడ్,జిల్లా అధికారులు రైస్ మిల్ అసోసియేషన్,ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్, పాక్స్ చైర్మన్ లు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి మండల ఐకెపి కేంద్రాలు తనకి



ఎల్కతుర్తి మండలం సూరారం,ఎల్కతుర్తి ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

సూరారంలోని ధాన్యం కొనుగోలు సెంటర్లో నిర్వాహకుల పనితీరు, వసతులు సరిగా లేకపోవడం పై కలెక్టర్ ఆగ్రహం

హనుమకొండ: ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సంబంధిత అధికారులు, సెంటర్ల నిర్వాహకులను ఆదేశించారు.

గురువారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం, ఎల్కతుర్తి లోని ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సూరారం గ్రామంలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి కొనుగోలుకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారని ఆరా తీశారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద సరైన వసతులు లేకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద తాగునీరు, నీడ సౌకర్యాన్ని ఏర్పాటు చేయకపోవడంపై నిర్వాహకుల పట్ల కలెక్టర్ అసంతృప్తిని వ్యక్తం చేశారు. రికార్డుల నిర్వహణ సక్రమంగా లేకపోవడం, కనీస సౌకర్యాలను ఎందుకు కల్పించలేదని నిర్వాహకులను ప్రశ్నించారు. ఎల్కతుర్తి లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న రైతులతో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ వరి ధాన్యంలో తేమశాతాన్ని పరిశీలించి కొనుగోలు చేసిన వెంటనే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు టోకెన్ ఇచ్చిన తర్వాతనే సెంటర్ నిర్వాహకులు ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. గన్నీ సంచులు సరిపోను దాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఉండాలని, గన్ని సంచుల అవసరం మేరకు ఏపీవోకు సమాచారం అందించి ఇండెంట్ పెట్టించాలన్నారు. ప్రతి దాన్యం కొనుగోలు వద్ద తప్పనిసరిగా ధాన్యానికి సంబంధించిన కనీసం మద్దతు ధర, తేమశాతం, తదితర వివరాలు తెలిపే బ్యానర్ ను ఏర్పాటు చేయాలన్నారు. ఆ బ్యానర్ లో ధాన్యం కొనుగోలుకు సంబంధించిన అంశాలపై ఇబ్బందులు ఫిర్యాదుల కోసం రైతులకు ఉపయోగపడే విధంగా కంట్రోల్ రూమ్ నంబర్ ను ఉంచాలన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద తప్పనిసరిగా తాగునీరు, నీడ సౌకర్యాలు ఉండాలని, గన్ని సంచులను భద్ర పరచుకోవడానికి గది ఉండాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యాన్ని వర్షాల నుండి కాపాడుకోవడానికి టార్పాలిన్ కవర్లు సిద్ధంగా ఉంచాలన్నారు. ప్యాడి క్లీనర్ల ద్వారా ధాన్యాన్ని క్లీన్ చేసుకునేలా సౌకర్యం ఉండాలన్నారు. రైతులు ధాన్యం తరలింపును సొంత ఖర్చులతో చేయవద్దని, ధాన్యం కాంట పూర్తి కాగానే ప్యాడి ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ల ద్వారా మిల్లులకు తరలించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, స్థానిక తహసిల్దార్ ప్రసాదరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నిషేధిత, ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టే ఎలాంటివి అక్రమ రవాణా జరగడానికి వీలు లేదు..

- జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో జిల్లా పోలీసు, సాయుధ పోలీసులతో నాకాబందీ..
- జిల్లా ప్రజల శాంతి, భద్రతల పరిరక్షణలో భాగంగా నాకాబందీ..
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్.



**సంగారెడ్డి జిల్లా/తెలుగు వెలుగునవంబర్ 13.**
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ - ఇతర రాష్ట్రాలతో సరిహద్దులు కలిగి ఉండడం వలన, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే నిషేధించబడిన గంజాయి, గుట్కా, అక్రమ మద్యం, ఇతర మాదక ద్రవ్యాలు, పిడిఎస్ రైస్ వంటి ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టే ఏవైనా వస్తువుల అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలియజేశారు. ప్రజల శాంతి, భద్రతల రక్షణలో భాగంగా అంతర్ రాష్ట్ర నేరస్తులు, పేలుడు స్వభావం గల మందుగుండు సామగ్రి జిల్లాలోకి అక్రమంగా రాకుండా ప్రతి రోజు వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నిర్దిష్ట ప్రాంతాలను ఎంపిక చేసి వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే నిన్న తేది: 12.11.2025 రాత్రి 9.00 గంటల నుండి 1.30 గంటల వరకు, చిరాగ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జాతీయ రహదారి 65 పై సుమారు 80 మంది పోలీస్ సిబ్బందిని వివిధ బృందాలుగా విభజించి నాకాబందీ కార్యక్రమం చేపట్టి, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఈ తనిఖీల్లో మొత్తం 850 వాహనాలను తనిఖీ చేసి, ఇతర రాష్ట్రాల నుండి అక్రమంగా కారులో తరలిస్తున్న మద్యం స్వాధీనం చేయడంతో పాటు, మద్యం సేవించి వాహనాలు నడిపిన 9 మందిపై డీడీ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ నాకాబందీ కార్యక్రమం జిల్లా ఎస్పీ గారి పర్యవేక్షణలో అదనపు ఎస్పీ రఘునందన్ రావు, జహీరాబాద్ డీఎస్పీ సైదా నాయక్, జహీరాబాద్ పట్టణ ఇన్‌స్పెక్టర్ శివలింగం, బొల్లారం ఇన్‌స్పెక్టర్ రవీందర్ రెడ్డి, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్, సదాశివపేట ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్, నారాయణఖేడ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సాయుధ విభాగం సిబ్బంది, మరియు వివిధ సబ్‌డివిజన్‌లకు చెందిన ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి విశేష విరాళం



**తెలుగు వెలుగుఆత్మకూరు**
ప్రాంతీయ భక్తి కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ నిర్మాణం కోసం ప్రముఖ వ్యాపారి ముల. మధు గౌడ్ (రుద్ర ఓవర్సీస్) రూ. 1,50,116/- విరాళంగా అందజేశారు. ఈ విరాళం దేవాలయ నిర్మాణంలో అవసరమైన పనులకు మద్దతుగా ఉపయోగపడుతుంది. ఆత్మకూర్ గౌడ సంఘం కమిటీ వారు మధు గౌడ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సంఘం పేర్కొన్నట్లే, వారి ఉదార సహకారం ఇతర భక్తులకు కూడా స్ఫూర్తిగా ఉంటుంది. భక్తులు, స్థానికులు ఈ మంచి పనిని చూసి ఆనందం వ్యక్తం చేశారు. సంఘం ఆశిస్తున్నది, సమాజంలోని ప్రతి ఒక్కరూ ఈ విధమైన సేవా కార్యక్రమాలలో భాగం కావాలన్నది.

# కాళోజీకి ఘన నివాళి

- వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



**తెలుగు వెలుగువరంగల్**
తెలంగాణ ప్రముఖ కవి కాళోజీ నారాయణ రావు వర్ధంతి సందర్భంగా హనుమకొండ బాలసముద్రం కాళోజీ కళాక్షేత్రంలోని వారి కాంస్య విగ్రహానికి మరియు నక్కలగుట్ట జంక్షన్ లోని కాళోజీ నారాయణ రావు విగ్రహాలకు పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి ఇ. వి. శ్రీనివాస్ రావు గారు మరియు తదితరులు పాల్గొన్నారు.

# వాచ్‌మెన్ శేఖర్ విధుల నుంచి తొలగింపు

### సంగారెడ్డి ప్రభుత్వ పాలిటెక్నిక్ హాస్టల్ ఘటనపై కలెక్టర్ ఆదేశాలు

**సంగారెడ్డి జిల్లా/తెలుగు వెలుగునవంబర్ 13.**







ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, ఇస్మాయిల్ ఖాన్ పేట్ ఎస్సీ/ఎస్టీ బాలుర హాస్టల్‌లో చోటుచేసుకున్న ఘటనపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించారు.
సంఘటనపై పూర్తి నివేదికను కోరుతూ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్ ను తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ అందించిన వివరాల ప్రకారం, నవంబర్ 12 రాత్రి హాస్టల్ వాచ్‌మెన్ శేఖర్ మద్యం సేవించి, వండిన అన్నం గిన్నెలో కాళ్లు పెట్టిన ఘటన చోటుచేసుకుంది.
సంగారెడ్డి పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ పి .జానకి దేవి ఇచ్చిన రిపోర్టు ప్రకారం ,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఘటనకు బాధ్యుడైన వాచ్‌మెన్ శేఖర్‌ను విధుల నుండి తక్షణమే తొలగించడం జరిగిందని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. అలాగే కాంట్రాక్టర్‌కు హెచ్చరిక జారీచేశారు.

# సంచార పశు వైద్య అంబులెన్స్ సిబ్బందికి వేతనాలు రాక ఇబ్బందులు పట్టించుకోని అధికారులు

**సంగారెడ్డి జిల్లా/తెలుగు వెలుగునవంబర్ 13**





సంగారెడ్డి జిల్లా పరిధిలోని పశువర్ధక శాఖ ఆధ్వర్యంలో సంచార పశు వైద్య అంబులెన్స్(1962) వాహన సిబ్బందికి గత కొన్ని నెలలుగా వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని సిబ్బంది తెలిపారు. 2017 లో అప్పటి ప్రభుత్వం పశు వులకు సరైన చికిత్స అందడం లేదనే లక్ష్యంతో (1962 )నెంబర్ ప్రత్యేకంగా వాహనాలు ఏర్పాటు చేసి పశువులకు ఏవైనా ఇబ్బందులు కలిగినచో నెంబర్ కు ఫోన్ చేసి ఉన్న వెంటనే ఆ ప్రాంతానికి సిబ్బంది పశు చికిత్స వాహనం వెళ్లి చికిత్సలు అందిస్తుందని అన్నారు. పశువులకు ఇబ్బంది కలగకుండా సిబ్బంది ప్రస్తుత పరిస్థితుల్లో ఉన్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పశువులకు ఏవైనా జబ్బులు కలిగినచో ఫోన్ చేయగానే వెంటనే వెళ్లి చికిత్స చేస్తున్నామని అంబులెన్స్ సిబ్బంది తెలిపారు.

# కరెంటు లోవోల్టేజి సమస్యను పరిష్కరించండి

**తెలుగు వెలుగు వనపర్తి నవంబర్ 13**



పెబ్బేరు మండలంలో కంచిరావుపల్లి గ్రామం లో విద్యుత్ ట్రాన్స్ఫారం లేక లోవోల్టేజ్ సమస్యతోటీవీలు,ఫ్యాన్లు,ఎలక్ట్రికల్ సామాన్లు కాలిపోతున్నాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తుల బాల గౌడ్ గురువారం రోజు పెబ్బేరు విద్యుత్ శాఖ ఏఈ కి వినతి పత్రం అందజేశారు.గ్రామంలో జమ్ములమ్మ గుడి దగ్గర,ఊర బావి దగ్గర,బీరప్ప గుడి దగ్గర,100 కేవీస్ ట్రాన్స్ఫారాలు ఏర్పాటు చేయాలని ఆయన కోరుతూ,జమ్ములమ్మ గుడి దగ్గర ఉన్న ఇండస్ట్రియల్ కనెక్షన్ ను గ్రామానికి సరిపడా చేసే విధంగా చూడాలని ఏఈని కోరినారు. కరెంటు లోవోల్టేజ్ సమస్యను ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి దృష్టికి తీసుకు వెళుతున్నట్లు ఆయన తెలిపారు.ఎమ్మెల్యే దగ్గర నుండి 100 కేవీస్ ట్రాన్స్ఫర్లు మంజూరు కి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# న్యాయవాది అని తెలిసి కూడా న్యాయవాదిపై పోలీసులు దాడి

**ఆర్మూర్ తెలుగు వెలుగు నవంబర్ (13)**





నిర్మల్ పోలీసులునిర్మల్ న్యాయవాది అయిన పుట్ట అనిల్ కుమార్ పై అకారణంగా ఆవేశంతో నిర్మల్ టౌన్ పోలీసు తాను పోలీసులు అనే విషయాన్ని కూడా మరిచి ఎదుటి వ్యక్తి ఒక న్యాయవాది అనే విషయాన్ని కూడా తాను మరిచి కోర్టు ప్రాంగణంలోనే దాడి చేయడమే కాకుండా న్యాయవాది కారును సైతం బద్దలు కొట్టడం, కారులో ఉన్న సీట్లను సైతం చింపేయడం ఓ ఉన్మాదిగా ప్రవర్తించడాన్ని నిరసిస్తూ ఈరోజు ఆర్మూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జక్కుల శ్రీధర్, ప్రధాన కార్యదర్శి జెస్సు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో కోర్టు విధులను బహిష్కరించి దాడి చేసినటువంటి కానిస్టేబుల్ పై ఈ సంఘటనకు సంబంధించిన పై అధికారులపై వెంటనే కేసులు నమోదు చేయాలని, ఉద్యోగాల నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ తీర్మానం చేయడమైనది.

# వ్యవసాయ కళాశాల విద్యార్థులు సేంద్రియ వ్యవసాయంపై కార్యక్రమం

**ఝరాసంగం ప్రతినిధి తెలుగు వెలుగు నవంబర్ 13**



డిటిఎస్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఝరాసంఘం మండలంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో రూరల్ అగ్రికల్చర్ ప్రోగ్రాం నిర్వహించబడింది ఈ కార్యక్రమంలో విద్యార్థులు రైతులు మమేకమై పంటలు ఎలా పెంచాలో సాంకేతిక పద్ధతులు నేల పరిరక్షణ విత్తనాల ఎంపిక నీటి వినియోగ సమర్థతపై అవగాహన కల్పించడం జరిగింది. కృషి విజ్ఞాన శాస్త్రవేత్తలు సాగు నీరు వాతావరణం ఒకదానిపై ఒకటి ఆధారపడి ఉన్నాయని నాణ్యమైన విత్తనాలను ఆరోగ్యకరమైన పంటలను ఇస్తాయని ఎరువులు అధికంగా వాడకుండా సేంద్రియ ఎరువులపై ఆధారపడడంతో పంట అధిక దిగుబడును రావడానికి అవకాశం ఉంటుందని కృషి జ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తను సూచించడం జరిగింది. సేంద్రియ ఎరువుల వాడకం జీవామృతం.ఎరువుల తయారీ విధానం వంటి అంశాలపై శాస్త్రవేత్తలు వివర్నాత్మకంగా సూచించారు.

# భారతీయుల్లో దేశభక్తి, స్ఫూర్తిని కలిగించే గేయం"వందేమాతరం "

- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 13**



స్వాతంత్ర ఉద్యమంలో కోట్లాదిమంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న శుభసందర్భంలో ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని, అందులో భాగంగానే బిజెపి కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వందేమాతరం గేయాలాపన కోసం ప్రోగ్రామ్స్ నిర్వహించడం జరుగుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. వందేమాతరం 150 వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని హుజురాబాద్ బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు తూర్పాటి రాజు ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో వందేమాతరం గేయాలపన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ వందేమాతరం గేయాన్ని నవంబర్ 7, 1875 న బంకించంద్ర సెటర్జీ రచించారన్నారు. ప్రధానంగా ఈ గీతం స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, భారతీయుల్లో చైతన్యాన్ని, స్ఫూర్తి , దేశభక్తి నీ రగిల్చిందన్నారు . అలాంటి గొప్పనైన వందేమాతరం దేశ జాతీయ గేయం అయిందన్నారు.

# సాంప్రదాయబద్ధంగా సన్యాస కార్యక్రమం

**ఆర్మూర్ తెలుగు వెలుగు నవంబర్ (13)**



నందిపేట మండలంలో శ్రీ కేదారేశ్వర ఆశ్రమంలో గత మూడు రోజులుగా కేదారేశ్వర ఆశ్రమంలో శ్రీశ్రీశ్రీ పరమహంస పరివ్రాజక బాలయోగి శ్రీరాములు మహారాజు సన్యాస దీక్ష కార్యక్రమంలో భాగంగా ఈరోజు మూడవరోజు ఉదయం గోదావరి నది స్నానమాచరించి జగద్గురు శ్రీశ్రీశ్రీ హంపి విరూపాక్ష విద్యారణ్య భారతి చేతుల మీదుగా కాషాయ వస్త్రాలను స్వీకరించి సన్యాస దీక్షను తీసుకోవడం జరిగింది.గత మూడు రోజులుగా ఆశ్రమంలో సాంప్రదాయ బద్ధంగా సన్యాస దీక్ష కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది.

# ఎలక్ట్రిసిటీ యూనియన్ నేతలకు ఘన సన్మానం

### జిల్లా అధ్యక్షుడిగా తంగెడ మహేందర్‌రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎండి ఫారుక్

**తెలుగు వెలుగు కరీంనగర్, నవంబర్ 13**



తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ ఎన్నికల్లో జిల్లా అధ్యక్షుడిగా తంగెడ మహేందర్‌రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎండి ఫారుక్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా టౌన్-8 సెక్షన్ సిబ్బంది వారిని ఘనంగా సన్మానించి అభినందించారు.కార్యక్రమంలో ఏఈ ఫసి అహ్మద్, సబ్ ఇంజనీర్ మానస, లైన్మెన్ ఆసిరి ప్రకాశ్, మద్దెల రవీందర్, ఎం.జితేందర్, వి.రాజు, ఏఎల్ఎంలు అనిల్, రమేష్, సిహెచ్.హరికృష్ణ, శ్రీకాంత్, హరికుమార్, ఈఆర్పి చారి, అన్మాన్ కే.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ



**(తెలుగు వెలుగుప్రతినిధి జమ్మికుంట)**
పి ఎస్ కే ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పొనగంటి సాత్విక్ పటేల్ ఆధ్వర్యంలో పొనగంటి పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జమ్మికుంట టౌన్ ఎస్ఐ శ్రీ సతీష్ గౌడ్ హాజరై బ్యాగులను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమములో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు , విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ ఆకస్మిక తనిఖీ





**తెలుగు వెలుగుప్రతినిధి జమ్మికుంట)**
జమ్మికుంట పట్టణంలో సెరా లైఫ్ అనే పేరుతో నడుస్తున్న క్లినిక్ ను హుజురాబాద్‌జి డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రిజిస్ట్రేషన్ లేకుండా క్లినిక్ నడుపుతున్నారని చట్టపరంగా రిజిస్ట్రేషన్ చేసుకొని క్లినిక్ ను నడుపుకోవాలని రిజిస్ట్రేషన్ వచ్చే వరకు క్లినిక్ ను మూసివేయాలని క్లినిక్ ను నిర్వాహకునికి సూచించినట్లు తెలిపారు. ప్రజలు ఎవరైనా అర్హత గల వైద్యులచే వైద్యం చేయించుకోవాలని అర్హత లేని వైద్యులచే వైద్యం చేసుకోవద్దని ప్రజలందరూ ప్రభుత్వ వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.
ఇక్కడ సబ్ యూనిట్ ఆఫీసర్ రాజేందర్ రాజు, సిబ్బంది నరేందర్ తో పాటు తదితరులు ఉన్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శుక్రవారం నవంబర్ 14 2025

# నియోజకవర్గంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సుడిగాలి పర్యటన

**తెలుగు వెలుగు దమ్మపేట మండల ప్రతినిధి నవంబర్ 13**



1)గండుగులపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించి, యువభారత్ శక్తీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా, "చదువు వల్లనే నేను ఎమ్మెల్యే అయ్యాను అని చెప్పారు చదువుతో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చుఅని చెప్పారు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని కష్టపడి చదవాలని విద్యార్థులకు సూచించారు. 2)గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో దమ్మపేట మండలానికి చెందిన లబ్ధిదారులకు ?11,24,500 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. "ప్రజల బాధలో నేను కూడా భాగమే, ప్రజలకు సహాయం అందించడం నా బాధ్యత," అని చెబుతూ, పేద కుటుంబాలకు ఉపశమనం అందించడానికి తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలిపారు. 3)అన్నపురెడ్డిపల్లి మండలం కట్టుగూడెం,నరసాపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి, రైతులతో పంట పరిస్థితుల గురించి చర్చించారు. "రైతు చెమట చుక్క విలువైనది, పంట కొనుగోలు త్వరితగతిన జరగాలి, ఎక్కడా ఆలస్యం ఉండకూడదు,"

# రాష్ట్రంలోని అధిక నిధులు జగిత్యాలకు మంజూరు అయ్యాయి : ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**తెలుగు వెలుగు జగిత్యాల జిల్లా నవంబర్ 13**



రాష్ట్రంలోనే అధిక నిధులు జగిత్యాల నియోజకవర్గం కు మంజూరు అయినాయని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు గురువారం జగిత్యాల పట్టణం 15వ వార్డు శంకులపల్లి లో మెప్మా ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు అనంతరం వార్డులో 15 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణా పనులకు భూమి పూజ చేశారు అనంతరం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ కేంద్రం మద్దతు ధర 2300 ప్రకటించిన ఎఫ్ సి ఐ నిబంధన వల్ల రాష్ట్రం ధాన్యం సేకరణ తో రాష్ట్ర ప్రభుత్వానికి మూడు వేల కోట్ల నష్టం వస్తుందని ఈ నష్టం కేంద్ర ప్రభుత్వం భరించాలని తెలుపుతూ రైతులు పండించిన వరి ధాన్యం ఆరబెట్టి కొనుగోలు సెంటర్లో అమ్మడం ద్వారా ప్రభుత్వ మద్దతు ధర పొందవచ్చునని రైతులు తాము పండించిన పంటను దళారులకు అమ్మ వద్దని దళారులను నమ్మి మోసపోవద్దు అని తెలియజేశారు రైతులు నూతన సాంకేతికతను ఉపయోగించి దేశంలో రాష్ట్రంలో రిమాండ్ ఉన్న ఉత్పత్తులను పండించాలని అప్పుడే రైతులకు లాభాలు బాగుంటాయని తెలిపారు కండ్ల పెల్లి చెరువు పునరుద్ధరణకు 27 లక్షలు మంజూరు చేశామని అధికారుల నిర్లక్ష్యంతో నాసిరకం పనులు జరిగాయని తెలుపుతూ లింగంపేట్ గోవిందు పల్లి లో మెప్మా ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు ఏర్పాటు చేయాలని తన దృష్టికి వచ్చిందని కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తామని పేర్కొన్నారు లేఅవుట్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని ప్లాట్లు పెట్టేటప్పుడే యజమానులు ఆలోచన చేయాలని తెలుపుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా మెప్మా కు ఆదాయం రావడం అభినందనీయమని మహిళా సంఘాలు స్టీల్ బ్యాంక్ ఏర్పాటుతో శుభ కార్యక్రమాలకు ఇవ్వడం వల్ల ఆదాయం పొందే అవకాశం ఉందని ఆదాయ మార్గాల సృష్టించుకోవాలని పేర్కొన్నారు

# అక్కంపేట పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

### సామాజిక సేవలో ముందుండే సిరిమళ్ళ హరినాథ్ మానవతా మనిషి

**తెలుగు వెలుగు ఆత్మకూరు, నవంబర్ 13:**



సామాజిక సేవా భావంతో అక్కంపేట గ్రామానికి గర్వకారణంగా నిలిచిన స్థానిక దాత సిరిమళ్ళ హరినాథ్ మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. సుమారు ?30 వేల రూపాయల ఖర్చుతో అక్కంపేటలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 70 మంది విద్యార్థులు క్రీడా దుస్తులు అందుకున్నారు. హరినాథ్ మాట్లాడుతూ, గ్రామంలోని పిల్లలు చదువులోనే కాకుండా క్రీడల్లో కూడా రాణించాలని, అందుకు అవసరమైన సదుపాయాలు కల్పించడమే తన లక్ష్యమని తెలిపారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో క్రీడల ప్రాధాన్యం ఎంతోముఖ్యమని ఆయన వివరించారు. భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధి కోసం తాను చేయగల సహకారాన్ని కొనసాగిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల తరఫున హరినాథ్ కి సన్మానం చేసి, ఆయన సేవాభావాన్ని అభినందించారు. హెడ్మాస్టర్ ఎడ్ల ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ, "హరినాథ్ ఎల్లప్పుడూ పాఠశాల పిల్లల మేలు కోసం ముందుంటారు. గ్రామంలో ఇలాంటి దాతలు ఉండటం అదృష్టం" అన్నారు.

# ఇరుకు రోడ్డు మూలమలుపు రాత్రి అయితే మందుబాబుల పార్కింగ్ తో రోడ్ల పైన తప్పని తిప్పలు

### వైన్ షాపు ఇక్కడ నుండి ఎత్తివేయాలని నిరసన రోడ్డు వెడల్పు కోసం మున్సిపల్ కమిషనర్ కు మెమొరండం

**తెలుగు వెలుగు ఎద్దపెల్లి జిల్లా ప్రతినిధి**



స్థానిక హనుమాన్ నగర్ వాటర్ ట్యాంక్ చౌరస్తా 8వ కాలనీ వద్ద గల హనుమాన్ గుడికి వెళ్లే దారిలో గల వైన్ షాపు వల్ల ఇరుకు రోడ్డు మూలమలుపు ఉదయం సాయంత్రం ఈ దారిలో చాలామంది బడులకు బడులకు వెళ్లేవారు కాకుండా దగ్గరలో వాటర్ ప్లాంట్ లు ఉండడం వల్ల సెంటర్ పాయింట్ అవడం వల్ల జనాలందరూ ఈ రోడ్డు గుండానే వెళ్లడానికి ప్రయత్నం చేస్తారు. ఇప్పుడు వైన్ షాప్ ముందు పట్టా భూమి యజమాని ఇల్లు కట్టే ప్రయత్నంలో పునాది తీయడం వల్ల రోడ్డుకు ఆనుకొని వైన్ షాపు ఉండడంవల్ల రోడ్డు ఇంకా చాలా ఇరుకుగా అయిపోయింది. సాయంత్రం సమయంలో వైన్ షాపు వచ్చే వాహనాల పార్కింగ్ మొత్తం రోడ్డుపైనే ఆక్రమించి మనుషులు కూడా వెళ్లకుండా తయారవడం ఇదే కాకుండా ఇంకా వైన్ షాప్ లో జరిగే గొడవలు రోడ్డు మీదకు వచ్చి తన్నుకోవడం వల్ల వీటన్నిటి వల్ల ప్రతిరోజూ ఇటుగా వెళ్లే మహిళలు పిల్లలు వృద్ధులు నానా ఇబ్బందులు పడుతున్నారు.

# గీసుగొండలో దొంగతనాల నివారణకు ప్రజల సహకారం అవసరం

**– పోలీసు విజ్ఞప్తి**

**తెలుగు వెలుగు గీసుగొండ, నవంబర్ 13:**



ఇటీవలి కాలంలో గీసుగొండ మండలంలోని కొన్ని గ్రామాలలో దొంగతనాలు చోటుచేసుకోవడంతో, స్థానిక పోలీసులు ప్రజలను అప్రమత్తంగా ఉండాలని కోరారు. గీసుగొండ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ విశ్వేశ్వర్ మాట్లాడుతూ %-% "ప్రజల సహకారమే నేరాల నివారణకు ప్రధాన బలం" అని పేర్కొన్నారు. రాత్రి వేళల్లో ఇళ్ల తలుపులు, కిటికీలను బిగించి మూసి ఉంచాలని, ఇంటి ముందు, వెనుక లైట్లు వెలిగించి ఉంచాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు గమనించిన వెంటనే గీసుగొండ పోలీస్ స్టేషన్ లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బంగారు నగలు, నగదు వంటి విలువైన వస్తువులను ఇంట్లో కాకుండా సురక్షిత ప్రదేశాల్లో భద్రపరచాలని, ఇళ్ల వద్ద సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా దొంగతనాలను ముందుగానే అరికట్టవచ్చని ఇన్స్పెక్టర్ విశ్వేశ్వర్ తెలిపారు. అలాగే గ్రామాల యువత అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరించాలని కోరారు. "మీ భద్రత %-% మా బాధ్యత" అంటూ గీసుగొండ పోలీసులు ప్రజల సేవలో ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు.

# పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం

**ఝురాసంగం ప్రతినిధి తెలుగు వెలుగు నవంబర్ 13**



ఝురాసంగం మండలంలోని ఈ దూలపల్లి గ్రామంలో పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించబడింది ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు అందరూ హాజరయ్యారు. మండల విద్యాధికారిచేతుల మీదుగా ఉపాధ్యాయులందరికీ ఘనంగా సన్మానించడం జరిగింది.ముఖ్య అతిథిగా పిఆర్టియు అధ్యక్షుడు ప్రభువు కాంప్లెక్స్ హెచ్ఎంలు,సిఆర్పిలు, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సుడిగాలి పర్యటన

**తెలుగు వెలుగు దమ్మపేట మండల ప్రతినిధి నవంబర్ 13**



1)గండుగులపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించి, యువభారత్ శక్తీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా, "చదువు వల్లనే నేను ఎమ్మెల్యే అయ్యాను అని చెప్పారు చదువుతో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చుఅని చెప్పారు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని కష్టపడి చదవాలని విద్యార్థులకు సూచించారు. 2)గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో దమ్మపేట మండలానికి చెందిన లబ్ధిదారులకు ?11,24,500 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. "ప్రజల బాధలో నేను కూడా భాగమే, ప్రజలకు సహాయం అందించడం నా బాధ్యత," అని చెబుతూ, పేద కుటుంబాలకు ఉపశమనం అందించడానికి తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలిపారు. 3)అన్నపురెడ్డిపల్లి మండలం కట్టుగూడెం,నరసాపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి, రైతులతో పంట పరిస్థితుల గురించి చర్చించారు. "రైతు చెమట చుక్క విలువైనది, పంట కొనుగోలు త్వరితగతిన జరగాలి, ఎక్కడా ఆలస్యం ఉండకూడదు," అని అధికారులకు సూచిస్తూ, రైతు సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 4)వినాయకపురం,వేదంతపురం గ్రామాలలో కొత్తగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభించారు. ప్రతి అర్హుడికి ఇందిరమ్మ గృహం కట్టించడమే మన కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం అని చెబుతూ, పేదల ఆత్మగౌరవాన్ని పెంచే లక్ష్యంతోనే ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తుందని తెలిపారు

# సదశివాపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సంగారెడ్డి బిఆర్ఎస్ ఎమ్మెల్యే చింత ప్రభాకర్. .

**సంగారెడ్డి జిల్లా/తెలుగు వెలుగునవంబర్ 13.**



రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేసి, చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే సూచించారు...ప్రతి రైతు చెమటతో పండించిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు...అకాల వర్షాలతో ఇబ్బంది పడుతున్న రైతులు, ఇంకా ఇబ్బంది పడకుండా కొనుగోలు కేంద్రాల్లో తగినంత గనులు, బరువులు, గోడౌన్ సౌకర్యాలు, తూకం పరికరాలు సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు... ధాన్యం కొలత, రవాణా, నిల్వ, చెల్లింపుల ప్రక్రియలో పారదర్శకత తప్పనిసరిగా పాటించాలని, రైతులను ఎక్కడా ఇబ్బంది పెట్టకూడదని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ స్పష్టం చేశారు. ధాన్యం చెల్లింపులు ఆలస్యం కాకుండా బ్యాంకులతో సమన్వయం చేయాలని సూచించారు...తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ దలారి వ్యవస్థ లేకుండా చేసి, ధాన్యం ఉత్పత్తులో దేశానికి ఆదర్శనంగా తెలంగాణ నిలిచిందని అన్నారు. ..ఆలస్యం కాకుండా వెంటనే రైతుల ఖాతాలోజమ చెసిన వ్యక్తి కెసిఆర్ అని గుర్తు చేశారు ...

# మంత్రి పొంగులేటిని మర్యాదపూర్వకంగా కలసిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

**తెలుగు వెలుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 13**



రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తో పాటు పాల్వంచకు చెందిన కాంగ్రెస్ ముఖ్య నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం కల్లూరు మండలం పరిధి నారాయణపురం గ్రామంలోని పొంగులేటి స్వగృహంలో ఆయనను కలసి ఇందిరమ్మ గృహాల నిర్మాణాలపై,జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు పై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రిని శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలే జానకిరెడ్డి,మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రం శెట్టి ముత్తయ్య, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు,కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మహేష్, వై. వెంకటేశ్వరరావు,ఉండేటి శాంతి వర్ధన్,సామా వెంకటరెడ్డి,డిష్ నాగేశ్వరరావు,అజ్మీర జగదీష్, బాబ్ సింగ్,చిట్యాల సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సౌదా కంపెనీ హెచ్ఆర్ కు వినతి పత్రం అందజేసిన జేఏసీ నాయకులు

### వీకే -7 ఓసీ ఆఫ్ లోడింగ్ జేఏసీ పాత వారి ఉద్యోగాల అవకాశాలపై వినతి పత్రం.

**తెలుగు వెలుగుభద్రాది కొత్తగూడెం జిల్లా నవంబర్ 13**



చుంచుపల్లి :వి కె ఓ సీ ప్రాజెక్ట్ ఓబి కంపెనీ సౌధ పాత కార్మికుల ఉద్యోగ నియామకాల విషయంలో అవలంబిస్తున్న తీరుపై గురువారం సౌధ కంపెనీ హెచ్ఆర్ వాసుదేవ్ కి జేఏసీ కార్మిక సంఘం నాయకులు వినతి పత్రం అందజేసారు. అనంతరం జేఏసీ నాయకులు మాట్లాడుతూ దాదాపు 20 సంవత్సరాలు నుంచి ఓబీలలో పనిచేస్తున్న పాత కార్మికులను కొత్తగా టెండర్ పొందినటువంటి సౌదా కంపెనీ ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా పాతవారిని పక్కన పెట్టి కొత్తవారిని ఉద్యోగ అవకాశం కల్పించడం జరుగుతుంది. ఈ విషయమై కార్మికులందరికీ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి ఒక్క కార్మికుడికి అన్యాయం జరగకుండా అన్ని కార్మిక సంఘాల నాయకులు కలిసి కంపెనీ వారికి భవిష్యత్తులో ఏ ఒక్క కార్మికుడికి అన్యాయం జరిగిన ఉద్యోగానికి తీసుకోకుండా మొండి వైఖరి ప్రదర్శిస్తున్న యాజమాన్యం నిరంకుశ వైఖరికి నిరసనగా కార్మిక సంఘాలన్నీ కూడా పోరాటానికి సిద్ధమవుతాయని తెలియజేస్తూ దానికి పూర్తి బాధ్యత యాజమాన్యం వహించాలని తెలియజేస్తూ యాజమాన్యానికి వివరించడం వివరించినట్లు తెలిపారు.

# 42%రిజర్వేషన్స్ బీసీ లకు రాజ్యాంగ సవరణ చేసి, 9వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ -బీసీ ధర్మ పోరాట దీక్ష పిలుపు

**తెలుగు వెలుగు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నవంబర్ 13**

: హుస్నాబాద్ లో 13.11.2025 గురువారం రోజున బీసీ జె ఎ సి పిలుపు మేరకు 42%రిజర్వేషన్స్ బీసీ లకు రాజ్యాంగ సవరణ చేసి, 9వ షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్ తో హుస్నాబాద్ పట్టణం లోని అంబేద్కర్ చౌరస్తా లో ధర్మ పోరాట దీక్ష జరిగింది., రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలని, అఖిల పక్షాన్ని ఢిల్లీ కి తీసుకెళ్ళే భాద్యత రాష్ట్ర ప్రభుత్వం దే నని, కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లును ఆమోదంచేసి బీసీ లకు రిజర్వేషన్స్ కల్పించాలని దీక్ష లో పాల్గొన్న వక్తలు తెలియజేసారు. రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సినద%శీ%త చేసిందని, ఇపుడు కేంద్ర%శీ% దీనికి పూర్తి బాధ్యత వహించాలన్నారు. కేంద్రం బీసీ లకు అనుకూలంగా



ఉంటుందో, లేక బీసీ ల ద్రోహి గా ఉంటుందో కేంద్రం పైనే ఆధారపడి ఉంటుందన్నారు. బీసీ జె ఎ సీ పిలుపు నిచ్చిన ఆష్టాంగ ఆందోళన కు బీసీ సమాజం, సహచర సామాజిక కులాలు స్పందించి, ఉద్యమం లో భాగస్వాములు కావాలన్నారు. ఈ దీక్ష లో కాంగ్రెస్, బి ఆర్ ఎస్, సి. పి. ఐ, బి ఎస్ పి పార్టీలు, జె ఎ సి హుస్నాబాద్ నియోజకవర్గం, మాలమహానాడు, జనజాగృతి కళాసమితి, బీసీ కుల సంఘాలు పాల్గొన్నాయి. ఈ దీక్ష బీసీ జె ఎ సి కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ దీక్ష లోసిద్దిపేట జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ కేడం లింగమూర్తి, హుస్నాబాద్ సింగిల్ విండో ఛైర్మన్ బోలిశెట్టి శివయ్య, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు చిత్తారి రవీందర్, మాజీ ఎం పి పి ఆకుల వెంకన్న, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు అన్వర్, బి ఎస్ పి నియోజకవర్గం అధ్యక్షులు పచ్చిమట్ల రవీందర్ గౌడ్, సి పి ఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేష్, ఓయూ జె ఎ సీ, కాంగ్రెస్ నాయకులు గంపల శ్రీనివాస్, జె ఎ సీ నాయకులు ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, మెతుకు కొమురయ్య,మాజీ కౌన్సిలర్ చిత్తారి పద్మ,నాయిని రజిత,కోడూరి శ్రీదేవి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెరుమాండ్ల నర్సాగౌడ్,గట్టు రాములు,కోడం ప్రభాకర్,బీసీ ఐక్య వేదిక నాయకులు మార్క అనిల్ గౌడ్, మాజీ కౌన్సిలర్ ఉపెరుక భాగ్య రెడ్డి,వల్లపు రాజు, పున్న సది,భూక్య సరోజన బూర వెంకన్న, ముక్కెర సంపత్, బొంగోని శ్రీనివాస్ గౌడ్, అలువోజు రవీందర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు వడ్డేపల్లి వెంకట రమణ,కోమటి సత్యనారాయణ నాయిని రజిత, అనిల్, మాలమహానాడు నాయకులు వెన్న రాజు, కిషోర్, నోముల బాలయ్య, ఎండి హాసన్,పచ్చిమట్ల శ్రీకాంత్, శివ, బొల్లి శ్రీనివాస్, కేశవేణి రమేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలయ్య, సంపత్, శ్రీనివాస్ యాదవ్, కోహెడ కొమురయ్య, గాజుల భగవాన్, ముడిక సంపత్, మెతుకు లక్ష్మణ్, పొన్నం మల్లయ్య, కాషబోయిన సాంబరాజు,మాజీ సర్పంచ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కళా ఉత్సవ్ రాష్ట్ర స్థాయి విజేతలను అభినందించిన కలెక్టర్..

**తెలుగు వెలుగు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్13**



నవంబర్ 6,7 తేదీలలో హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ్ పోటీలలో జిల్లా నుండి హాజరైన 26 మంది బృందంలో 8 మంది విద్యార్థిని విద్యార్థులు బహుమతులు సాధించి నందుకు గాను జిల్లా కలెక్టర్ ఆయా విద్యార్థులను అభినందించారు. ఈ ఎనిమిది మంది బృందం జిల్లాకలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ని కలిసి రాష్ట్రస్థాయి పోటీల విశేషాలను వివరించారు. వీరిలో వి అన్విత విజువల్ ఆర్ట్స్ (2డి) లో రాష్ట్ర స్థాయి ప్రథమ బహుమతి పొంది, పూణే లో జరిగే జాతీయ స్థాయి కళా ఉత్సవ్ పోటీలలో పాల్గొంటున్నందుకు ప్రత్యేకంగా అభినందించారు.

రాష్ట్ర స్థాయి బహుమతులు పొందిన విద్యార్థుల వివరాలు:

1. వి అన్విత, విజువల్ ఆర్ట్స్ (2డి) – ప్రథమ బహుమతి
2. ఎం. ధవళ, శాస్త్రీయ నృత్యం – ద్వితీయ బహుమతి
3. సేవిత శ్రీ వైష్ణవి, గాత్ర సంగీతం – ద్వితీయ బహుమతి
4. జి. అభినవ్ భవన్, వాద్య సంగీతం – ద్వితీయ బహుమతి
5. . భావన, వాద్య సంగీతం – తృతీయ బహుమతి
6. పి. శ్రీ వైష్ణవి, బీ మీనామృత, – విజువల్ ఆర్ట్స్ (3డి) గ్రూప్ – ప్రోత్సాహక బహుమతి
7. సుగంధీని, విజువల్ ఆర్ట్స్ –3డి – ప్రోత్సాహక బహుమతి.

# నేడు బాలల దినోత్సవాన్ని, రాష్ట్రస్థాయి బాలమిత్ర అవార్డులప్రధాన కార్యక్రమం మినీ రవీంద్ర భారతి లో విజయవంతం చేయండి

– వలస సుభాష్ చంద్రబోస్ రాష్ట్ర అధ్యక్షుడు బాలల హక్కుల ప్రజా వేదిక

**తెలుగు వెలుగు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నవంబర్ 13**



సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ప్రముఖ సంఘ సేవకులు బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్రబోస్ విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు బాలల దినోత్సవ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో బాలమిత్ర అవార్డులు ప్రధాన కార్యక్రమం మా నాన్నగారైన కీర్తిశేషులు వలస శంకరయ్య జ్ఞాపకార్థం రవీంద్ర భారతి హాల్ హైదరాబాద్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారి విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు ప్రముఖులు హాజరవుతారని ఆయన తెలిపారు చిన్నారి బాల బాలికలకు వారిలో నైపుణ్యాలు వెలికి తీసేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్టు ఆయన తెలిపారు వారిలో దాగివున్న సృజనాత్మ శక్తి పెంచేందుకు దోదపడుతుందని వారు తెలుపుతూ వివిధ రంగాలైన చిన్నారి విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో బాలమిత్ర అవార్డులు ఈ నైపుణ్యము ఉన్న విద్యార్థులకువివిధ రంగాలు. దేశభక్తి పాటలు. భరతనాట్యం. గిటార్. కీబోర్డు ప్లేయింగ్. ఫ్లూటు. పర్వతాహెూరన. యోగా. చిత్రలేఖనం. కార్టూన్స్. కవిత్వం జానపద నృత్యం. జానపద పాటలు. మిమిక్రీ .మ్యాజిక్. సైకిలింగ్. వాలీబాల్. కబడ్డీ. కోకో బ్యాట్మెంటన్. చెస్. ఫుట్బాల్. రన్నింగ్. జాతీయ సమైక్యత శిబిరం.. కరాటే. కూచిపూడి. కోలాటం. తబలా. బతుకమ్మ. స్విమ్మింగ్. బాస్కెట్బాల్. స్కిటింగ్. .టెన్నిస్ . అర్చరి .ఈ రంగాలలో నైపుణ్యం గల విద్యార్థులకు రాష్ట్ర స్థాయి బాలమిత్ర అవార్డులు ఘనంగా నిర్వహిస్తున్నట్టు ఆయనే తెలిపారు కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు బాలల హక్కుల కోసం పనిచేసే వ్యక్తులు బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర కమిటీ నాయకులు పాల్గొంటారని ఆయన తెలిపారు 37

# 16న జరిగే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

- ప్రజాసంఘాల ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నాం
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా


**తెలుగు వెలుగు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 13**



కొత్తగూడెం :: సింగరేణి సంస్థ సౌజన్యంతో స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సారధ్యంలో ఈ నెల 16న మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా తెలిపారు. ఈ జాబ్ మేళాలో 65 కంపెనీలకు పైగా పాల్గొననున్నాయని, మూడువేలకుపైగా ఉద్యోగాల కల్పనా లక్ష్యంగా జాబ్ మేళా నిర్వస్తున్నట్లు తెలిపారు. సంస్థ ద్వారా విడుదలైన క్యూయర్ కోడ్ ద్వారా అప్పటివరకు మూడు వేలమంది నిరుద్యోగులు తమ పేర్లు నమోదు చేసుకున్నారని తెలిపారు. కొత్తగూడెం క్లబ్బులో ఉదయం 9 గంటల నుంచి ఐదు గంటలవరకు జాబ్ మేళా నిర్వహిస్తున్నారని, శిభిరంలో కూడా నమోదు ప్రక్రియ చేపట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. శిభిరాన్ని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి భట్టి భట్టి విక్రమార్క, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రారంభిస్తారని, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సింగరేణి అధికారులు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. జిల్లాతోపాటు ఇతర జిల్లా నిరుద్యోగులకు కూడా అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. సిపిఐ, యువజన, విద్యార్థి, మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు సాబీర్ పాషా తెలిపారు.

# టెన్త్ ఫీజు గడువు నేడే లాస్ట్.!

**సంగారెడ్డి జిల్లా/తెలుగు వెలుగునవంబర్ 13.**



పదో తరగతి పరీక్షలకు ఫీజు చెల్లింపు గడువు నేటితో (గురువారం) ముగియనున్నట్లు సంగారెడ్డి జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఇంకా ఫీజు చెల్లించని వారు సాయంత్రంలోగా ప్రక్రియ పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# “ జర్నలిస్టు దేవదాసును పరామర్శించిన డీజేఎఫ్ రాష్ట్ర, జిల్లా నాయకులు



**సంగారెడ్డి జిల్లా/తెలుగు వెలుగునవంబర్ 13.**

: ఇటీవల కంటి శస్త్ర చికిత్స చేయించుకున్న సీనియర్ జర్నలిస్టు, డీజేఎఫ్ నాయకుడు దేవదాసును డీజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యాదగిరి, జిల్లా అధ్యక్షుడు రాపాక విజయరాజు పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. దేవదాస్ పట్ల చూపిన ఆప్యాయతకు కుటుంబ సభ్యులు నేతలకు కృతజ్ఞతలు తెలిపారు

# 164 మంది టీచర్ల పదవీ విరమణ

**సంగారెడ్డి జిల్లా (తెలుగు వెలుగునవంబర్ 13.**



సంగారెడ్డి జిల్లాలో 2026 సంవత్సరంలో పదవీ విరమణ చేయనున్న ప్రభుత్వ టీచర్ల జాబితాను జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు గురువారం విడుదల చేశారు. డీఈఓ మాట్లాడుతూ.. జిల్లాలో 41 మంది సెకండరీ గ్రేడ్ టీచర్లు,123 మంది స్కూల్ అసిస్టెంట్ స్థాయి టీచర్లు పదవీ విరమణ చేయనున్నట్లు తెలిపారు.

# కూరగాయల సాగు.. ఎకరాకు రూ.9,600 సబ్సిడీ

**సంగారెడ్డి జిల్లా/తెలుగు వెలుగునవంబర్ 13.**



రాష్ట్రంలో ఏటా 10వేల ఎకరాల మేర కూరగాయల సాగు విస్తీర్ణం పెంచేందుకు ఉద్యానశాఖ చర్యలు చేపట్టింది. రైతులకు ఈ సీజన్ నుంచే ఎకరాకు రూ.9,600 సబ్సిడీని వారి ఖాతాల్లో జమ చేస్తోంది. అటు పలు రకాల కూరగాయల నారు కూడా సిద్ధం చేసింది. నారు అవసరం ఉన్నవారి నుంచి అప్లికేషన్లు తీసుకుంటోంది. నారు, సబ్సిడీ కావాల్సిన రైతులు సంబంధిత మండలాల్లో హార్టికల్చర్ ఆఫీసర్లకు దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు.

# డీజీపీ చేతులమీదుగా ప్రశంస పత్రం అందుకున్న వనపర్తి జిల్లా పీఆర్వో ను అభినందించిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ఐపీఎస్.

**పోలీసు ప్రతిభ సమాచారం సమయానికి, సమర్థంగా చేరవేయడం మీ శక్తి ఎస్పీ ప్రతిభకు గుర్తింపు –సేవకు గౌరవం పిఆర్వో డీజీపీ చేతులమీదుగా అందుకున్న ప్రశంస పత్రం**



హైదరాబాదులోని పేట్లబుర్జ్ సిటీ పోలీసు ట్రైనింగ్ సెంటర్ లో మూడు రోజులపాటు జరిగిన పీఆర్వోల శిక్షణ శిబిరం ఘనంగా ముగిసింది.ముగింపు కార్యక్రమంలో డీజీపీ శివదర్ రెడ్డి, ఐపీఎస్ శిబిరంలో ప్రతిభ కనబర్చిన పీఆర్వోలను అభినందించి,ప్రశంస పత్రాలు అందజేశారు.వనపర్తి జిల్లా పీఆర్వో ఎస్.రాజ గౌడ్ అద్భుత ప్రతిభ కనబర్చినందుకు తెలంగాణ రాష్ట్ర డిజిపి శ్రీ శివధర్ రెడ్డి ఐపీఎస్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నందున గురువారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపీఎస్ పిఆర్వో రాజా గౌడ్ ను అభినందిస్తూ సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.పీఆర్వో ప్రజలతో పోలీసులను కలిపే వంతెనలు కావాలి.ప్రతి సంఘటనలో పోలీసుశాఖ యొక్క నిజమైన రూపాన్ని సమాజానికి చేర్చడం మీ ముఖ్యమైన బాధ్యత.మీ మాట, మీ రాత ప్రజల్లో విశ్వాసం కలిగించేలా ఉండాలని సమాచారం స్పష్టంగా, సమయానికి అందించడం ద్వారా పోలీసుశాఖ ప్రతిష్ట మరింత పెరుగుతుందని ఈ సోషల్ మీడియా యుగంలో ప్రొఫెషనల్ కమ్యూనికేషన్ ఎంతో కీలకం” అని ఎస్పీ అన్నారు.

# డఫోడిల్స్ పాఠశాల విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

- జిల్లా స్థాయి యువజన ఉత్సవాల్లో డఫోడిల్స్ విద్యార్థుల ప్రతిభ
- మొత్తం 128 ప్రాజెక్టులలో డఫోడిల్స్ విద్యార్థులకు 1వ,4వ స్థానాలు
- రాష్ట్ర స్థాయికి ఎంపికైన వరంగల్ జిల్లాలో ఏకైక పాఠశాల ప్రాజెక్ట్గా నర్సంపేట డఫోడిల్స్ పాఠశాల
- వివేకానంద స్ఫూర్తి మనకు మార్గదర్శకం కావాలి
- కలెక్టర్ సత్య శారద పిలుపు!
- డఫోడిల్స్ విద్యార్థులు చూపిన కృషి, నిబద్ధత, ఆవిష్కరణాత్మక ఆలోచన కలెక్టర్‌ను మెప్పించాయి!
- పాఠశాల చెర్మన్ చింతల నరేందర్, సైన్స్ ఉపాధ్యాయుడు సాయి కిరణ్ కృషి ప్రశంసనీయం ౹ కలెక్టర్ అభినందనలు
- వరంగల్ జిల్లా లో గర్వంగా నిలిచిన డఫోడిల్స్ పాఠశాల

**తెలుగు వెలుగు నర్సంపేట ప్రతినిధి: కూస సుదర్శన్**



వరంగల్ జిల్లాలో ఏ అడ్డంకి వచ్చినా వెనక్కితగ్గకండి పరీక్షల్లో,జీవితంలో,లక్ష్య సాధనలో వివేకానంద స్ఫూర్తి మనకు మార్గదర్శకం కావాలి అని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో వరంగల్ లోని పోతన ఆడిటోరియంలో స్వామి వివేకానంద జన్మదినం సందర్భంగా జరిగిన యువజన ఉత్సవాల్లో డఫోడిల్స్ పాఠశాల విద్యార్థులు మరోసారి ప్రతిభ చాటారు.మొత్తం 128 ప్రాజెక్టులలో,డఫోడిల్స్ విద్యార్థులు మొదటి స్థానం మరియు నాలుగో స్థానం సాధించడం విశేషం.అంతేకాక, రాష్ట్ర స్థాయికి ఎంపికైన వరంగల్ జిల్లాలో ఏకైక పాఠశాల ప్రాజెక్ట్గా నిలిచినా నర్సంపేట లోని డఫోడిల్స్ పాఠశాల మరోసారి తన కీర్తి పతాకాన్ని ఎగురవేసింది.ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద డఫోడిల్స్ పాఠశాల విద్యార్థుల ప్రదర్శనను ప్రశంసిస్తూ కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ..మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది. సైన్స్, టెక్నాలజీ, ఆవిష్కరణలలో ముందుకు వెళ్లే దృఢసంకల్పం కలిగి ఉండాలి

# బాలికల వ్యక్తిత్వ వికాసానికి దోహదం: కలెక్టర్

**సంగారెడ్డి జిల్లా/పుల్కల్ మండలం/తెలుగు వెలుగు**



పుల్కల్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినీలు సంగారెడ్డి మండలం మంజీరా డ్యాము గురువారం సందర్శించారు. కలెక్టర్ ప్రావీణ్యత కలిసి విద్యార్థినీలు డ్యాం వద్దకు వెళ్లి అక్కడ విశేషాలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. బాలికలు ధైర్య సాహసాలు ఆత్మవిశ్వాసం పెరుగుతాయని పేర్కొన్నారు.

# కంట్లో కారం కొట్టి చోరీ.. 24 గంటల్లో నిందితుడి పట్టివేత

**సంగారెడ్డి జిల్లా/జోగిపేట్/తెలుగు వెలుగునవంబర్ 13.**



జోగిపేటలో నిన్న వృద్ధురాలు మన్నెమ్మ కంట్లో కారం కొట్టి బంగారు పుస్తెలతాడు అపహరించిన నిందితుడిని పోలీసులు 24 గంటల్లోనే అరెస్టు చేశారు. బ్రాహ్మణపల్లికి చెందిన నవీన్ (37) ఈ దారుణానికి పాల్పడ్డాడు. సీఐ అనిల్ కుమార్ మాట్లాడుతూ.. డిప్లొమా ఇంజినీరింగ్ చదివి, ఓ ప్రైవేట్ కంపెనీలో సూపర్వైజర్ గా పనిచేస్తున్న నవీన్ను సీసీ కెమెరాల ఆధారంగా గుర్తించి అరెస్టు చేసినట్లు తెలిపారు.

# రేపటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

**సంగారెడ్డి జిల్లా (తెలుగు వెలుగునవంబర్ 13.**



సంగారెడ్డిలోని జిల్లా కేంద్రంలో ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు 58వ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు అంజయ్య గురువారం తెలిపారు. 14న ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతాయని చెప్పారు. ప్రతిరోజు ఒక్కో కార్యక్రమం నిర్వహిస్తామని పేర్కొన్నారు. విలువైన సాయంత్రం 6 గంటలకు కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.

# ఏసీబీకి వలలో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్

**సంగారెడ్డి జిల్లా/తెలుగు వెలుగునవంబర్ 13.**



మరో అవినీతి అధికారి ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్గా పట్టుబడ్డారు. రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు ఇవాళ సోదాలు చేశారు. మరో అవినీతి అధికారి ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్గా పట్టుబడ్డారు. రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు ఇవాళ సోదాలు చేశారు. మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వరప్రసాద్, అసిస్టెంట్ వంశీ కలిసి రూ. 75 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు వారిని రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. ఇల్లు నిర్మాణానికి పర్మిషన్ నిమిత్తం ఈ డబ్బులు వసూలు చేసినట్లు ఏసీబీ అధికారులు నిర్ధారించారు."

# ప్రజా సంఘాల పోరాట ఫలితమే శ్రావణి కుటుంబానికి పరిహారం



**తెలుగు వెలుగు కొమురం భీం,ఆసిఫాబాద్**

దహేగం మండలం గేర్రె గ్రామం గత నెల 18వ తేదీన జరిగిన కుల దురహంకార హత్య పై ప్రజాసంఘాలు దఫలవారీగా పోరాట ఫలితంగానే గురువారం రోజున జిల్లా కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ స్పందించి శ్రావణి కుటుంబానికి ఆర్థిక సాయంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారు ఒక లక్ష రూపాయలు నగదు . నాలుగు లక్షల 12500 వేల రూపాయలు ప్రొసీడింగ్ కాపీలను శ్రావణి కుటుంబ సభ్యులకు అందజేశారు మహిళా సంఘాల ద్వారా ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవడం కోసం ప్రయత్నం చేస్తాము మరణించిన శ్రావణి చిన్న తమ్ముడికి గురుకుల పాఠశాలలో చదువుకోవడానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారన్నారు ఈ నెల 22వ తేదీన శ్రావణి కుటుంబానికి మరిన్ని డిమాండ్ ల సాధన కోసం కుటుంబానికి 5 ఎకరాల భూమి,ఒకరికి ఉద్యోగం,25లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఛలో కలెక్టరేట్ కార్యక్రమానికి జిల్లాలోని ప్రజానీకం తరలి వచ్చి శ్రావణికి కుటుంబానికి అండగా ఉండాలని కోరుతున్నాం.. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్,డివైఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు గెడం,టికానంద్,గుడిసెల ,కార్తీక్.సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాజేందర్.
డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు.దుర్గం. నిఖిల్ ఉన్నారు

# ఓయూ నుంచి డాక్టరేట్ పొందిన చుక్కలతను సన్మానించిన బిజెపి రాష్ట్ర నేతలు పుల్లెల పవన్, సొల్లు అజయ్ వర్మ

**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 13**



కరీంనగర్ పట్టణం ఉస్మాన్ పుర కు చెందిన చుక్క నరసయ్య పోచమ్మ , దంపతుల కూతురు చుక్కలత ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పొందిన సందర్భంగా తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు బిజెపి రాష్ట్ర నాయకులు.. సొల్లు అజయ్ వర్మ డాక్టర్ పుల్లెల పవన్ లు గురువారం రోజున ఆమెను ఘనంగా సన్మానించారు... ఉస్మానియా యూనివర్సిటీ సోషియాలజీ విభాగం నుంచి ప్రొఫెసర్ సునంద పాండే పర్యవేక్షణలో " రీసెర్చ్ స్కాలర్స్ ఆస్పిరేషన్స్, జాబ్ అపోర్చునిటీస్ అండ్ ఎడ్యుకేషనల్ వేస్టేజీ- ఏ కంపరేటివ్ స్టడీ ఆఫ్ సెలెక్టెడ్ యూనివర్సిటీస్ ఇన్ ఇండియా" అనే అంశంపై పరిశోధన పూర్తి చేసినందుకు గాను చుక్క లతకు ఓయూ పరీక్షల విభాగం డాక్టరేటును ప్రకటించింది. కరీంనగర్ ఉస్మాన్ పుర కు చెందిన చుక్క లత తండ్రి బాల్యంలోనే మృతి చెందారు. తల్లి పోచమ్మ స్వీపర్ గా పనిచేస్తూ లత ను పోషిస్తూ చదివించింది. తన తల్లి ఆశయం తో పాటు తన ఆకాంక్షల మేరకు చుక్క లత చిన్ననాటి నుంచి ఇష్టంతో కష్టపడి చదువుతూ నాలుగు పీజీ కోర్సులతోపాటు ఒక బిఈడి కోర్సును పూర్తి చేసి ఓయూ సోషియాలజీ విభాగం నుంచి పీహెచ్డీ కోర్సును కూడా పూర్తిచేసి డాక్టరేట్ ను సాధించింది.

# లక్ష్య సాధనతో ముందుకు సాగుతూ అనుకున్న ఆశయాల్ని నెరవేర్చికున్న తండ్రి ప్రభు డాక్టరేట్, బిడ్డఅక్షిత (డాక్టర్ )

**- శాలువతో ఘనంగా నిర్వహించిన విజయ నెహ్రూ దంపతులు.**

**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 13**

ఇటీవల తమిళనాడు రాష్ట్రంలోని హొసూర్ నగరంలో సామాజిక సేవా రంగాల్లో జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన అంబాల ప్రభాకర్ (ప్రభు) కు గౌరవ డాక్టరేట్ అవార్డు, తన మొదటి కూతురు అంబాల అక్షిత 2024- 25.విద్యా సం.లో నీట్ ఫలితాలలో యం. బి. బి ఎస్ సీట్ సాధించిన సందర్భంగా వారిద్దరికి సెరెనిటి టౌన్ షిప్ జనగామ ప్రాజెక్టు డైరెక్టర్ విజయ నెహ్రూ దంపతులు గురు వారం జమ్మికుంట న్యూ జర్నలిస్ట్ కాలనీ జమ్మికుంట తన నివాసంలో శాలువతో సత్కరించి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు



తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ని కష్టనష్టాలు వచ్చిన ధైర్యంగా ముందుకు వెళుతూ, కొన్ని సం.రాలుగా తనకు ఉన్న దానిలో ఆపదలో ఉన్న వారికి తోచిన సహాయం చేస్తూన్న తరుణంలో గౌరవ డాక్టరేట్ రావడం చాలా సంతోషంగా ఉందన్నారు, ప్రభు సమాజ సేవకుడే కాకుండా చిత్ర కారునిగా, అంతర్జాతీయ క్రీడాకారునిగా, డప్పు కళాకారునీగా, సీనియర్ జర్నలిస్ట్ గా, వీటన్నింటి కంటే గొప్ప మానవత్వం ఉన్న మంచి మనిషి, ఇలా అన్ని రంగాలలో రాణిస్తూ తను పుట్టిన నెలకు గొప్ప పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చిన ఘనత ఆయనదన్నారు

# ఏకగ్రీవంగా ఆలయ కమిటీ ఎన్నిక ఆలయ కమిటీ చైర్మన్ గా గడ్డం వెంకటేశ్వరరావు. వైస్ చైర్మన్ గా కూన చిన్నారావు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం వేదాంతపురం గ్రామంలో వనంలో ఏం చేసి ఉన్న వన దుర్గంబిక సమేత వన లింగేశ్వర స్వామి ఆలయ కమిటీ ప్రజల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు చైర్మన్గా గడ్డం వెంకటేశ్వరరావు వైస్ చైర్మన్గా కూన చిన్నారావు కోశాధికారిగా దాది సోమరాజు. కార్యవర్గ సభ్యులుగా దాది వెంకటేశ్వరరావు. సంగీత సత్యనారాయణ. ఉప్పాడ హరి బ్రహ్మానందం. కూనదుర్గారావు. నడదీ లక్ష్మయ్య. గడ్డం రాముడు. పసుపులేటి నాగమణి. యలవర్తి శిరీష. దాది లక్ష్మి.కొయ్యల కమల. పైడిమంగ. దాది రాజేశ్వరి.గడ్డం వీరలక్ష్మి. లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా చైర్మన్ గడ్డం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ. వేదాంతపురం గ్రామంలో పురాతన కాలం నుంచి ఏంచేసివున్న శ్రీ వన దుర్గ అంబికా సమేత వన లింగేశ్వర స్వామి ఆలయం అభివృద్ధి కొరకు అహర్నిశలు కష్టపడి కమిటీ ఆధ్వర్యంలో ప్రజల సహకారంతో అభివృద్ధి చేస్తానని అన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దకాపు తోట వెంకటస్వామి మాజీ సర్పంచ్ సోమని శివ శంకర ప్రసాద్. పైడి లవర్ రాజు ప్రజలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు,

# సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం తోటపల్లి గ్రామ సమీపంలో గురువారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.

**తెలుగు వెలుగు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నవంబర్,13**





అక్కన్నపేట నుండి హుస్నాబాద్ కు ధాన్యం లోడుతో వస్తున్న ట్రాక్టర్ రోడ్డుపై గుంత ఉండడంతో ఆ గుంతను తప్పించబోయి అదుపుతప్పడంతో ఒక్కసారిగా ట్రాక్టర్లో ఉన్న ధాన్యం బస్తాలు ట్రాక్టర్ డబ్బా సైడ్ కు ఒరగడంతో 11 కెవి విద్యుత్ స్తంభానికి ఢీ కొట్టింది ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. తక్షణం సమాచారం అందుకున్న విద్యుత్ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదానికి ప్రధాన కారణం అక్కడ ఏర్పడినటువంటి గుంత అని స్థానికులు చెబుతున్నారు

# నాగం పేట పాఠశాలను జిల్లా విద్యాధికారి తనిఖీ..

**గంభీరావుపేట నవంబర్ 13 తెలుగు వెలుగు**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని నాగం పేట పాఠశాలను జిల్లా విద్యాధికారి జెడ్ పి హెచ్ ఎస్ అకస్మాత్తుగా తనిఖీ చేయడం జరిగింది. తనిఖీ లో భాగంగా రికార్డులు అన్ని పరిశీలించారు. టీచర్ డైరీ, యూనిట్ ప్లాన్ చూడడం జరిగింది. అటెండెన్స్ రిజిస్టర్ లీవ్ అకౌంట్ రిజిస్టర్ స్టూడెంట్ ,రిజిస్టర్ పరిశీలించారు .తర్వాత మధ్యాహ్న భోజనము కూడా పరిశీలించడం జరిగింది.

# జూనియర్ అసిస్టెంట్ ని బెదిరించి మరీ రైతుల పై కేసులు పెట్టించిన అధికారులు..

**తెలుగు వెలుగునవంబర్ 13 / కోటగిరి, పొతంగల్:**





పొతంగల్ మండల కేంద్రంలోని సోమవారం 10వ తేదీ, నాడు అక్రమ ఇసుక రవాణా పై రైతులు చేసిన ధర్నాని మండల అధికారులు మనసులో పెట్టుకొని స్పాట్లో లేని జూనియర్ అసిస్టెంట్ తో బాధితులపై , అక్రమంగా కేసులు పెట్టించడం ఎంత వరకు సమంజసమని , ఆగ్రహం వ్యక్తం చేశారు.గురువారం పోతంగల్ మండల కేంద్రంలోని సాయిబాబా మందిరం కళ్యాణ మండపంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ...అనుమతుల పేరుతో అక్రమ ఇసుక రవాణా, ఓవర్ లోడ్ తో వెళ్తూ ప్రజలు ఇబందులు పడుతుంటే గ్రామస్తులు, రైతులు ఆపినందుకు అక్రమ కేసులు చేయటం ఏంటని ఆరోపించారు. పోతంగల్ మండలంలోని కోడిచెర్ల శివారులో మంజీరాలో రైతుల పొలాల్లో నుంచి ఇసుకను తీయడానికి పట్టా భూమిలో కిలోమీటర్ల దూరం రోడ్లు వేసి ట్రాక్టర్లతో మంజీరా నుంచి ఇసుక నింపి మరోచోట డప్పు చేస్తున్నారు. రాత్రి సమయంలో మద్నూర్ మహారాష్ట్ర, తో పాటు ఇతర ప్రాంతాలకు ట్రాక్టర్లలో అక్రమ ఇసుక తరలిస్తు సొమ్ము చేసుకుంటున్నారు. ఈ విషయంపై చాలాసార్లు సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చినా పట్టించుకోలేదని రైతులు మండిపడ్డారు, అధికారులకు సమాచారాన్ని ఇచ్చిన వెంటనే ఇసుక మాఫియాదారులకు చేరవేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు, గోప్యంగా ఉంచాల్సిన అధికారులే అక్రమ ఇసుక రవాణాకు సహకరిస్తున్నారని చెప్పుకొచ్చారు,

# గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

**తెలుగు వెలుగునడికూడ, నవంబర్ 13:**



గ్రామాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. నడికూడ మండలంలోని చర్లపల్లి, పులిగిల్ల, రాయపర్తి, నర్సక్కపల్లి, చౌటుపర్తి, నడికూడ, ధర్మారం, కంఠాత్మకూర్ గ్రామాలలో రూ.1.43 కోట్లు వ్యయంతో చేపట్టిన సి.ఆర్.ఆర్. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో ఎస్సీ కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన చేశారు. అంతకుముందు వెంకటేశ్వర్లపల్లి నుండి నర్సింగాపూర్ వరకు ఎస్టీ ఎస్డీఎఫ్ నిధులతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఆయన, వెంకటేశ్వర్లపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, "కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాల నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ కాలనీల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించారు. పార్టీలకు అతీతంగా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందించడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం," అన్నారు. గత బీఆర్ఎస్ పాలకులు అభివృద్ధి పేరుతో రాష్ట్రాన్ని అప్పుల బారిన పడేశారని విమర్శించిన ఆయన, మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం పరకాల డైరీని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడం తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని తెలిపారు. అలాగే, నూతన రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, సన్న వడ్లకు బోనస్, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇల్లు, కళ్యాణలక్ష్మి వంటి పథకాలు ప్రజలకు అందిస్తున్నామని వివరించారు.